**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

هُوَالَّذِیۡۤ اَرۡسَلَ رَسُوۡلَہٗ بِالۡہُدٰی وَدِیۡنِ الۡحَقِّ لِیُظۡہِرَہٗ عَلَی الدِّیۡنِ کُلِّہٖ ۙ وَلَوۡ کَرِہَ الۡمُشۡرِکُوۡنَ

అనువాదం: విగ్రహారాధులు ఎంత ఇష్టపడకున్నను తమ ప్రవక్తను మార్గదర్శనము, సత్య ధర్మముతో అన్ని ధర్మములను జయించుటకు పంపినది అతడే.

( తౌబహ్: 33)


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 9

సంచిక : 07-08

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

15-22 ఫిబ్రవరి 2023 క్రీ, శ. 15-22 తబ్లీఘ్ 1403 హి, శ.

04-11 షహబాన్ 1445 హి,ఖ.


**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمْرِہٖ وَاَمْرِہٖ

---

"నీ శుభముల తేజస్సును మరల బహిర్గతం చేయడం కోసం నీ నుండి మరియు నీ వంశము నుండి ఒక వ్యక్తి నియమించబడును. "

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శుభములు బహిర్గతం చేయబడును.

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు.

"నీ శుభముల తేజస్సును మరల బహిర్గతం చేయడం కోసం నీ నుండి మరియు నీ వంశము నుండి ఒక వ్యక్తి నియమించబడును మరియు అతనిలో నేను పరిశుద్ధాత్మ యొక్క శుభములను నింపెదను అని అల్లాహ్ తాలా నాతో వాగ్దానం చేశాడు. అతడు పవిత్ర స్వభావంను మరియు అల్లాహ్ తాలాతో అత్యంత పవిత్రమైన అనుబంధాన్ని ఏర్పర్చుకొను వాడై ఉండును. మరియు అతడు مَظْهَرُالْحَقِّ وَالْعَلَاءِ గా ఉండును. చూపరులకు దేవుడే ఆకాశం నుండి దిగివచ్చినట్లుగా అనిపించును. "

(తోహఫ గోల్డివియా రూహాని ఖజాయిన్ సంపుటి 17, పేజి 181)

---

" నా వంశంలో నుండే ఒక వ్యక్తి జన్మించునని, అతడు అనేక విశిష్టతల కారణంగా మసీహ్‌ను పోలినట్లు ఉండును అనే విషయాన్ని అల్లాహ్ తాలా ఒక ఖచ్చితమైన మరియు విశ్వసనీయమైన భవిష్యవాణి ద్వారా నాకు తెలియజేసినాడు. అతడు ఆకాశం నుండి దిగి వచ్చును మరియు భూమండల వాసుల మార్గంను చక్కదిద్దును. బంధీల విమోచనమునకు అతడు కారకుడగును. అపోహలు అనబడే సంకెళ్ళలకు బంధీలైన వారిని విడిపించును. ముద్దుల కుమారుడు, గౌరవించబడు కుమారుడు. مَظْهَرُالْحَقِّ وَالْعَلَاءِ- كَأَنَّ اللهَ نَزَلَ مِنَ السَّمَاءِ "

(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 180)

---

"నేను నీ జమాఅత్ కొరకు నీ వంశము నుండి ఒక వ్యక్తిని నియమించుదునని, అతనిని నా సామీప్యముతో సువార్తవాణితో విశిష్టపరిచేదనని అల్లాహ్ నాకు శుభవార్తను అందించాడు. అతని ద్వారా ధర్మము అభివృద్ధి చెందును. ఎందరో జనులు సత్యాన్ని స్వీకరించెదరు. కావున ఆ రోజుల కోసం నిరీక్షించుము. ప్రతీ వ్యక్తి అతని కాలంలోనే గుర్తించబడుతాడు అని మీరు గుర్తించుకొనుడు. సమయానికి ముందు అతడు కూడ ఒక సామాన్య మానవుడి వలే కనిపించును. ఏ విధముగానైతే పరిపూర్ణ మానవుడిగా పరివర్తనం చెందు వ్యక్తి కూడ ముందుగా గర్భములో ఒక ఇంద్రియముగా లేదా జిగురుగా ఉంటాడో, అదే విధముగా కొన్ని మోసపూరిత (మీ)ఆలోచనల వలన అతడు (మీకు) ఒక అపవాదిగా కనిపించవచ్చును."

(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 306, అనుబంధము).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## విషయ సూచిక

| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| జుమా ప్రసంగం 27 అక్టోబర్ 2013 | 3 |
| జుమా ప్రసంగం 03 నవంబర్ 2013 | : 10 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశము | 16 |
| హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికు ఫజ్లే ఉమర్ అని పేరు ఎందుకు పెట్టారు? | 17 |
| హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారి వైభవం | 19 |
| సమాధులపై పూలు చల్లడం - హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఉపదేశము. ఉపదేశంలోని ఆంతర్యం | 20 |
| హుజూర్ అన్వర్ గారి స్పేయిన్ పర్యటన | 21 |
| ప్రకటనలు | 22 |
| భవిష్యవాణి ముస్లేహ్ మౌవూద్ రజి | 24 |

## హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా గారి వైభవోపేతమైన స్థాయి మరియు అంతస్థు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారు ఎంతో వైభవంను మరియు ప్రభావంను కల్గిన శుభవార్తలకు అనుగుణంగా జనవరి 12వ తేది, 1889లో నేటి కాలపు ఇమాం, మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం గారి గృహంలో జన్మించారు. వారి (రజి) ఖిలాఫత్‌ను గూర్చి కొన్ని శతబ్దాల నుండి భవిష్యవాణుల పరంపర కొనసాగుతూనే వస్తుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారిను గూర్చి అనగా మసీహ్ మౌవూద్‌కు ఒక కుమారుడు జన్మించును. అతడు ప్రత్యేకమైన కీర్తి ప్రతిష్టలను కల్గియుండును అని భవిష్యవాణి చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స)కు పూర్వము, తరువాత కాలపు మహాత్ములు కూడ వారి (రజి)ని గూర్చి భవిష్యవాణి చేసినట్లు మనకు తెలుస్తుంది. ఆ భవిష్యవాణులన్నింటిని ఒకచోట ఏకం చేసి చూసినచో మనకు అర్థమయ్యే విషయమేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుమారుడు ఖచ్చితముగా ఒక ప్రత్యేకమైన వైభవాన్ని, విశిష్టతను కల్గియుండును. కాని అందుకు తగిన సరైన సమాచారం మరియు వివరణలు మనకు సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణి ద్వారనే తెలుస్తాయి. ఈ భవిష్యవాణిని అల్లాహ్ తాలాయే హుజూర్ (అ)కు అందించాడు. ఆ భవిష్యవాణి **"ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి"** పేరుతో జమాఅత్‌లో చాలా ప్రాచుర్యణంను పొందినది. ఈ ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణిలో సుమారు 50కి పైగా విశిష్టతలను పేర్కొనడం జరిగింది. కాని అన్నింటికన్న ఎక్కువగా మనస్సును మరియు మేధస్సును ప్రభావితం చేయునట్టి విశిష్టత ఒకటి గలదు. దానిని గూర్చి అల్లాహ్ తాలాయే "**కఅన్నల్లాహ నజ్జల మినస్సమాయి** " అనగా అతని ఆగమనం దేవుడే ఆకాశం నుండి దిగివచ్చినట్లుగా తలపించునట్లుగా ఉండును అని తెలిపాడు. ఈ వాక్యము వారికి అల్లాహ్ తాలా అందించునట్టి సహాయ సహకారములను గూర్చి సూచిస్తున్నది. ఇక్కడ కొంచెం నిలబడి ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఒక మానవుని ఆగమనంను అల్లాహ్ తాలాయే స్వయముగా తన ఆగమనంగా నిర్ణయిస్తున్నచో అట్టి మానవుని స్థాయి , స్థానం ఎంత గొప్పదో ఆలోచించాలి. నిస్సందేహముగా వారి (రజి) జీవనం ఒక సాధారణమైన జీవనం కాజాలదు. వారి స్వభావం కూడలొక సాధారణమైన స్వభావం కాజాలదు. " నిజానికి వారు (రజి) ఆదమ్ కుమారులలో శతబ్దాల కాలంలో కాకుండా వెయ్యి సంవత్సరాల తరువాత ఒకసారి మానవజాతి మనగడ కోసం ప్రజ్వరిల్లే ప్రకాశం వంటివారు. ఇలాంటి వారి తేజస్సు కేవలం ఒక తరం వారికే కాకుండా కొన్ని పదుల సంఖ్యలోని తరాల వారిని తమ తేజస్సుతో ప్రకాశించునట్లు చేస్తుంది. "

వైభవోపేతుడైన అల్లాహ్ వైపు నుండియే వారి (రజి) కు " **కఅన్నల్లాహ్ నజ్జల మినస్సమాయి** " అనే అత్యంత విలువైన పురస్కారంను ప్రధానం చేయడం జరిగింది. ఇంతకు మించిన గౌరవం మరొకటి ఉండదు. ఇది వైభవోపేతుడైన అల్లాహ్ నుండి లభించిన బిరుధు మరియు సత్కార్యం. వీటి ద్వారా కూడ వారి (రజి) గారి విశిష్టత, వైభవము మనకు తెలుస్తుంది. వారు (రజి) 52 సంవత్సరాల వరకు ఖలీఫాగా కొనసాగారు. ఆ మధ్యకాలంలో వారు ఇస్లాం, అహ్మదియ్యత్‌కు ఎనలేని సేవలను అందించారు. కేవలం ప్రవక్తల ద్వారనే సాధ్యమయ్యే ఎన్నో అత్యుత్తమ కార్యచరణలను చేసిచూపారు. నిజానికి అల్లాహ్ తాలా వారికి ప్రవక్త అని నామకరణం చేయకున్న కూడ వారు (రజి) ప్రవక్తల వంటి కార్యాచరణలను చేసి చూపించారు. వారు (రజి) స్వయముగా ఈ విధముగా తెలిపారు. " నేను అవతార పురుషుడను కాను, కాని నా పిలుపు దేవుని పిలుపు వంటింది. నా స్థాయి ఒక ఖలీఫా మరియు ఒక అవతార పురుషుడికి ఉన్నటు వంటి స్థాయిలో మధ్యమ స్థాయి. మరల 1936వ సం॥ నాటి షూరఅ (సలహా సంఘ సమావేశం)లో వారు రజి ఇలా తెలిపారు.

" ఒక ఖిలాఫత్ ఎలా ఉంటుందనగా, అల్లాహ్ తాలాయే ప్రజల నుండి ఖలీఫాను ఎంపిక చేయించుకుంటాడు. ఆ తరువాత ఆ ఖలీఫాను ఆమోదిస్తాడు. కాని నా ఖిలాఫత్ అలాంటి ఖిలాఫత్ కాదు. అనగా హజ్రత్ ఖలీఫ అవ్వల్ గారు మృతి చెందిన రెండవ రోజు జమాఅత్ సభ్యులు సమావేశమై నన్ను ఖలీఫాగా ఎన్నుకున్నందునా నేను ఖలీఫాను కాను. నిజానికి హజ్రత్ ఖలీఫ అవ్వల్ గారి ఖిలాఫత్ కంటే ముందే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు అల్లాహ్ తాలా తెల్పిన భవిష్యవాణి ఆధారంగా నేను ఖలీఫా అని తెల్పినందున నేను ఖలీఫాను. కావున నేను సాధారణ ఖలీఫాను కాను, ఒక వాగ్దాత ఖలీఫాను. నేను అవతార పురుషుడిని కాను, కాని నా పిలుపులో అల్లాహ్ తాలా యొక్క పిలుపు ఉన్నది. ఈ విషయాన్ని గూర్చి కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ముందే తెలిపాడు. కావున ఈ ఖిలాఫత్ యొక్క స్థాయి మరియు స్థానం ఖిలాఫత్ మరియు అవతారపురుషుడి స్థాయి, అంతస్థుల మధ్యమ స్థాయిని కల్గియున్నది. అందుకే అహ్మదియ్య జమాఅత్ ఈ అవకాశాన్ని వృధాగా పోనివ్వకుండా అల్లాహ్ తాలా సన్నిధిలో తమ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపును. ప్రవక్తలు అన్ని కాలములలో అవతరించరు అనేది ఎంత సత్యమో, వాగ్దాత ఖలీఫాలు కూడ అన్ని కాలములలో రారు అనేది కూడ అంతే సత్యము. "

**(సవానే ఫజలే ఉమర్ రజి సంపుటి 4, పుట 508, ప్రచురణ ఫజలే ఉమర్ ఫౌండేషన్)**

క్రింద మేము మరికొన్ని ఉపోద్ఘాతాలను ప్రస్తావించెదము. తద్వరా సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారి గొప్ప స్థాయి మరియు అంతస్థు మరియు హుజూర్ (రజి) గారి గొప్ప గొప్ప కార్యాచరణలు, వారి (రజి) విజ్ఞానం మరియు అల్లాహ్ తాలాతో వారికి ఉన్నటు వంటి అనుబంధాలను గూర్చి మనకు స్పష్టముగా అర్థమవుతుంది. అంతేగాకా ప్రవక్తల రూపంలో అవతరించిన దైవవీరుడి ముద్దుల కుమారుడు కూడ హుజూర్ (అ) గారి వలే ఇస్లాంకు ఒక గొప్ప వీరుడిగా సేవలందించారు. వారి ముందు ఏ ఒక్కరికి కూడ మాట్లాడే ధైర్యమే లేకుండెను. వారు (రజి) ఇలా తెలిపారు.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత నేను ఈ ప్రపంచం మొత్తానికి చాలెంజ్ ఇస్తున్నాను. ఏ ఒక్క వ్యక్తికైన ఇస్లాంకు భిన్నముగా తన మతం సత్యమైనదనే నమ్మకం ఉన్నచో అతడు వచ్చి నాతో వాదనలు చేయవచ్చును. అనుభవం వలన నాకు తెలిసిందేమనగా ఇస్లాం మతమే సత్యమైనది. మరే మతము కూడ దానికి పోటిగా నిలబడలేదు. ఎందుకనగా అల్లాహ్ తాలా మన దుఆలను ఆలకిస్తాడు, కోరికలను నెరవేర్చుతాడు. బాహ్యముగా పరిస్థితులు పూర్తి భిన్నముగా ఉన్న స్థితిలో ఆలకిస్తాడు. ఈ ఒక్క నిదర్శనమే ఇస్లాం సజీవ మతము అని చెప్పడానికి ఒక గొప్ప ఆధారం. ఒకవేళ ఎవరికైన అనుమానం, సంశయం ఉన్నచో వారు రావచ్చును, పరీక్షించుకోవచ్చును. ........ ఒకవేళ మరెవరికైన తమ మతము కూడ సజీవ మతమనే నమ్మకం ఉన్నచో వారు రావచ్చును మరియు వారితో దేవునికి ఉన్న అనుబంధం మరియు అభిమానంనకు సాక్ష్యాన్ని చూపించండి. ఒకవేళ దేవునికి వారిపట్ల అభిమానమే ఉన్నచో, అతడు తప్పకుండా వారికే సహాయంను అందించును. .......నేను మరల వారికి చాలెంజ్ ఇస్తున్నాను. పోటికి రండి. తద్వారా దేవుడు ఎవరికి సహకరిస్తున్నాడు?, ఎవరికి సహాయం చేస్తున్నాడు?, ఎవరి దుఆలను ఆలకిస్తున్నాడు? అనేది తెలుస్తుంది. మీరు చేయవలసిందేమనగా మీరు మీ వంతుగా ప్రజలను ఈ పోటికి వచ్చునట్లుగా చూడండి. కాని ఇందుకోసం ప్రతి ఒక్కరు నిలబడి నేను పోటికి వస్తున్నాను అని మాట్లాడడం సరికాదు. ఏదేని కులానికి గాని, మతానికి గాని ప్రతినిధులుగా ఉన్నవారు మాత్రమే ఈ పోటికి రావాలి. అప్పుడే దేవుడు ఎవరి దుఆలను ఆలకిస్తున్నాడు అనే విషయం ప్రపంచం మొత్తానికి అర్థమవుతుంది. మన దుఆలే ఆలకించబడుతున్నాయి అని నేను ప్రమాణపూర్తిగా చెప్పగలను. విచారం ఏమిటంటే వివిధ మతాలకు చెందిన ప్రధాన వ్యక్తులే పోటికి రావడానికి భయపడుతున్నారు. ఒకవేళ వారు పోటికోసం భయలుదేరినచో, జీవితంలో ఎన్నడు పోటి పడుటకు సహసించని విధముగా ఓటమిని వారు చవిచూసెదరు. "

**(జిందా మజ్‌హబ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పేజి 612)**

(23వ పేజిలో చదవండి)

# జుమా ప్రసంగము

**యుద్ధ పరిస్థితులు చాలా వేగంగా మారుతున్నాయి. ఇజ్రాయెల్ మరియు ప్రపంచంలోని అగ్రదేశాలు అవలంబిస్తున్న విధానాలను చూస్తున్నచో వాటి వలన ప్రపంచ యుద్ధం అతి సమీపంలో ఉన్నట్లుగా కనిపిస్తుంది.**

**హుజూర్ (స) వారి వద్దకు వెళ్ళి, తన కుమార్తె మరియు అల్లుడు కూడా తహజ్జుద్ నమాజ్ చేయమని ప్రోత్సహించడం, వారు ప్రజలకు అందించాలనుకున్న బోధనపై వారికి ఉన్న పూర్తి విశ్వాసానికి నిదర్శనం.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి విషయాన్ని ఎంతో సహనంతో నచ్చజెప్పుటకు ప్రయత్నిస్తారు. అంతేగాని వారితో వాదించుటకు బదులు ప్రేమానురాగాలతో వారి తప్పులను వారికి అర్థమయ్యే విధముగా చేస్తారు.**

**రాత్రివేళలో చేసే ప్రార్థనల వలనే అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలను అధికముగా పొందగలము. ప్రస్థుతం ప్రపంచాన్ని వినాశం నుండి కాపాడడానికి ఆయా ప్రార్థనల అవసరం చాలా అధికముగా ఉన్నది.**

**యూదులకు చెందిన మూడు తెగలలో అన్నిటి కంటే ముందు ఒప్పందానికి భిన్నముగా నడుచుకున్న మరియు ద్రోహాన్ని తలపెట్టిన తెగ బనూ కైనుకా తెగ.**

**ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖైనుకా యూదులకు నచ్చజెప్పుటకు ప్రయత్నించినప్పుడు వారు అర్థం చేసుకోవడానికి బదులుగా బహిరంగముగా భయపెట్టుటకు ప్రయత్నించారు.**

**నిజానికి హుజూర్ (స) ఒక ప్రాంతానికి పాలకునిగా వ్యవహరించినప్పటికి శత్రువులపట్ల ఎన్నడు కూడ కఠినముగా వ్యవహరించలేదు.
హుజూర్ (స) హింసను ఏ మాత్రం ఇష్టపడేవారు కాదు. చివరికి యుద్ధంలో పాల్గొన్న తప్పని పరిస్థితులలో పాల్గొనేవారు తప్ప. ఒకవేళ పాల్గొన్న కూడ రక్తపాతాన్ని సృష్టించాలని కోరుకునేవారు కాదు.**

**అహ్మదీయులు ప్రత్యేకించి దుఆలు చేయాలి. అంతేగాని రిలాక్స్ కాకూడదు.
కనీసం ప్రతి నమాజ్‌లో ఒక సజ్దా లేదా ఏదేని ఒక నమాజ్‌లోనైన ఒక సజ్దాను ఇందుకోసం కేటాయించాలి. మరియు దుఆలు కూడ చేయాలి.**

**పరిస్థితులు భయంకరముగా ఉన్నాయి. ఇంకా భయంకరంగా మారబోతున్నాయి.
వెంటనే వివేకవంతమైన విధానాలను అనుసరించక పోతే ప్రపంచం నాశనం అయిపోతుంది.**

**పరిస్థితులన్నింటిని ప్రపంచం ముందుకు తీసుకరావలసింది. ఆ తరువాత ఎవరు దౌర్జన్యం చేస్తున్నారు? ఎవరు పీడించబడుతున్నారు? ఈ యుద్ధం ఎంత వరకు సమంజసం? ఏ స్థితికి చేరుకున్న తరువాత ఈ యుద్ధం ఆగిపోతుంది? అనే విశయాలను ప్రపంచీకులకు తీర్మానించుకునే అవకాశాన్ని కల్పించినప్పుడు న్యాయబద్ధత అనబడుతుంది.**

**ముసల్మానుల కష్టాలు దూరం చేయడం కోసం మనం ఒక ప్రత్యేకమైన బాధను కల్గియుండాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు కారణంగా మనం ముసల్మానుల కొరకు చాలా ఎక్కువగా దుఆలు చేయాలి.**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవనానికి చెందిన కొన్ని కోణాల ప్రస్తావన. బనూ ఖైనుకా యుద్ధం యొక్క వివరాలు. ఇజ్రాయిల్ మరియు హమస్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధాల కారణంగా దుఆల ప్రేరణ.**

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 27 అక్టోబర్ 2023 ( 27 ఇఖా 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం జీవితానికి సంబంధించిన సంఘటనల ప్రస్తావన కొనసాగుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన కుమార్తె మరియు అల్లుడి దృష్టిని తహజ్జుద్ నమాజు వైపు మళ్ళించు సంఘటన సహీ బుఖారిలో ఈ క్రింది విధంగా నమోదు చేయబడింది. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఇలా తెలిపారు. " ఒక రోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనను మరియు వారి (స) స్వంత కుమార్తె హజ్రత్ ఫాతిమ రజిను సందర్శించి "మీరిద్దరూ నమాజ్‌లు చేయడంలేదా?" అని అడిగారు. అందుకు నేను "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! మన ప్రాణాలు అల్లాహ్ చేతిలో ఉన్నాయి. మనం నమాజ్‌లు చేయాలని కోరుకున్నప్పుడల్లా అతడు మమ్ములను మేల్కొపుతుంటాడు. (ఇది తహజ్జుద్ నమాజుకు సంబంధించింది.) అని సమాధానం ఇచ్చాను. హజ్రత్ అలీ రజి మరల ఇలా తెలిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నా సమాధానానికి ఏ విధముగాను స్పందించలేదు. ఆ తరువాత మా ఇంటి నుండి తిరిగి వెళ్ళుటకు బయలు దేరినారు. కాని హుజూర్ (స) మా ఇంటి నుండి తిరిగి వెళ్ళుచున్న సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తోడమీద చేతితో కొట్టుయికుంటూ " వకానల్ ఇన్‌సాను అక్‌సర షైఇన్ జదలా (కఅఫ్: 55) అనగా మానవుడు అందరి కంటే ఎక్కువ వివాదస్పదుడు" అని పలుకుచుండగా నేను విన్నాను. (సహీ-బుఖారీ, కితాబు-త్తహజ్జుద్, బాబ్ తహ్‌రిజు న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం అలా ఖియామిలైలి వన్నవాఫిల్ ...... హదీస్ సంఖ్య 1127)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటన వివరాలను ఈ క్రింది విధంగా నమోదు చేశారు: "ఒకసారి రాత్రివేళ హుజూర్ (స) తమ అల్లుడు హజ్రత్ అలీ రజి మరియు కుమార్తె హజ్రత్ ఫాతిమ రజి ను పలకరించడానికి వారి ఇంటికి వెళ్ళారు. ఆపై వారితో 'మీరు తహజ్జుద్ నమాజు చేస్తున్నారా? అని అడిగారు. అందుకు హజ్రత్ అలీ రజి 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మేము చదవడానికి ప్రయత్నిస్తాము. కాని అల్లాహ్ ఏమి అనుకుంటున్నాడో అందువలన మేము నిద్రపోతున్నాము. అలా ఆ నమాజ్ తప్పిపోతుంది.' అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) 'మీరు తహజ్జుద్ నమాజు చేయండి!' అని తెల్పిన తర్వాత అక్కడి నుండి లేచి తమ ఇంటికి తిరిగి వచ్చారు. మార్గ మధ్యలో పదే పదే **వ కానల్ ఇన్‌సాను అక్‌సర షైయిన్ జదలా** (కఅఫ్: 55) మానవుడు తన తప్పులను ఒప్పుకోవడానికి ఎక్కువగా భయపడు తుంటాడు. రకరకాల సాకులను చూపుతూ తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తుంటాడు. దీని అర్థం ఏమనగా,

హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ ఫాతిమా రజి అప్పుడప్పుడు మా తప్పిదము వలన మేము నమాజ్ చేయలేక పోతున్నాము అని సమాధానం ఇవ్వకుండా దేవుడు మమ్మలను నిద్ర నుండి మేల్కొల్పడం లేదని అందుకే మేము పడుకుంటున్నామని చెప్పి తమ తప్పిదాన్ని కూడ అల్లాహ్ కు ఎందుకు ఆపాదిస్తున్నారు. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, 20, పుట 389-390)

ఈ సంఘటనను మరింత వివరిస్తూ, మరొక సందర్భంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా అన్నారు: "హజ్రత్ అలీ రజి తన సంఘటనను ఇలా తెలిపారు. ఒక సందర్భంలో, వారు (రజి) హుజూర్ (స)కు ఇచ్చిన సమాధానం వాదన మరియు ఘర్షణ స్వరంతో ప్రతిస్పందించినట్లు ఉండెను. అయితే హుజూర్ (స) అందుకు అయిష్టతనుగాని, కోపాన్ని గాని ప్రదర్శించడానికి బదులుగా, హుజూర్ (స) ఒక సూక్ష్మ విధానంను అనుసరించారు. బహుశా హజ్రత్ అలీ రజి తన జీవితంలోని చివరి రోజుల వరకు ఈ పదాల మాధుర్యాన్ని ఆస్వాదించాడు. అంతేకాక, దాని నుండి మాధుర్యాన్ని పొందడం వారికే తగిన హక్కు. ఆసందర్భములో ప్రవక్త (స) తన అసంతృప్తిని ఎంత అద్భుతంగా వ్యక్తం చేశారో ఈ రోజు కూడా జ్ఞానవంతులు తెలుసుకున్నప్పుడు, అది వారిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. హజ్రత్ అలీ రజి ఇలా వివరించాడు, 'ఒక సాయంత్రం, హుజూర్ (స) నన్ను మరియు వారి కుమార్తె ఫాతిమత్ అల్-జహ్రా రజి ను సందర్శించి, "మీరు తహజ్జుద్ నమాజ్ చేయడంలేదా?" అని ప్రశ్నించారు. అందుకు నేను"ఓ అల్లాహ్ ప్రవక్తా! మా జీవితాలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేతిలో ఉన్నాయి మరియు అతను మమ్మల్ని మేల్కొల పాలని కోరుకున్నప్పుడల్లా మేము మేల్కొంటున్నాము అని సమాధానం ఇచ్చాను. ఇది విన్న ప్రవక్త (స) నాతో ఏమీ మాట్లాడకుండా తిరిగి వెళ్ళారు. ఈ క్రమంలో వారు (స) బయలు దేరుతున్నప్పుడు , వారు (స) తమ తొడపై తామే కొట్టుకుంటూ, "మానవుడు అన్నిటికంటే ఎక్కువ వివాదాస్పదుడు" అని పదే పదే పలుకుతూ వెళ్ళారు.

అల్లాహ్! అల్లాహ్! హుజూర్ (స) హజ్రత్ అలీ రజితో ఆ విధంగా సమాధానం ఇవ్వకూడదని తెల్పిన విధానం ఎంత అసాధారణమైనది. అది మరెవరైనా ప్రతిస్పందించి ఉంటే, వారు మొదట వాదించడం మొదలుపెట్టేవారు. ముందుగా 'నా స్థానం మరియు గౌరవంను చూడు. ఆ తరువాత నీ సమాధానంను చూడుము. ఈ విధముగా నా మాటలను కొట్టిపారేయడానికి నీకు ఏమైనా హక్కు ఉందా?' అని వారు వాదించేవారు. అలా కాకపోయినా కూడ కనీసం " మానవుడు అల్పజీవుడు, అతని కర్మలన్నియు అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నాయి. అతడు కోరుకున్న విధముగా మనతో పనులను చేయిస్తాడు. నమాజ్‌ను చదివే భాగ్యాన్ని కల్పించవచ్చును లేదా కల్పించక పోవచ్చును అనే 'మీ వాదన పూర్తిగా అబద్ధం. ఒత్తిడి అనేది ఖుర్‌ఆన్ బోధనలకు విరుద్ధం అని అయినా మాట్లాడేవారు. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా కూడ హెచ్చరించి ఉండవచ్చును. " కాని హుజూర్ (స) ఈ రెండు విధానాలలో ఏ విధానాన్ని కూడ ఎంచుకోలేదు. వారిపై కోపాన్ని చూపలేదు, వారితో వాదించలేదు. హజ్రత్ అలీ రజి మాట్లాడిని మాటలోని తప్పిదనాన్ని తెలియపర్చలేదు. ఒకవైపు తిరిగి వారు ఇచ్చిన సమాధానంనకు ఆశ్చర్యమును వ్యక్తపర్చినారు. అనగా మానవుడు చాలా వింతగా ఉంటాడు. ఏ విషయాన్ని అయినా ఏదో ఒక విధముగా తనకు అనుకూలంగా మార్చుకుంటూనే ఉంటాడు. ఆపై వాదిస్తూ ఉంటాడు. నిజానికి హుజూర్ (స) గారి ఈ పదాలే చాలా ప్రయోజనాలను తనలో అంతర్లీణం చేసుకొని ఉన్నాయి. వాటికి భిన్నముగా చూసినచో మరొక వ్యక్తి యొక్క 100 వాదనలు కూడా పోల్చి చూసిన వాటికి సరిపోలేవు. ఈ హదీసు నుండి మనం చాలా విషయాలు నేర్చుకోవచ్చు." ఆ తరువాత ఏయే ప్రయోజనాలను పొందవచ్చునో వాటిని గూర్చి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా తెలిపారు. వాటి ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనేక విశిష్టతలు మరియు సుగుణాలు వెలుగులోకి వస్తాయి. కావున వాటిని ఇక్కడ ప్రస్తావించడం సముచితం. "మొదట, హుజూర్ (స) తన సన్నిహితుల ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం ఎంత శ్రద్ధ తీసుకునేవారో మనకు తెలుస్తుంది. వారు (స)రాత్రిపూట పర్యటించి తమ సన్నిహితులు మంచి చెడులను అడిగి తెలుసుకునేవారు.

చాలా మంది వ్యక్తులు తమను తాము మంచివారిగా భావించుకొని, ఇతరులను కూడా ధర్మబద్ధంగా ఉండమని ప్రబోధిస్తారు, కాని వారి కుటుంబీకుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంటుంది. వారి కుటుంబ సభ్యులను సంస్కరించే సామర్థ్యం కూడా వారికి ఉండదు. ఇలాంటి వారి విషయంలో 'దీపం కింద చీకటి ' అనే ఒక సుప్రసిద్ధమైన సామేత ఉంది."దీనర్థం ఏమిటంటే, దీపం దాని చుట్టూ ఉన్న ప్రతిదానిని ప్రకాశవంతం చేస్తుంది. కాని దాని క్రిందనే చీకటి ఉంటుంది. అదే విధంగా ఇలాంటి వ్యక్తులు ఇతరులకు సలహా ఇస్తూ తిరుగుతారు, కానీ వారి స్వంత కుటుంబ సభ్యులు ఆ కాంతి నుండి ప్రయోజనం పొందుతున్నారా? లేదా? అని వారు పట్టించు కోరు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం ఏ తేజస్సుతో ప్రపంచాన్ని ప్రకాశింపజేయాలని కోరుకుంటున్నారో ఆ తేజస్సు నుండి తమ సన్నిహితులు కూడ ప్రకాశించాలని కోరుకునేవారని ఈ విషయం ద్వారా తెలుస్తుంది. ఈ బాధ్యతను తాను తీసుకుంటానని, దాని కోసం వారిని పరీక్షించి బోధిస్తానని ప్రమాణం చేశారు. బంధువులను సంస్కరించుకునే నైతిక సంస్కరణ ఒక అత్యుత్తమ లక్షణం. ఒకవేళ ఈ అత్యుత్తమ లక్షణమే హుజూర్ (స)లో కనిపించకపోతే, వారి నైతికతలో గణనీయమైన లోపం ఏర్పడుతుండేది. కానీ హుజూర్ (స) అత్యంత అద్భుతమైన నైతికతను కలిగి ఉన్నారు కాబట్టి, ఈ లక్షణం వారిలో పుష్కలంగా కనిపిస్తుంది.

"మనకు అర్థమయ్యే రెండవ విషయం ఏమిటంటే, హుజూర్ (స) ప్రపంచానికి అందించిన బోధనలపై పూర్తి నమ్మకం కలిగి ఉండేవారు. వారికి ఈ బోధనలను ఒక్క క్షణం కూడా అనుమానించలేదు. (నవూజ్ బిల్లాహ్) మొత్తం ప్రపంచాన్ని మోసం చేయడానికి మరియు తన రాజ్యాన్ని స్థాపించడానికి హుజూర్ (స) ఈ మొత్తం సంస్థను ఏర్పాటు చేశారు, (ఇది ఆరోపణ, ప్రత్యర్థుల స్థాయి.) అంతేగాని వారిపై ఎలాంటి దైవవాణి అవతరించలేదు అని అని కొందరు వ్యక్తులు ఆరోపిస్తున్నారు." చాలా మంది ప్రాచ్యత్యవాదులు ఇలాగే వ్రాసేవారు, మరియు ఆ కాలపు అవిశ్వాసులు కూడ ఈ విషయాన్నే ప్రచారం చేసేవారు. " వాస్తవానికి అలా కాదు, నిజానికి హుజూర్ (స)కు తన ప్రవక్తుత్వం మరియు దేవుని నియామకం విషయంలో చాలా దృఢ నిశ్చయాన్ని కలిగి ఉన్నారు. ప్రపంచం మొత్తంలో ఇందుకు ఉదాహరణ మనకు ఎక్కడ కనిపించదు. ఎందుకంటే దైవ ప్రవక్త (స) తన నిజాయతీని ప్రజలకు నిరూపించడానికి నెపంతో ప్రవర్తించారని భావించవచ్చు, కానీ ఒక వ్యక్తి తన కుమార్తె మరియు అల్లుడి వద్దకు వెళ్ళి, ముఖ్యంగా రాత్రిపూట వెళ్లి, అది కూడ విధిగావించబడని నమాజ్‌ను గూర్చి, నిజానికి తహాజ్జుద్ నమాజ్‌ను చదవడం, చదవకపోవడం అనే ఆంశాన్ని అల్లాహ్ తాలా విశ్వాసులకే వదిలి వేసిన తరుణంలో చదువుతున్నారా? లేదా? అని విచారిస్తాడని ఊహించలేము. ఈ నమాజ్ అర్థరాత్రి వేళ నిద్ర నుండి మేల్కొని చదవడం జరుగుతుంది. ఆ సమయంలో హుజూర్ (స) వారి వద్దకు వెళ్ళి, తన కుమార్తె మరియు అల్లుడు కూడా తహజ్జుద్ నమాజ్ చేయమని ప్రోత్సహించడం, వారు ప్రజలకు అందించాలనుకున్న బోధనపై వారికి ఉన్న పూర్తి విశ్వాసానికి నిదర్శనం. లేకపోతే, తన బోధనను అనుసరించడం లేదా తిరస్కరించడం అసంబద్ధమని తెలిసిన అబద్ధాలకోరు తన పిల్లలకు దానికి కట్టుబడి ఉండమని ఎప్పటికీ సలహా ఇవ్వలేదు ." ఆచరించడం, ఆచరించక పోవడం సమానమే అవుతుంది. తన బోధనలను అనుసరించమని తన పిల్లలకు ఏ అసత్యవంతుడు చెప్పడు. తన బోధనకు కట్టుబడకుండా శ్రేష్ఠతను సాధించలేమనే ఒక గట్టి నమ్మకాన్ని మనస్సులో కల్గియున్న వ్యక్తియే ఇలా చేయగలడు.

"మూడవ విషయం ఏమిటంటే, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి విషయాన్ని నచ్చజెప్పడానికి చాలా ఓర్పుతో ప్రయత్నించేవారు. వాదించడానికి బదులుగా ప్రేమతో, ఆప్యాయతతో వారి తప్పులను వారికి తెలియజేసేవారు. ఈ విషయాన్ని నిరూపించడానికి నేను ఈ ఘటనను ఎంచుకున్నాను.

మేము నిద్రిస్తున్న సమయంలో మేల్కొనే అవకాశం మాకు ఎక్కడ ఉంటుంది?. ఎందుకనగా నిద్రించే వ్యక్తికి తనను తాను నియంత్రించుకునే శక్తి ఉండదు. పైగా అతడు నిద్రపోతున్నచో ఇప్పుడు ఇంత సమయం అయ్యిందని, ఈ సమయంలో మనం ఈ ఈ పనులు చేసుకోవాలనే అవగాహన మానవునికి ఎక్కడ ఉంటుంది. అల్లాహ్ తాలా అతని కన్నులను తెర్చినప్పుడే అతడు నమాజ్ చదవగలడు. లేనిచో నిస్సహాయుడే కదా!. (ఎందుకంటే ఆ కాలంలో అలారం గడియారాలు లేనందున వారికి వేరే మార్గం లేదు.) అని హజ్రత్ అలీ రజి హుజూర్ (స) ప్రశ్నకు పై విధముగా ఖండించాలని చూసినప్పుడు, ఆ సమాధానం విని హుజూర్ (స) అవాక్కవడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో ఉన్న విశ్వాసం వారిని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయనిచ్చేది కాదు. అనగా హుజూర్ (స) కు తెలియకుండా తహజ్జుద్ ప్రార్థనలు చేసే సమయం గడిచిపోయేది కాదు. ఈ కారణంగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుదిరిగి, 'మనిషి అవిధేయుడు మరియు కలహపరుడు' అని అన్నారు. మరో మాటలో చెప్పాలంటే, మీరు ఇకనైన సమయాన్ని వృధా చేయకుండా తహాజ్జుద్ సల్పుటకు ప్రయత్నించవలెను. ఇలా సాకులను చూపి దాటవేయకూడదు అని చెప్పారు. కావున హజ్రత్ అలీ కరీమల్లాహు వ జ్హహు ఇలా తెలిపారు. ఆ తరువాత నేను ఎన్నడు కూడ తహాజ్జుద్ నమాజ్‌ను వదల లేదు. " (సీరతున్నబి (స), అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 588-590)

తహజ్జుద్ ప్రార్థన వైపు మన దృష్టిని ఆకర్షించడానికి ఈ సంఘటనను మనం గుర్తుంచుకోవాలి. మిషనరీలు, జీవిత సమర్పితులు మరియు పదవి దారులు దీనిని ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలి. రాత్రి సమయంలో చేసే ప్రార్థనలే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయను అధికముగా పొందునట్లు చేస్తాయి మరియు ప్రస్తుతం ప్రపంచాన్ని విధ్వంసం నుండి రక్షించడానికి ఈ ప్రార్థనలు చాలా అవసరం.

చారిత్రక కథనాలలో, బను ఖైనుకా యుద్ధం గురించి కూడా ప్రస్తావించబడింది, ఈ యుద్ధం హిజ్రి 2 వ సం॥ లో జరిగింది, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలస వచ్చిన తరువాత, అరేబియాలోని

అవిశ్వాసులు ఒకే స్వభావాన్ని కల్గిలెకుండెను. వారు మూడు గ్రూపులుగా విడిపోయారని నమోదుచేయబడింది. వారిలో ఒక సామూహంతో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నిబంధనతో శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఆ నిబంధన ఏమిటనగా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయకూడదు. మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా హుజూర్ (స) శత్రువులకు సహాయాన్ని అందించకూడదు. బను ఖురైజా, బను నదీర్ మరియు బను ఖైనుఖా అనే మూడు యూదు తెగలు ఈ శాంతి ఒప్పందం చేసుకున్నాయి. రెండవ సమూహంలో దైవ ప్రవక్త (స)ను వ్యతిరేకించిన వారు మరియు వారితో యుద్ధం చేసేవారు. ఈ సమూహం ఖురైష్‌లది. మూడవ సమూహం దైవ ప్రవక్త (స) ను విడిచిపెట్టినవారు. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ స్థాయికి చేరుకుంటారో అని ఎదురు చేసేవారు. వీరు అరబ్‌కు చెందిన ఇతర తెగలవారు. ఈ తెగలు కూడా ఏకాభిప్రాయంను కల్గిలేరు. బను ఖుజాహ్ తెగవారు ముస్లింలు విజయం సాధించాలని తమ హృదయాల్లో కోరుకున్నారు. బను బకర్ ప్రజలు వంటి వారు ఇందుకు విరుద్ధంగా వ్యవహరించేవారు. మరి కొంత మంది బహ్యాముగా ముస్లింల పక్షాన నిలిచినట్లు కనిపించినప్పటికీ రహస్యంగా హుజూర్ (స) శత్రువులకు మద్దతునిచ్చేవారు. అటువంటి వారు కపటులలో ఉన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు, యూదు ప్రజలందరితో శాంతి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. దైవ ప్రవక్త మరియు యూదు తెగల మధ్య వ్రాతపూర్వక ఒప్పందం చేసుకోవడం జరిగింది. ప్రతి తెగ తమ మిత్రపక్ష తెగలతో కలిసిపోయింది. అప్పుడు హుజూర్ తమ మరియు యూదుల మధ్య ఒక ఒప్పంద పత్రాన్ని వ్రాసుకున్నారు. అందులో అనేక షరతులు ఉన్నాయి, వాటిలో ఒకటి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా వారి శత్రువులకు సహాయాన్ని అందించకూడదు. (సబీలుల్ హుదా వ రిషాద్ సంపుటి 4, పుట 179. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993).ఇది శాంతి ఒప్పందాలను సూచిస్తుంది. బను ఖైనుకా ప్రజలు రుగ్మతలను వ్యాప్తి చేయడంలో వారి ప్రమేయం గురించి, ఇబ్న్ ఇషాక్ వంటి చారిత్రక కథనాలలో ఇలా గలదు. షాస్ బిన్ కైస్ అనే వృద్ధుడు ముస్లింల పట్ల తన హృదయంలో చాలా శత్రుత్వం మరియు ద్వేషాన్ని కలిగి ఉన్నాడు. ఒక సందర్భంలో, ఔస్ మరియు ఖజ్రాజ్ తెగలకు చెందిన కొందరు సహచరులు ఒక సమావేశంలో చర్చలు జరుపుతున్నారు. షాస్ బిన్ కైస్ వారిని దాటి వెళ్ళాడు. ఇస్లాం మతం కారణంగా, వారు అజ్ఞాన యుగం నుండి తమ పరస్పర శత్రుత్వాన్ని అధిగమించి, ఇప్పుడు ప్రేమ మరియు శాంతితో కలిసి కూర్చున్నప్పుడు, అతను అసూయతో కాలిపోయాడు. ఉద్రేకంతో, అతను "బను కైలా" (అనగా, ఐక్యంగా మారిన బను ఔస్ మరియు ఖజ్రాజ్ యొక్క ముఖ్యులను ఉద్దేశించి!) అన్నాడు,అల్లాహ్ ప్రమాణం!, ఔస్ మరియు ఖజరాజ్ తెగల నాయకులు ఐక్యంగా ఉంటే, మేము ఇక్కడ నివసించలేము. అని అన్నారు. " వారిని రెచ్చగొట్టేందుకు ప్రయత్నించాడు. అతనితో పాటు ఒక యూదు యువకుడు కూడా ఉన్నాడు. అతనిని ఆయ తెగల యువకుల వారి మధ్య కూర్చోవాలని, ఆ తరువాత వారి ముందు బుయాత్ యుద్ధం మరియు గతంలోని ఇతర సంఘటనలను గుర్తు చయాలని, అదే విధముగా ఆ సంఘటనలకు సంబంధించి వ్రాసిన కొన్ని ద్విపదలను చదవమని ఆదేశించాడు. బుఆస్ యుద్ధం ఔస్ మరియు ఖజ్రాజ్ తెగల మధ్య అజ్ఞాన యుగంలో జరిగింది. ఆ సమయంలో ఔస్ తెగవారు ఖజరాజ్‌పై ఆధిపత్యం చెలాయించారు. ఆ సమయంలో, ఔస్ తెగకు నాయకుడిగా హుజైర్ బిన్ సిమాక్ అష్'అలీ కొనసాగాడు. ఇతను హజ్రత్ ఉసైద్ రజి గారి తండ్రి. ఖజ్రాజ్ తెగకు అధిపతిగా 'అమర్ బిన్ ను'మాన్ బయాజీ కొనసాగారు. ఈ ఇద్దరు వ్యక్తులు యుద్ధంలో మరణించారు. ఈ యూద యువకుడు ముస్లింల మధ్య కూర్చొని, వారికి ఆగ్రహాన్ని కల్పించే విధముగా, మరియు కోపాన్ని రెచ్చగొట్టే విధముగా వ్యవహరించాడు. ఔస్ మరియు ఖజరాజ్‌ల నిద్రపోతున్న మనోభావాలు మరోసారి ఉద్రేకానికి గురయ్యాయి మరియు వారు ఆగ్రహానికి గురయ్యారు. ఒకరిపై ఒకరు తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ తమలో తాము గొడవలు పెట్టుకోవడం మొదలుపెట్టారు. వాదించడానికి మరియు వివాదానికి ప్రతి ఒక్కరు ఇతర తెగ సభ్యులకు వ్యతిరేకంగా నిలబడేంత స్థాయికి పరిస్థితులు చేరుకున్నాయి. వారి గొడవ పెరిగింది. ఔస్ బిన్ ఖాజిహ్ ఔస్ తెగకు ప్రాతినిధ్యం వహించగా, జబ్బార్ బిన్ సఖర్ ఖజ్రాజ్ తెగకు ప్రాతినిధ్యం వహించాడు. వాదన సమయంలో, వారిలో ఒకరు మరొకరితో ఒకవేళ ఇప్పుడు కోరుకున్నా కూడ ఈ యుద్ధాన్ని మళ్లీ ప్రారంభించవచ్చని చెప్పుకోసాగారు. దీంతో ఇరువర్గాలు రెచ్చిపోయి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఒక వైపు, వారు ఇస్లాంను స్వీకరించారు, కానీ మరోవైపు, అజ్ఞానం ఇంకా వారిలో మిగిలిపోయింది. ఇంకా, వారు హర్రా వద్ద ఒకరితో ఒకరు పోరాడుతారని వాగ్దానం చేశారు. మదీనా రెండు "హర్రా"ల మధ్య ఉంది. హర్రా అనేది నలుపు, రాతి ప్రకృతి దృశ్యాన్ని సూచిస్తుంది. మదీనాకు తూర్పున హర్రా అకీమ్ ఉంది, దీనిని హర్రా బాను ఖురైజా అని కూడా పిలుస్తారు. మదీనాకు పశ్చిమాన మూడు మైళ్ల దూరంలో ఉన్న ఇతర హర్రాహ్‌ను హర్రా అల్-వబురా అని పిలుస్తారు. తూర్పు వైపు ఒకటి మరియు పడమర వైపు ఒకటి ఉంది. రెండింటి మధ్య మూడు మైళ్ల దూరం ఉంది. అంతలోనే " ఆయుధాలు , ఆయుధాలు అని అరుచుకున్నారు. ఆ తరువాత, వాతావరణం చాలా వేడెక్కింది మరియు ఇరుపక్షాలు యుద్ధానికి సిద్ధమయ్యారు. నిర్ణీత సమయం వచ్చినప్పుడు, రెండు తెగల ప్రజలు ముందే నిర్ధారించుకున్న హర్రాహ్ ప్రాంతం వైపు బయలుదేరారు. రక్తసిక్తమైన యుద్ధం జరిగే అవకాశం కనిపిస్తుందెను. అయితే అల్లాహ్ కోరుకుంటే దీని గురించిన వార్త రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరింది. ఈ విషయం తెలుసుకున్న దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం వెంటనే కొంతమంది ముహాజిర్ సహచరులను సమీకరించి ఔస్ మరియు ఖజ్రాజ్ ప్రజల వద్దకు వెళ్లారు. వారందరినీ గొప్ప వివేకంతో సంబోధిస్తూ, హుజూర్ (స) ఇలా అన్నారు: "అల్లాహ్! అల్లాహ్! నేను మీ మధ్య ఉన్నాను మరియు అల్లాహ్ మిమ్మల్ని ఇస్లాం వైపు నడిపించిన తర్వాత కూడా మీరు అజ్ఞాన మార్గానికి తిరిగి వచ్చారు. మీరు ఇస్లాం ద్వారా గౌరవం పొందారు. మీ నుండి అజ్ఞానపు చాయలు పూర్తిగా నిర్మూలించబడ్డాయి. మీరు అవిశ్వాసం నుండి మోక్షాన్ని పొందారు మరియు మీ హృదయాలలో ఒకరిపై మరొకరికి ప్రేమను నింపాడు.

ఇంత జరిగినా నువ్వు మళ్లీ పాత స్థితికి చేరుకున్నావు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటలు వారిపై ఎంత ప్రభావం చూపాయి అంటే, వారు తమ చర్యలపై చాలా పశ్చాత్తాపపడి ఏడుపు ప్రారంభించారు. ఔస్ మరియు ఖజరాజ్ ప్రజలు ఒకరినొకరు పోరాడటానికి గుమిగూడారు, ఇప్పుడు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. మరియు పూర్తి విధేయత చూపుతు, వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు తిరిగి వచ్చారు. ఈ పైన పేర్కొన్న వివరాలు సిరత్ ఇబ్న్ హిషామ్‌లో నమోదు చేయబడ్డాయి. ( సిరత్ ఇబ్న్ హిషామ్ పుట 385-386, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, 2001) (ప్రాంగ్ సీరత్ పుట 11-102, జవ్వార్ అకాడమీ కరాచి)

యూదులు తమ ఒడంబడిక నిబంధనలను ఉల్లంఘించిన విషయాన్ని గూర్చి ఈ విధముగా లిఖించబడింది. బదర్ యుద్ధంలో అల్లాహ్ ముస్లింలకు అసాధారణ విజయాన్ని అందించినప్పుడు, యూదుల తిరుగుబాటు వైఖరి స్పష్టంగా బహిర్గతమైనది. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానుల పట్ల వారు కలిగి ఉన్న అసూయ కూడ స్పష్టంగా బయటపడింది. తమ శత్రుత్వం మరియు ద్వేషం కారణంగానే వారు తమ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. ఆపై వారు ఇలా అన్నారు. "ఓ ముహమ్మద్ (స)! మేము మీ ప్రజల లాంటి వారమని మీరు అనుకుంటున్నారా? మోసపోకండి, ఎందుకంటే మీరు యుద్ధ పట్ల పరిచయం లేని ప్రజలతో పోరాడారు, అందుకే మీరు వారిని అధిగమించగలిగారు." మరో మాటలో చెప్పాలంటే, మక్కా అవిశ్వాసులను ముస్లింలు ఓడించిన బదర్ యుద్ధం గురించి వారు ప్రస్తావించారు. " అయితే, మేము ధైర్యంగా ఉన్నాము. దేవుని ప్రమాణం!, ఒకవేళ మీరు మాతో పోరాడినట్లయితే, మేము నిజమైన వీరులమని మీకు తెలుస్తుంది. మూడు యూదు తెగలలో, వారి ఒప్పందాన్ని ఉల్లంఘించి, ద్రోహాన్ని ప్రదర్శించిన వారిలో మొదటి యూద తెగ బను ఖైనుకాది.

యూదులు ముస్లింలతో వ్యవహరించిన ప్రత్యేకించి ఒక ముస్లిం మహిళను తమ వికృత ప్రవర్తనలతో వేధించిన ఘటన కూడా ఉంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారు శత్రుత్వాన్ని ప్రదర్శించడంతో పాటు అక్కడ ఒక ఘటన చోటు చేసుకున్నది. అదేమనగా, ఒక అన్సారీ సహచరుడి భార్య తన వ్యాపార వస్తువులను ఒంటెలు మరియు మేకలు వంటి జంతువులతో బను ఖైనుకా మార్కెట్‌కు వచ్చింది, తద్వారా ఆమె వాటి విక్రయించి దాని నుండి లాభం పొందవచ్చునని చూసింది. ఆమె తన వస్తువులను బను ఖైనుకా మార్కెట్‌లో అమ్మి, ఆపై ఒక యూదుల నగల దుకాణానికి వెళ్లి నగలను చూస్తూ కూర్చుంది. ఆ సమయంలో ఆమె తన ముఖం ను మరియు శరీరాన్ని కప్పుకొని యున్నది. ఆ సందర్భంలో కొంతమంది దుర్మార్గులు మరియు మానవత్వంలేని యూదపురుషులు ఆమెను తన ముఖాన్ని చూపించమని పట్టుబట్టారు. అందుకు ఆమే నిరాకరించింది. అందుకు ఆ నగల దుకాణం యజమాని లేచి నిలబడి, తెలివిగా ఆమె కప్పుకున్న దుప్పటి అంచును ఆమెకు తెలియకుండానే ఏదో ఒక వస్తువుతో కట్టివేశాడు. మరొక కథనం ప్రకారం అతను ఆమె అంచును లేదా కొంగు వస్త్రంలో ఒక భాగాన్ని గోరు లేదా ముల్లుతో నేలకు పాతినట్లు కూడ పేర్కొనబడింది. ఆ మహిళకు ఆ విషయం తెలియదు కావున ఆమె బయలుదేరడానికి లేచి నిలబడినప్పుడు, ఆమె వస్త్రం ఏదో ఒకదానితో ముడిపడి ఉన్నందున ఆమే ముసుగు తొలిగిపోయింది. అలా ఆమె శరీర భాగాలు బయటికి కనిపించాయి. ఆ దృశ్యాన్ని చూసిన యూదులు నవ్వడం ప్రారంభించారు. ఈ అనైతిక చర్య కారణంగా, ఆ మహిళ కేకలు వేసింది. ఒక ముస్లిం వ్యక్తి అటుగా వెళ్తున్నాడు. యూదుల ఈ దుర్మార్గపు చర్యను చూసిన వెంటనే, అతను యూదుల నగల వ్యాపారి వైపు దూకి అతనిని ఖడ్గంతో చంపాడు. అందుకు యూదులు అట్టి ముస్లింపై దాడి చేసి అతనిని చంపేశారు. ఈ సంఘటన తరువాత, బను ఖైనుఖాపై ముస్లింలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి

చర్యకు పాల్పడినందున ముస్లింలకు మరియు ఈ యూద తెగకు మధ్య ఎటువంటి ఒప్పందం లేదని హుజూర్ (స) పేర్కొన్నారు. అప్పుడు హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ రజి ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా! నేను అల్లాహ్, అతనిప్రవక్త మరియు ముస్లింలతో కలిసి ఉన్నాను. కావున అట్టి అవిశ్వాసుల ఒప్పందంతో నాకు ఎలాంటి సంబంధం లేదు అని విన్నవించుకున్నారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 284. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 514, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001) మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ ఖైనుకా వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. కాని వారు విషయాన్ని అర్థం చేసుకోవడానికి బదులుగా బహిరంగంగా బెదిరింపులు ఇవ్వడం ప్రారంభించారు.

దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బనూ ఖైనుకాను సమావేశ పర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు."ఓ యూద వర్గీయులారా! బదర్ సందర్భంగా ఖురైష్‌లపై అల్లాహ్ తాలా అవతరింపజేసిన వినాశం వంటి వినాశనంను మీపై అవతరించకుండా మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కృషి చేయండి. అల్లాహ్‌కు విధేయులై జీవించుము. ఎందుకనగా నేను అల్లాహ్ తాలా నుండి అవతరించబడిన సందేశహరుడిని అనే విషయం మీకు కూడ తెలుసు. ఈ వాస్తవాన్ని మరియు అల్లాహ్ మీతో చేసిన వాగ్దానాన్ని కూడ మీరు మీ గ్రంథాలలో చదువుతున్నారు. అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. "ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! మేమూ మీ ప్రజలలాంటి వాళ్లమని మీరు అనుకోవచ్చు. మోసపోకండి, ఎందుకంటే మీరు యుద్ధ కళతో పరిచయం లేని ప్రజలతో పోరాడారు, తద్వారా మీరు వారిని సులభంగా జయించగలిగారు. అయితే, దేవుని ప్రమాణం! మీరు మాతో పోరాడినట్లయితే, నిజమైన శౌర్యం అంటే ఏమిటో మీకు తెలుస్తుంది. మరొక కథనంలో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బదర్ యుద్ధ సందర్భంలోనే యూదులు ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు తెలిసింది. కావున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులను బను ఖైనుఖాకు చెందిన మార్కెట్‌లో సమావేశపర్చి వారిని పై విధముగా హెచ్చరించారు.

మొత్తానికి ఇలా హెచ్చరించడం జరిగింది. అందుకు వారు ఆ విధముగా సమాధానం ఇచ్చారు. ఆ తరువాత బను ఖైనుఖాలోని యూదులు అక్కడి నుండి బయలుదేరి తమ కోటలోకి వెళ్లారు. ఈ సంభాషణల పరంపర మొత్తం జరిగిన తరువాత వారు అక్కడి నుండి బయలుదేరి తమ కోటలోకి వెళ్ళిపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కట్టడి చేయుటకు వారి వైపు బయలుదేరినారు. హజ్రత్ అబూ లుబాబ రజిను మదీనాలో తన ప్రతినిధిగా నియమించారు. హుజూర్ (స) సల్లల్లాహు అలైహివసల్లం యొక్క జెండా తెల్లగా ఉంది, దానిని హుజూర్ (స)తమ పిన్నాన్న అయినా హజ్రత్ హంజా రజి కు అప్పగించారు. తదనంతరం, బాను ఖైనుఖాను ముట్టడించారు. ఆ ముట్టడికి చెందిన వివరాల ప్రకారం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 15 రోజుల పాటు బను ఖైనుకాలోని యూదులపై కఠినమైన ముట్టడి చేసినట్లు పేర్కొనబడింది .హుజూర్ (స) షవ్వాల్ మాసపు 15 వ తేదీనా ఈ యుద్ధానికి బయలుదేరారు. జుల్ ఖాయిదా నెలవంక కనిపించే వరకు అక్కడే ఉన్నారు. (సీతరుల్ హల్బియా సంపుటి 2, పుట 285, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) (సబీలుల్ హుదా వ ర్రిషాద్ సంపుటి 4, పుట 179, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యూదుల హృదయాలలో ముస్లింల భయాన్ని నింపాడు. బను ఖైనుకాకు చెందిన యూదులు తమ కోట రక్షణ కోసం 400 మంది యోధులను మోహరించారు మరియు 300 మంది కవచాలు ధరించారు. చివరికి, యూదులు ముట్టడి కారణంగా విసుగు చెందారు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు " మీరు మాకు దారి ఇచ్చినచో మేము ఈ మదీనాను విడిచిపెట్టి వెళ్ళిపోతాము. మా భార్యలను , మా పిల్లలను మాత్రమే మేము తీసుకవెళ్ళుటకు అనుమతించండి. మిగిలిన మా సంపదను, ధనంను మీరే తీసుకోండి. మా సంపదలో మా ఆయుధాలు కూడ ఉన్నాయి. కావున మాకు ప్రాణభిక్ష పెట్టండి" అని ఒక అభ్యర్థనను పంపారు. అందుకు హుజూర్ (స) వారి అభ్యర్థనను అంగీకరించారు మరియు వారిని మదీనా వదిలి వెళ్ళమని ఆదేశించారు. ఇది సీరతుల్-హలబియాలో ప్రస్తావించబడింది. (సీరతుల్ హలబియా, సంపుటి 2, పుట 285-287, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

కాని హుజూర్ (స) జీవిత చరిత్రకు చెందిన అనేక గ్రంథాలలో ఎక్కువ భాగం అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్ గురించి ఒక కథనం ఉంది. ఆ సమయంలో అతడు పదే పదే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చినాడని గలదు. ఎందుకనగా అతడు బను కైనుఖా యొక్క మిత్ర పక్షకుడు. అందుకే అతడు బనూ ఖైనుఖా వారిని క్షమించమని, వారిని మన్నించమని, వారిని చంపివేయవద్దని, వారి ధారిన వారిని వెళ్ళనివ్వండని, వారిని విడిచిపెట్టండి అని విన్నవించుకోవడం కోసం అనేక విధాలుగా, అనేక కారణాలతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చేవాడు. (సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పుట 179-180, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 514, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001) ( షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిల్‌దుని సంపుటి 2, పుట 351, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

ఈ కథనం ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చంపాలని నిర్ణయించుకున్నట్లు, అయితే అబ్దుల్లా బిన్ ఉబయ్ యొక్క నిరంతర అభ్యర్థనల కారణంగా వారు క్షమించబడ్డారు అనే అర్థం వస్తుంది. వాస్తవానికి ఇది సరికాదు.

అయితే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్త్రీలను లేదా పిల్లలను లేదా వారిని గాని చంపాలని ఎప్పుడూ అనుకోలేదు. వాస్తవానికి, ఇలాంటి కథనాలు సందేహాస్పదంగా ఉన్నాయి. సయ్యద్ బరాకత్ అహ్మద్ అనే చరిత్రకారుడు ఇలాంటి కథనాలపై వివరణ ఇస్తూ తన పుస్తకంలో ఇలా వ్రాశాడు: "యూదులు తమ ఆయుధాలను విసిరిన వేసిన తరువాత, అబ్దుల్లా బిన్ ఉబయ్ హుజూర్ (స) వద్దకు వచ్చి: 'దయచేసి నా మనుషులతో దయతో వ్యవహరించండి' అని అభ్యర్థించినప్పుడు, హుజూర్ (స) 'మీరు నాశనం కావచ్చు, నన్ను విడిచిపెట్టండి' అని సమాధాన మిచ్చారు:. అందుకు అబ్దుల్లా బిన్ ఉబయ్ నేను విడిచిపెట్టను . దేవుని ప్రమాణం! మీరు నా ప్రజలతో దయగా వ్యవహరిస్తారని మీరు నాకు హామీ ఇచ్చే వరకు నేను మిమ్మల్ని విడిచిపెట్టను. మీరు వాళ్ళని చంపేస్తారా? పరిస్థితులు మారుతాయని నేను దేవునిపై ప్రమాణం చేస్తున్నాను.' విన్నవించు కున్నాడు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ' అయితే చాలా మంచిది. మీరే వారిని మీతో తీసుకవెళ్ళండి ." అని అన్నారు. ఇబ్న్ ఇషాక్, వాకిదీ మరియు ఇబ్న్‌సాద్ అందరూ ఈ సంఘటనను పొందుపరిచారు. ఈ ముగ్గురి ప్రస్తావనలను చదివితే అబ్దుల్లా బిన్ ఉబయ్ హుజూర్ (స)పై కొంత ప్రభావం చూపినట్లు అనిపిస్తుంది. కాని అబ్దుల్లా బిన్ ఉబేయ తన అభ్యర్థనలో చెప్పిన మాటలను చూసినచో అవి చాలా అస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇబ్న్ ఇషాక్ యొక్క కథనం ప్రకారంగా చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నోటి నుండి వారు (స) బను ఖైనుకా ప్రజలను చంపాలని ఉద్దేశించినట్లు వ్యక్తమయ్యే ఎలాంటి ఖచ్చితమైన పదాలు వెలువడినట్లుగా మనకు కనిపించవు. (ఇది ఒక చరిత్రకారుడి నుండి రుజువు కాలేదు.) కానీ వాకిది రచనల ద్వారా ఈ విషయం చాలా స్పష్టంగా బహిర్గతమవుతున్నట్లుగా కనిపిస్తుంది. ఈ విషయాన్నే ఇబ్నే సఅద్ కూడ పేర్కొన్నాడు. అయితే, ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, నిజానికి హుజూర్ (స) ఒక రాజకీయ నాయకునిగా కొనసాగినప్పటికి కూడ వారు (స) తన శత్రువులతో ఎన్నడు కఠినంగా వ్యవహరించలేదు. వారు (స) హింసను అయిష్టపడేవారు. వారు (స)ఎప్పుడైనా యుద్ధభూమిలో అడుగు పెట్టవలసి వచ్చిన కూడ అది తప్పని పరిస్థితులలో మాత్రమే వారు అలా వెళ్ళేవారు. అక్కడ కూడ అనవసరముగా రక్తపాతాన్ని సృష్టించేవారు కాదు. (సేకరణ: రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల హిజాజ్, రచయిత సయ్యద్ బర్కాత్ అహ్మద్ పుట 98-99, ప్రచురణ ఆలియా లాహోర్)

మొత్తానికి వారు ముట్టడి చేశారు మరియు బను కైనుకా వారు అభయాన్ని కోరినారు. ఆ యూదుల అభ్యర్థనల మేరకే బను ఖైనుఖా ప్రజలు బహిష్కరించ బడ్డారు. ఈ యూదులను మదీనా నుండి వెళ్ళగొట్టు బాధ్యతను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబాదా బిన్ సామిత్ రజికు అప్పగించారు. అంతేగాకా వారు మదీనాను 3 రోజుల వ్యవధిలోనే విడిచిపెట్టి వెళ్ళాలి. కావున వారు కూడ మూడు రోజుల్లో మదీనా నుండి బయలుదేరారు. ఒక కథనం ప్రకారం, యూదులు ఉబాదాహ్ రజిను మరింత సమయం అడిగారు, కానీ వారు రజి ఒక గంట

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక మునలమ్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన మునలమ్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబీహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

సమయంను కూడ వారికి ఇవ్వలేదు. ఆపై తన స్వంత పర్యవేక్షణలో వారిని పంపించారు. వారు మదీనాను విడిచిపెట్టి, లెవాంట్ ప్రాంతంలోని ఒక పట్టణం పేరు అజ్రియత్ వైపు వెళ్లారు. మరొక కథనం ప్రకారం, హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమ రజిను యూదుల ను మదీనా నుండి వెళ్ళగొట్టుటకు నియమించినట్లు గలదు. బహుశా వారిద్దరికీ ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది.

ఏది ఏమైనప్పటికీ, యూదులు వెళ్ళినతరువాత చూసినచో వారి ఇళ్ళలో చాలా ఆయుధాలు లభించాయి. ఎందుకనగా వీరు యూద తెగలలోనే అత్యంత సంపన్నులు మరియు యుద్ధంలో అత్యంత ధైర్యవంతులు మరియు నైపుణ్యం కలవారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆయుధాలలో నుండి తమ కోసం మూడు విల్లులు, రెండు కవచాలు, మూడు ఖడ్గాలు మరియు మూడు ఈటెలను ఎంచుకున్నారు. విల్లుల పేర్లు కతూమ్, రౌహా మరియు బైజా కాగా. ఉహుద్ యుద్ధంలో కతూమ్ విరిగిపోయింది. రెండు కవచాలను సగ్దియా మరియు ఫిద్దా అని పిలిచేవారు. దీనికి తోడు మూడు ఈటెలు, మూడు ఖడ్గాలు ఉన్నాయి. ఒక ఖడ్గానికి ఖలై అని పేరు పెట్టబడింది, మరొకటి బత్తార్, మూడవది పేరు పెట్టబడలేదు. ఇది సీరతుల్ హలబియాలో వివరించబడింది. (సీరతుల్ హలబియా, సంపుటి 2, పుట 287, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బైరూత్ 2002) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 165, అల్ మక్తబతుల్ అసరియ్యతు)

బను ఖైనుకా యుద్ధాలను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా గలదు. " ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనాకు వలస వచ్చిన సమయంలో మదీనాలో యూదులకు చెందిన మూడు తెగలు నివాసముండేవి. వారి పేర్లు బను ఖైనుకా, బను నజీర్ మరియు బను ఖురైజా. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన వెంటనే, వారు (స) ఈ తెగలతో శాంతి మరియు భద్రతలకు చెందిన ఒప్పందాలను కుదుర్చుకున్నారు. అలా వారు (స) పరస్పరం శాంతియుతంగా మరియు సామరస్యపూర్వకంగా ఉండే సహజీవనానికి పునాది వేశారు. ఒప్పందం ప్రకారం, మదీనాలో శాంతి మరియు భద్రతను కాపాడటానికి అన్ని వర్గాల వారు బాధ్యత వహిస్తారు. ఒకవేళ మదీనాపై విదేశీ శత్రువులు దాడి చేస్తే, ఆయా దాడులను ప్రతి ఒక్కరూ సమిష్టిగా ఎదుర్కొని రక్షణను కల్పిస్తారు. ప్రారంభంలో, యూదులు ఈ ఒప్పందానికి అనుగుణంగా నడుచుకున్నారు. కనీసం బహిరంగంగా నైన ముస్లింలతో విభేదాలు సృష్టించలేదు. అయితే మదీనాలో ముస్లింలకు రోజు రోజు ఆధారణ లభించడంతో వారు తమ వైఖరిలో మార్పులు తెచ్చుకోవడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారు ముస్లింలకు పెరుగుతున్న ఈ ఆధారణీయమైనశక్తిని అంతం చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. ఇందుకోసం, వారు అన్ని రకాల చట్టబద్ధమైన మరియు చట్టవిరుద్ధమైన చర్యలను అమలు చేయడం ప్రారంభించారు, ఎంతగా అంటే ముస్లింల మధ్య చీలికను సృష్టించి అంతర్యుద్ధాన్ని ప్రేరేపించే ప్రయత్నానికి కూడా పాల్పడ్డారు. ఒకానొక సందర్భంలో, ఔస్ మరియు ఖజ్రాజ్ తెగల నుండి ఒక పెద్ద సమూహం కలిసి కూర్చుని ప్రేమ మరియు సామరస్యంతో సంభాషిస్తున్నప్పుడు, ఒక తుంటరి యూదుడు ఆ సమావేశానికి చేరుకుని బుఆస్ యుద్ధం గురించి ప్రస్తావించడం ప్రారంభించాడని ఒక కథనం. ఇది చాలా భయంకరమైన యుద్ధం. ప్రస్తానం చేయడానికి కొన్ని సంవత్సరాల ముందు ఈ యుద్ధం ఈ రెండు తెగల మధ్య జరిగింది. ఇందులో ఔస్ మరియు ఖజరాజ్‌ల నుండి చాలా మంది ప్రజలు ఒకరి చేతిలో ఒకరు చంపబడ్డారు. (ఇది ఇంతకు ముందు వివరంగా ప్రస్తావించబడింది.) ఈ యుద్ధం గురించి ప్రస్తావించిన వెంటనే, వివిధ భావోద్వేగ వ్యక్తుల కళ్ళ ముందు పురాతన శత్రుత్వ దృశ్యాలు మరియు గత జ్ఞాపకాలు కనిపించడం ప్రారంభించాయి. ఫలితంగా వ్యంగ్య వ్యాఖ్యలు, నిందలు మరియు దూషణల నుండి విషయం ఎంతగా పెరిగిందనగా, రెండు వర్గాల ప్రజలు ఆ సమావేశంలో ఖడ్గాలను దూసుకున్నారు. సరియైన సమయంలో ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విషయం తెలియ జేయబడినందుకు దేవునికి ధన్యవాదాలు. వారు (స) వెంటనే ముహాజిరిన్‌లతో సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు మరియు వారిని ఈ విధముగా మందలించారు. " నేను మీ మధ్య ఉండగా మీరు అజ్ఞాన మార్గాన్ని అనుసరిస్తున్నారా? ఇస్లాం ద్వారా మిమ్మల్ని సోదరులుగా మార్చిన ఆ దేవుని అనుగ్రహానికి మీరు విలువ ఇవ్వరా?. "అన్సార్‌లు ఈ ఉపదేశానికి ఎంతగానో కదిలిపోయారు, వారి కళ్ళు కన్నీళ్లతో ప్రవహించాయి, మరియు వారు తమ చర్య కోసం పశ్చాత్తాప పడుతున్నప్పుడు ఒకరినొకరు కౌగిలించుకోవడం ప్రారంభించారు.

"బదర్ యుద్ధం జరిగింది మరియు అల్లాహ్ తన దయతో, ముస్లింలు చాలా తక్కువ మంది ఉన్నప్పటికీ, ఆయుధాలు లేనప్పటికి ఎక్కువ సైన్యం ఉన్న ఖురైష్ లపై విజయాన్ని అందించాడు. మరియు మక్కాకు చెందిన ప్రముఖ నాయకులను మట్టిలో కలిపాడు. ఈ వార్త విన్న తరువాత మదీనాకు చెందిన యూదులలో అసూయ, ఆగ్రపు జ్వాలలు పెరిగిపోయాయి. ఫలితముగా వారు బహిరంగంగానే ముస్లిములపై విరుచుకుపడే వ్యాఖ్యలను విసరడం ప్రారంభించారు మరియు బహిరంగంగా సమావేశాలలో ' ఖురైష్ సైన్యాన్ని ఓడించడంలో గొప్పదనము ఏమున్నది. ఒకవేళ మాతో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పోరాడినచో యుద్ధాలు ఎలా జరుగుతాయో మేము వారికి చూపుతాము.' అని అన్నారు. ఇది ఎంతవరకు పెరిగిపోయిందంటే, ఒక సమావేశంలో వారు స్వయముగా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో కూడా ఇలాంటి మాటలు పలికారు. అంతేగాకుండా ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం నుండి మదీనాకు తిరిగి వచ్చిన తరువాత ఒక రోజు, హుజూర్ (స) యూదులను సమావేశపర్చి వారికి సలహా ఇచ్చారు. ఆపై తమ ప్రవక్తుత్వ సందేశాన్ని అందిస్తూ వారిని ఇస్లాంలోకి ఆహ్వానించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ శాంతియుత మరియు సానుభూతితో కూడిన ప్రసంగానికి యూదులలోని ముఖ్యులు ఈ క్రింది మాటలలో ప్రతిస్పందించారు, 'ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)! మీరు కొంతమంది ఖురైషులను చంపిన తర్వాత బహుశా అహంకారంతో ఉన్నారని అనిపిస్తుంది. ఆ వ్యక్తులు యుద్ధ కళలో అనుభవం లేనివారు. మీరు మాతో పోరాడితే, అసలైన యోధులు ఎవరనేది మీకు తెలుస్తుంది." యూదులు కేవలం బెదిరించడంతోనే సరిపెట్టుకున్నట్లుగా లేదు. పైగా వారు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయడానికి కూడా కుట్రలు పన్నడం ప్రారంభించినట్లు అనిపిస్తుంది. ఎందుకనగా, ఆ రోజుల్లో తల్హా బిన్ బరఅ రజి అనే నమ్మకమైన సహచరుడు మరణించబోతున్నప్పుడు, 'నేను రాత్రిపూట మరణిస్తే, నా అంత్యక్రియల గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకి తెలియజేయకూడదని' ఎందుకనగా, నా వలన యూదుల చేతిలో హుజూర్ (స)కు ఎలాంటి హాని జరుగకూడదని నేను కోరుకుంటున్నాను అని హెచ్చరించినట్లుగా ఒక కథనం ఉంది. మొత్తానికి బదర్ యుద్ధం తరువాత యూదుల బహిరంగముగానే అల్లర్లకు ఆజ్యం పోయడం ప్రారంభించారు. మరియు మదీనాలోని యూదులలో, బను ఖైనుఖా అత్యంత శక్తివంతమైన మరియు ధైర్యవంతమైన తెగ కావున వారే మొదట ఒప్పందాన్ని ఉల్లంఘించడం ప్రారంభించారు. చరిత్రకారులు కూడ ఈ విషయాన్ని ఇలాగే వ్రాసారు.

మదీనాలోని యూదులలో అందరి కంటే ముందుగా బను ఖైనుఖా తెగవారు తమకు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారు. బదర్ యుద్ధం తర్వాత, వారు తీవ్రంగా తిరుగుబాటు చేయడం ప్రారంభించారు మరియు బహిరంగంగా తమ ద్వేషాన్ని మరియు దుర్మార్గాన్ని వ్యక్తం చేశారు మరియు వారి ఒప్పందాన్ని మరియు ప్రమాణాలను ఉల్లంఘించారు.

ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికీ కూడ తమ గురువు మార్గదర్శకత్వంలో ముస్లింలు అన్ని విధాలుగా సహనాన్ని ప్రదర్శించారు మరియు ఏ విషయంలోనూ వారు ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడలేదు. యూదులతో కుదిరిన ఒడంబడిక తరువాత ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదుల మనోభావాలను కాపాడటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారని ఒక హదీసులో చెప్పబడింది.

యూదుల వైపు నుండి శత్రుత్వాన్ని వ్యక్తం చేసేవారు, కాని ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం వారి మనోభావాలను కాపాడుతూనే ఉండేవారు. " ఒక సందర్భంలో ఒక ముస్లిం మరియు యూదుల మధ్య వాగ్వాదం జరిగింది. యూదుడు ఇతర ప్రవక్తలందరి కంటే మూసా ప్రవక్త యొక్క గొప్పతనాన్ని నొక్కి చెప్పాడు. సహచరుడు దీనికి కోపం తెచ్చుకున్నాడు మరియు అతను ఆ వ్యక్తితో కొంత కఠినంగా ప్రవర్తించాడు, ఆపై ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలు మరియు సందేశకులందరిలో అత్యంత గొప్పవారు అని సమాధానం

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్లె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

ఇచ్చాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియజేసినప్పుడు, వారు (స) అసంతృప్తిని వ్యక్త పరుస్తూ సహచరుడిని ఇలా మందలించాడు, 'మీరు దేవుని సందేశహరులను ఒకరితో మరొకరిని పోల్చుతూ వారి వారి గొప్పతనం గురించి మాట్లాడటం మీ పని కాదు.'' 'ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మూసా ప్రవక్త యొక్క ఒక పాక్షిక ఆధిక్యతను ప్రస్తావించి, అట్టి యూదున్ని ఓదార్చినారు. అయినప్పటికీ,హుజూర్ (స) గారు ఇంతగా ప్రేమపూర్వకంగా ప్రవర్తించినప్పటికీ, యూదులు తమ అల్లర్లను పెంచుకుంటూనే పోతున్నారు. చివరికి, యూదులే యుద్ధానికి కారణాన్ని సృష్టించారు. వారి మనస్సులో నిండిఉన్న శత్రుత్వాన్ని వారి ఎదలు మచ్చిక చేసుకోలేక పోయారు. ఏమి జరిగిందంటే, ఒక ముస్లిం మహిళ కొన్ని వస్తువులను కొనడానికి మార్కెట్‌లోని ఒక యూదుడి దుకాణానికి వెళ్లింది (ఇప్పటికే వివరంగా చెప్పబడింది) దుకాణం వద్ద కూర్చున్న కొంతమంది దుష్ట యూదులు ఆమెను చాలా కొంటెగా వేధించడం ప్రారంభించారు. మరియు దుకాణదారుడు కూడా ఆ మహిళలకు తెలియకుండా ఆమే వస్త్రాన్ని వెనుకవైపు నుండి ఒక మేకు గాని లేదా మరేదైన వస్తువుకు గాని కట్టివేశాడు. ఫలితముగా ఆ మహిళ వెళ్ళుటకు లేచి నిలబడినప్పుడు ఆ వస్త్రం జారిపోయింది. ఆ దృశ్యాన్ని చూసి యూద దుకాణ దారుడు మరియు అతని సహచరులు పగలబడి నవ్వారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆ ముస్లిం యువతి కేకలు వేస్తూ సహాయం కోసం అర్థించింది. సమీపంలో ఒక ముస్లిం ఉన్నాడు. అతను సంఘటనా స్థలానికి చేరుకున్నాడు మరియు పరస్పర వాగ్వాదంలో, యూదు దుకాణదారుడు చంపబడ్డాడు. దీని తరువాత, ముస్లింపై నలువైపుల నుండి కత్తులు కురిపించబడ్డాయి మరియు ఈ అసాధారణమైన కోపంతో ఉన్న ముస్లింను చంపారు. ఈ సంఘటన గురించి ముస్లింలకు తెలియజేసినప్పుడు, వారికి తమ ధర్మంపై ఉన్న అభిమానం వలన వారి కళ్ళు కోపంతో రక్తంతో నిండిపోయాయి. మరోవైపు, ఈ సంఘటనను పోరాడటానికి సాకుగా భావించిన యూదులు, గుంపు రూపంలో గుమిగూడారు మరియు అల్లర్లు చెలరేగాయి. ఆం హజ్రత్ం సల్లల్లాహు అలైహివ సల్లంకు ఈ విషయాన్ని తెలియజేసినప్పుడు, హుజూర్ (స) బను ఖైనుకా ముఖ్యులను సమావేశ పర్చి ఇటువంటి ప్రవర్తన సరికాదని (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పందించి పరిస్థితిని చెదరగొట్టడానికి ప్రయత్నించిన విధానాన్ని చూడండి) మరియు ఇలాంటి పనులను మానుకోవాలని, మరెప్పుడు ఇలాంటి అల్లర్లకు పాల్పడవద్దని మరియు దేవునికి భయపడాలని నచ్చజెప్పారు. అందుకు వారు సిగ్గుపడుతు, తాము చేసిన పనికి తలవంచి మన్నించమని వేడుకొని, పశ్చాత్తాపం వ్యక్తం చేయడానికి బదులుగా, వారు చాలా వక్రీభావన సమాధానాలతో ప్రతిస్పందించారు. అనగా అవిధేయత గల మరియు అహంతోకూడిన సమాధానాలను ఇచ్చారు. అనగా బదర్‌లో మీ విజయంపై గర్వించవద్దు' అని వారి మునుపటి బెదిరింపును పునరావృతం చేశారు. మీరు మాతో యుద్ధం చేసినచో యుద్దవీరులు ఎవరు అనే విషయం అప్పుడు మీకు తెలుస్తుంది. అప్పుడు మరో మార్గం లేకపోవడంతో హుజూర్ (స) సహచరుల సమూహంతో కలిసి బను కైనుకా కోటల వైపు బయలుదేరారు. ఇదికూడ వారి చర్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేయడానికి ఒక చివరి అవకాశంగా ఉండేది. (హుజూర్ (స) బయలుదేరినప్పుడైన వారు క్షమాపణ కోరినచో ఈ వ్యవహారం అంతటితో ముగిసేది) కానీ అలా జరుగలేదు. పైగా వారు యుద్ధానికి సిద్ధమైపోయారు. అందువల్ల, యుద్ధం ప్రకటించబడింది. ఇస్లాం మరియు యూదుల శక్తులు ఒకదానితో ఒకటి పోరాడటానికి ముందుకు వచ్చాయి. ఆ యుగపు ఆచారం ప్రకారం, ఒక పక్షం తమ కోటలలో భద్రంగా ఉండి వేచి ఉండటమే యుద్ధ పద్ధతి. ప్రత్యర్థి శక్తి కోటను చుట్టుముట్టింది మరియు అవకాశం వచ్చినప్పుడల్లా, అప్పుడప్పుడు, ఒకరిపై మరొకరు దాడులు ప్రారంభించబడతారు. ముట్టడి చేసిన సైన్యం కోటను స్వాధీనం చేసుకోక పోయినచో చివరికి అది ముట్టడిని ఎత్తివేస్తుంది. అప్పుడు కోట లోపల ఉన్న వారికి విజయం ఆపాదించబడుతుంది. లేదా ముట్టడి చేసిన సైన్యం కోటలను స్వాధీన పర్చుకున్నచో ఆ ముట్టడిని తట్టుకునే శక్తిలేనప్పుడు కోట లోపల ఉన్న ప్రజలు సైన్యం కోట తలుపులు తెరిచి ముట్టడి చేసిన సైన్యానికి లొంగిపోతారు. కావున బనూ కైనుకా వారు కూడ ఈ పద్దతినే అవలంభిస్తూ కోటలో దాచుకున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోటలను ముట్టడి చేశారు. ఈ ముట్టడి 15 రోజుల పాటు కొనసాగింది. చివరగా, బను ఖైనుఖా యొక్క బలం మరియు అహంకారాలు అన్ని బద్దలైపోయాక, వారి సంపద ముస్లింలకు చెందుతుంది. కాని వారిని, వారి కుటుంబ సభ్యులను ముసల్మానులను ఏమి చేయకూడదనే నిబంధనలతో కోట తలుపులు తెరిచి లొంగిపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇట్టి షరతును అంగీకరించారు. నిజానికి మూసా (అ) గారి ధర్మశాస్త్రా చట్టం ప్రకారం ఆ వ్యక్తులందరికీ మరణశిక్ష విధించబడుతుంది. మరియు ప్రారంభంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం కూడ వారిపై మూసా (అ) చట్టం యొక్క తీర్పు వారికి వర్తింపజేయాలి. ఏది ఏమైనప్పటికీ, ఇది వారు చేసిన మొదటి నేరం కాబట్టి, మొదటి చర్యగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క దయ మరియు క్షమించే స్వభావం నివారణ చర్యగా ప్రారంభములోనే ఎన్నడు తీవ్రమైన శిక్షల వైపు మొగ్గు చూపలేదు. మరోవైపు, అటువంటి నమ్మకద్రోహమైన మరియు తిరుగుబాటు చేసే తెగను మదీనాలో ఉండటానికి అనుమతించడం గడ్డిలో పామును పోషించడం కంటే తక్కువ కాదు, ప్రత్యేకించి ఔస్ మరియు ఖజ్రాజ్‌ల నుండి వచ్చిన కపటుల సమూహం అప్పటికే మదీనాలో ఉన్నది. మరియు బాహ్యాముగా చేసినచో మొత్తం అరేబియా యొక్క వ్యతిరేకత కూడ ముస్లింలను చాలా బాధపెట్టింది. అటువంటి పరిస్థితులలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదించిన ఏకైక తీర్పు బను ఖైనుఖా మదీనాను విడిచిపెట్టడమే. వారి నేరంతో పోల్చి చూస్తే మరియు ఆ కాలంలోని పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే, ఇది చాలా తేలికపాటి శిక్ష. ఇంకా, ఈ శిక్ష యొక్క ఉద్దేశ్యం మదీనా భద్రత. ఏది ఏమైనప్పటికీ, అరేబియాలోని సంచార జాతులకు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లడం క్రొత్త ఏమి కాదు, కష్టం అంతకన్నా కాదు. ప్రత్యేకించి స్థిరాస్థి లేని తెగలకు అనగా ఒక తెగకు భూమి మరియు తోటల రూపంలో ఎటువంటి ఆస్తులు లేనప్పుడు, పైగా తెగకు చెందిన ప్రజలందరిని సురక్షితముగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళే అవకాశాన్ని కల్పించినప్పుడు ఇంకా సులువుగా ఉంటుంది. మొత్తానికి బను కైనుకాకు కూడ ఎలాంటి స్థిరాస్తి లేదు. కావున బను ఖైనుఖా చాలా శాంతియుతంగా మదీనాను విడిచిపెట్టి సిరియా వైపు వెళ్ళి స్థిరపడ్డారు. వారిని సాగనంపే బాధ్యత మరియు అందుకు తగిన పర్యవేక్షణ, ముందు జాగ్రతల వంటి పనుల పర్యవేక్షణ బాధ్యతలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 'ఉబాదా బిన్ సామత్ రజి' అనే సహచరుడికి అప్పగించారు. 'ఉబాదా బిన్ సామిత్ రజి బను కైనుకా తెగకు చెందిన మిత్రపక్షక తెగకు చెందినవారు. కావున ఉబాదా బిన్ సామత్ రజి కొన్ని మంజిల్‌ల వరకు బను ఖైనుకా వారితో వెళ్ళారు. వారిని సురక్షితంగా పంపిన తర్వాత, అతను తిరిగి వచ్చాడు. ముస్లిములకు లభించిన యుద్ధ సంపదలో వారి వృత్తికి సంబంధించిన ఆయుధాలు మరియు సాధనాలు మాత్రమే ఉన్నాయి. వారిది స్వర్ణకారుల వృత్తి.

"బను ఖైనుఖాకు సంబంధించి వివిధ కథనాలలో ఇలా గలదు. వారు తమ కోటల ద్వారాలు తెరిచి, తమను తాము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు లొంగిపోయినప్పుడు, వారి ద్రోహం, తిరుగుబాటు మరియు అల్లర్లు కారణంగా, హుజూర్ (స) వారి పోరాట యోధులను చంపించి వేయాలని నిర్ణయించుకున్నారు. కానీ కపటుల అధిపతి అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్ మధ్యవర్తిత్వంతో, హుజూర్ (స) ఆ ఉద్దేశాన్ని విడిచిపెట్టారు. అయితే, పరిశోధనా పండితులు ఈ కథనాలను ప్రామాణికమైనవిగా అంగీకరించలేదు. కారణం ఏమిటంటే, బను ఖైనుఖా వారి జీవితాలు మరియు వారి కుటుంబాల ప్రాణాలు రక్షించబడతాయనే షరతుతో వారి ద్వారాలు తెరిచినట్లు ఇతర కథనాలు స్పష్టంగా పేర్కొన్నప్పుడు, ఈ షరతును అంగీకరించిన తరువాత, హుజూర్ (స) వారిని శిక్షించాలనుకోవడం అసాధ్యం. నిజానికి, బను ఖైనుఖా వారు స్వయముగా తమ ప్రాణాలను కాపాడమనే షరతు విధించడంలోని అర్థమేమనగా వారికి న్యాయమైన శిక్ష మరణశిక్షయేనని వారు గ్రహించారు . అందుకే వారు హుజూర్ (స) యొక్క దయ కోసం విజ్ఞప్తి చేశారు . ఆపై వారికి మరణశిక్ష విధించబడదనే హామీని పొందిన తరువాతనే వారు తమ కోట యొక్క ద్వారాలు తెరువాలనుకున్నారు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ దయా స్వభావంతో వారిని క్షమించివేశారు. అయితే మహోన్నతుడైన అల్లాహ్ దృష్టిలో ఈ ప్రజలు వారి దుర్మార్గాల కారణంగా ఈ భూమిపై సజీవంగా జీవించే అర్హతను కోల్పోయారు కావున, ఈ ప్రజలను వారి ప్రవాస ప్రదేశానికి తరలించిన ఒక సంవత్సరం లోపే వారిలో ఒక అంటువ్యాధి విజృంభించి, మొత్తం తెగను బలి తీసుకుంది, ఫలితముగా ఆ తెగ మట్టి కలిసిపోయింది అని ఒక కథనంలో పేర్కొనడం జరిగింది.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

"బను ఖైనుకా యుద్ధ తేదీకి సంబంధించి కొంచెం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఇది హిజ్రి 2వ సంవత్సరం షవ్వాల్ నెలలో జరిగిందని వాకిదీ మరియు ఇబ్నే సాద్ పేర్కొన్నారు మరియు సమకాలీన చరిత్రకారులు ప్రాథమికంగా దీనిని అనుసరించారు. అయితే, ఇబ్న్ ఇషాక్ మరియు ఇబ్న్ హిషావ్‌లీ యుద్ధం సావిక్ యుద్ధం తర్వాత జరిగిందని పేర్కొన్నారు. అనగా హిజ్రి 2వ సం॥ జుల్-హజ్జా నెలలో జరిగిందని ధృవీకరించబడింది. మరొక కథనములో హజ్రత్ ఫాతిమ రజి గారి అప్పగింతల కార్యకమము (రుఖ్సాతనా) తర్వాత బను కైనుకా యుద్ధం జరిగినట్లు పేర్కొనబడింది. ఎందుకనగా ఆ హదీస్‌లో ప్రస్తావించబడిన కథనంలో వలీమా ఖర్చుల కోసం, హజ్రత్ అలీ రజి బను ఖైనుకా కు చెందిన ఒక రైతును తీసుకొని అడివికి వెళ్ళి అక్కడ ఉన్నటు వంటి అజ్‌కార్ అనబడే గడ్డిని కోసుకవచ్చి దానిని మదీనాలో విక్రయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. దీని ద్వారా తెలియు విషయమేమనగా, హజ్రత్ ఫాతిమా రజి గారి అప్పగింతల కార్యక్రమము నాటికి (అనగా చరిత్ర కారు లు పేర్కొనట్లుగా హిజ్రి 2వ సం॥ జుల్ హజ్జా నెలలో జరిగిన ఈ కార్యక్రమము వరకు) బనూ కైనుకా తెగవారు మదీనాలోనే ఉన్నారు. ఈ కారణాల ఆధారంగానే (హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ గారు ఇలా వ్రాసారు) నేను సావిక్ యుద్ధం మరియు హజ్రత్ ఫాతిమా రజి గారి అప్పగింతల కార్యక్రమము తరువాతనే బనూ ఖైనుకా యుద్ధం హిజ్రి 2వ సం॥లొ జరిగినట్లు పేర్కొన్నాను.

ఈ సందర్భంగా, బను ఖైనుకా యుద్ధంకు దారితీసిన కారణాలను వివరిస్తూ, మిస్టర్ మార్గోలియౌస్ తనవైపు నుండి చాలా విచిత్రమైన మరియు అసాధారణమైన విషయాన్ని ప్రస్తావించాడు. ఇందుకు ఆధారం ఏ కథనంలో కూడ మనకు లభించదు. బుఖారీలో ఒక కథనం ఉంది, హజ్రత్ హంజా రజి మత్తులో (అప్పటి వరకు, మద్యపానం నిషేధించబడలేదు), హజ్రత్ 'అలీ రజి'కు బదర్ యుద్ధ సంపదలో లభించిన ఒంటెను చంపాడు. ఈ నిరాధారమైన సంఘటనను బను కైనుకా యుద్ధంతో జోడిస్తూ మిస్టర్ మర్గోలియాస్ ఈ విధముగా వ్రాసాడు. అనగా హజ్రత్ అలీ రజికు చేకూరిన నష్టాన్ని తీర్చేందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బను కైనుకా తెగపై దండయాత్ర చేసారు. (అతను ఈ నిరాధారమైన వృత్తాంతాన్ని అనుసంధానించాడు) చారిత్రాత్మక రచనలో ఇటువంటి ధైర్యసాహసాలు బహుశా తనకు తానుగా మాట్లాడే ఘనత అతనిదే కావచ్చు. ఇంకా హాస్యాస్పదమేమిటంటే, మిస్టర్ మార్గోలియాౌత్ తన స్వంత ఊహాగానాల ఆధారంగా దీనిని వ్రాసినట్లు అంగీకరించాడు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) రచయిత హజ్రత్‌మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పుట 457-462)

అతను ఎటువంటి ఆధారాలను చూపట్టలేక పోయాడు. అందుకే అతడు తన స్వంత ఊహాగానాల ఆధారంగా రెండు ఒంటెల పరిహారం చెల్లించుట కోసం ఆ తెగతో యుద్ధం చేశారని పేర్కొనడం వారిది విచిత్రమైన ఆలోచనగల ధోరణి అని తెలుస్తుంది. ఇస్లాం మతం పట్ల ప్రాచ్యత్య వాదులు మరియు ముస్లిమేతర చరిత్రకారులు చాలా విద్వేషంను, అసూయను కల్గియున్నారు. అందుకే వారు ఇస్లామిక్ చరిత్రను పూర్తిగా వక్రీకరించి ప్రవేశపెట్టుతున్నారు. ఇది వారికి చాలా సులభతరం. ఇలాంటి సంఘటనలు మనకు చాలా సందర్భాలలో కనిపిస్తుంటాయి. ఏది ఏమైనప్పటికీ, దీనికి సంబంధించిన ఇతర అంశాలను తరువాత ప్రస్తావించుతాను. ఇన్షా అల్లాహ్.

ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రార్థించాలని మీ అందరికీ గుర్తు చేయాలనుకుంటున్నాను. హమాస్ మరియు ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఫలితంగా, అమాయక పాలస్తీనా మహిళలు మరియు పిల్లల బలిదానాలు పెరుగుతూనే ఉన్నాయి.

యుద్ధ పరిస్థితులు చాలా వేగంగా మారుతున్నాయి. ఇజ్రాయెల్ మరియు ప్రపంచంలోని అగ్రదేశాలు అవలంబిస్తున్న విధానాలను చూస్తున్నచో వాటి వలన ప్రపంచ యుద్ధం అతి సమీపంలో ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఇప్పుడు, కొన్ని ముస్లిం దేశాల నాయకులు బహిరంగంగా ఖండించడం ప్రారంభించారు, అలాగే రష్యా, చైనా మరియు పాశ్చాత్య వ్యాఖ్యాతలు కూడా ఈ యుద్ధం యొక్క పరిధి విస్తరిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

తక్షణమే తెలివైన విధానాన్ని అవలంబించకపోతే, ప్రపంచం నాశనం అవుతుంది. అన్నీ అంశాలు వార్తల్లో వస్తున్నాయి. అందరికీ పరిస్థితి గురించి తెలుసు. కాబట్టి, అహ్మదీయులు ప్రత్యేకంగా ప్రార్థనపై దృష్టి పెట్టాలి. వారు రిలాక్స్‌గా ఉండ కూడదు. ప్రతి ప్రార్థనలో కనీసం ఒక సాష్టాంగం, లేదా ఏదైనా ఒక ప్రార్థనలో కనీసం ఒక సాష్టాంగమైనా ఈ పరిస్థితి మారడం కోసం ప్రత్యేకించాలి. అందులో దుఆలు చేయాలి.

ఈ విషయంలో న్యాయంగా వ్యవహరించాలని కోరుకునే నాయకుడు ఏ పాశ్చాత్య దేశంలోనూ లేడు, ఏదైనా చెప్పే ధైర్యం కూడా వారికి లేదు. కావున అహ్మదీలు ఏ దేశ నాయకుడు మంచివాడు మరియు ఎవరు మంచివారు కాదనే చర్చలలో పాల్గొనకూడదు. వారు ఇలా మాట్లాడకూడదు. ముస్లింలు కూడ వారికి వ్యతిరేకముగా చర్చలు జరుపకూడదు. ఎందుకంటే ఇవన్నీ వ్యర్థ చర్చలు.

ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు ఎవరైనా ధైర్యం చేయనంత వరకు, ప్రపంచాన్ని వినాశనం వైపు నడిపించే బాధ్యత వారిదే. అందువల్ల, ప్రార్థనలతో పాటు, మీరు అన్యాయాలను అంతం చేయాలి అనే సందేశాన్ని మీ చుట్టూ వ్యాప్తి చేయడానికి ప్రయత్నించాలి. ఒక అహ్మదీకి ఇతర వ్యక్తులతో సంబంధాలు ఉంటే, వారు ఈ విషయాన్ని వారికి వివరించాలి. దీనినే ధైర్యం అంటారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆజ్ఞలను పాటించే ప్రమాణికం కూడ ఇదే. హమాస్ తమ అమాయక పౌరులను చంపిందని, అందుకే ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు. అయితే, ఈ పగ ఇప్పుడు అన్ని పరిమితులను మించిపోయింది. నమోదైన ఇజ్రాయిలీల సంఖ్యతో పోలిస్తే నాలుగైదు రెట్లు ఎక్కువ పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారు.

ఒకవేళ హమాస్‌ను నిర్మూలించడమే వారి లక్ష్యం అయితే, వారు చెప్పినట్లు, వారు వారితో నేరుగా పోరాడాలి. మహిళలు, పిల్లలు, వృద్ధులను ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?అంతేకాకుండా, వారు పౌరులకు నీరు, ఆహారం మరియు వైద్య సహాయం లేకుండా చేశారు. ఇక్కడే వారి మానవ హక్కుల వాదనలు మరియు ఈ దేశాల యుద్ధ నియమాలు అంతమైపోయినట్లు కనిపిస్తున్నాయి. ఈ విషయాలపై దృష్టిని ఆకర్షించే కొందరు వ్యక్తులు ఉన్నారు. ఉదాహరణకు, ఇటీవల, మాజీ అమెరికా అధ్యక్షుడు, బరాక్ ఒబామా మాట్లాడుతూ, యుద్ధం తప్పక పోరాడవలసి వచ్చినప్పటికీ, అది యుద్ధ నిబంధనలకు అనుగుణంగా పోరాడాలని మరియు పౌరులకు అన్యాయాలను సహించేలా చేయకూడదని అన్నారు.

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కూడా దీనికి సంబంధించి మాట్లాడారు, దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం తన అసంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలలో శాంతి హక్కుదారులు, తమను తాము గొప్ప శాంతి ఛాంపియన్లుగా భావించే వారు సెక్రటరీ జనరల్ ప్రకటనకు మద్దతుగా ఏమీ మాట్లాడడం లేదు. అయితే, వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ, పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది. మరియు నిరంతరం మరింత ప్రమాదకరంగా మారుతుపోతుంది.

పాశ్చాత్య మీడియా ఒక వైపుకు మద్దతు ఇచ్చినట్లుగా చురుకుగా ప్రచారం చేస్తోంది. కాని మరొక వైపు ఉన్నటు వంటి వాస్తవాలను ఒక మూలలో సంక్షిప్తంగా ప్రదర్శిస్తుంది. ఉదాహరణకు, ఇటీవల హమాస్ నుండి విడుదలైన స్త్రీలలో, ఒక మహిళ మాట్లాడుతూ, జైలులో ఉన్న సమయంలో తనతో చాలా బాగా ప్రవర్తించారని చెప్పింది. ఈ నివేదికను ఒక మూలన ప్రచురించారు. మరోవైపు హమాస్‌ల చేతిలో జైలు జీవితం నరకం అని ఇచ్చిన అభిప్రాయాన్ని మొదటి పేజీలో ముఖ్య శీర్షికగా ప్రచురించారు. దానిని నిరంతరం ముఖ్యాంశాలుగా ప్రచురించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పరిస్థితులన్నింటిని ప్రపంచం ముందు ప్రస్తావించి ఆ తరువాత అణచివేతదారులు ఎవరు?, ఎవరు అణచివేతకు గురి అవుతున్నది ఎవరు? ఏ స్థాయి వరకు ఈ యుద్ధ పరిమితి ఉండాలి? ఎక్కడికి చేరుకున్న తరువాత ఈ యుద్ధం అంతం అవుతుంది? అనే విషయాన్ని తెలియజేసినచో అది న్యాయం అనబడుతుంది.

వాస్తవాలు ప్రపంచం ముందుకు రావాలి. అంతేగాని ఒకవైపు స్థితిగతులనే ప్రచారం చేయవద్దు. మొత్తానికి మనం దుఆలపై ఎక్కువ శ్రద్ధను పెట్టాలి. దౌర్జన్యాన్ని అంత మొందించుటకు తమ తమ పరిదిలో తమ వంతుగా ప్రయత్నించాలి. మరియు దుఆలు కూడ చేయాలి.

అణగారిన ముస్లింల కోసం మనం ప్రార్థించాలి మరియు ముస్లిం ప్రభుత్వాలు సమగ్రమైన మరియు శాశ్వతమైన ప్రణాళికను రూపొందించుకొనుటకు దుఆలు కూడ చేయాలి. ముస్లింల కష్టాలు తీరాలంటే మన హృదయాల్లో ఒక ప్రత్యేక బాధ ఉండాలి.

మనం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించువారము. ముస్లింలు కలిగించే ఇబ్బందులను మనము సహిస్తున్నప్పటికీ హుజూర్ (స) మాత్రం వారి కోసం ఈ క్రింది మాటలలో తమ భావాలను ఈ విధముగా వ్యక్తపరిచారు: **"అయే దిల్ తూ నీజ్ ఖాతిర్ ఐనానే నిగా దార్ కాఖర్ కునింద్ దావే హుబ్బే పైయంబరమ్ (స)."**

(ఇజాలే అవ్‌హామ్c, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పేజి 182)

అనగా "ఓ హృదయమా! నీవు వారిని గౌరవించుము. ఎందుకంటే వారు నా ప్రవక్తను ప్రేమిస్తున్నారని చెప్పుకుంటారు. "

ఆcc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి అభిమానం కారణంగా మనం ముసల్మానుల కొరకు చాలా దుఆలు చేయాలి. అల్లాహ్ తాలా మనకు ఇట్టి భాగ్యాన్ని కల్పించుగాకా!. ముసల్మానులకు మరియు ప్రపంచీకులకు వివేకాన్ని ప్రసాదించుగాకా!.

(ఆమీన్).

# జుమా ప్రసంగము

హుజూర్ (అ) ఇలా తెలిపారు. " సంపదను అతిగా ప్రేమించకూడదు. ఈ విషయమునే అల్లాహ్ తాలా **"లన్‌తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ "** లో అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు." అని తెల్పినాడు.

సంపదను ఖర్చు చేయు ఈ విధానమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశాల మేరకు మనలో అలవర్చాలని చూస్తున్నారు. అహ్మదియ్య జమాఅత్‌పై అల్లాహ్ తాలా యొక్క అధికాధిక ఉపకారములున్నాయి. ప్రతి అహ్మదీయుడిపై అతని ఉపకారములున్నాయి. అందుకే అహ్మదీయులు ఈ సత్యాన్ని గ్రహించి, తమ సంపదను ధర్మమార్గములో ఖర్చుచేయుచున్నారు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇప్పుడు నూతన సంవత్సరపు ప్రకటిస్తున్నాను. తహ్‌రీకే జదీద్ యొక్క 89 వ ఆర్థిక సంవత్సరం 31 అక్టోబర్‌కు ముగిసింది. ఇప్పుడు 90వ సంవత్సరంలోకి మనం ప్రవేశిస్తున్నాము.

భారతదేశానికి చెందిన 10 రాష్ట్రాలు ఈ విధముగా గలవు. కెరళా, తామిళనాడు., కర్నాటక, తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిసా, బెంగాల్, ఢిల్లి, మహారాష్ట్ర. వసూలు పరంగా జమాఅత్‌లను చూసినచో కోయంబత్తూరు, ఖాదియాన్, హైదరాబాద్, కాలికట్, ముంజేరీ, మేలాపాలం, బెంగుళూరు, కలకత్తా, కేరళోయి, కేరంగ్.

అల్లాహ్ తాలా త్యాగం చేయువారందరి సంపదలో మరియు సంతానంలో శుభములను కల్గించుగాకా!. వీరు గతంలో కన్న ఎక్కువ త్యాగాలు చేయుదురు గాకా!.

ఫలస్తీనీయులను ఎల్లప్పుడు దుఆలలో గుర్తుంచుకోండి. వారిని మర్చిపోకండి. మహిళలు, పిల్లలు పీడించబడుతున్నారు. అల్లాహ్ తాలా త్వరగా వారి స్వతంత్రమునకు సామాగ్రిని ఏర్పాటు చేయుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 నవంబర్ 2023 ( 03 నబువ్వత్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టిలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۚ وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ

**అనువాదం:** మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును. **(ఆలే ఇమ్రాన్:93)**

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా " మీరు అల్లాహ్ తాలా ప్రీతిని ఆకాంక్షిస్తూ మీరు అత్యంత ప్రేమగా చూసుకునే వాటిని అల్లాహ్ తాలా మార్గములోనే ఖర్చుచేసినప్పుడే మీరు పుణ్యకార్యముల అత్యున్నతమైన ప్రామాణికాన్ని పొందగలరు" అని తెల్పినాడు. ఈ విషయాన్ని వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. " మోక్షాన్ని లభింపజేయునట్టి నిజమైన పుణ్యఫలమును, మీరు మీకు అతిప్రియమైన సంపద, సామాగ్రిని దేవుని మార్గంలో ఖర్చుచేయనంత వరకు ఏ విధముగాను పొందలేరు"

**(ఫతహ్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్, సంపుటి 3, పేజి 38)**

మరొక చోట హుజూర్ (అ) ఇలా తెలిపారు. " సంపదను అతిగా ప్రేమించకూడదు. ఈ విషయమునే అల్లాహ్ తాలా **"లన్‌తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ "** లో అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు." అని తెల్పినాడు. **(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సంపుటి 2, పేజి 130)**

మరల ఇలా తెలిపారు: నిరుపయోగమైన, అప్రయోజనమైన వస్తువులను ఖర్చుచేసి ఏ మానవుడు కూడ తాను పుణ్యకార్యము తలపెట్టానని ప్రకటించుకోలేడు. పుణ్యమును పొందు ద్వారము చాలా సూక్ష్మముగా ఉన్నది. కావున నిరుపయోగమైన వాటిని దానధర్మాలు చేయడం వలన ఏ వ్యక్తి కూడ ఆ ద్వారములోకి ప్రవేశించలేడు. " ఆ పుణ్యమును అనుగ్రహించు ద్వారములోకి " ఎందుకనగా **"లన్‌తనాలూల్ బిర్ర హత్తా తున్‌ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ (ఆలే ఇమ్రాన్: 93) "** అనునది అసలు ఉద్దేశం. కావున ఎప్పటివరకైతే తమ ప్రీతికరమైన , ప్రియాతిప్రియమైన వాటిని ఖర్చుచేయమో అప్పటి వరకు ప్రియమైన, సన్నిహిత అనే స్థాయిలు లభించవు. ఒకవేళ ఇబ్బందులను ఎదుర్కొవడానికి సిద్ధముగా లేనిచో, నిజమైన పుణ్యమును పొందాలనే ఆకాంక్షలేనిచో, మరి ఎలా విజయాన్ని, సఫలమును పొందగలరు?. " మరల ఇలా తెలిపారు. " అనుచరులు ఉచితముగానే ఈ స్థాయికి చేరుకున్నారా?. అనగా వారు చేరుకున్న స్థాయికి. ప్రాపంచిక బిరుధులు, సత్కారములను పొందడానికి కూడ ఎంతగానో ఖర్చుచేయవలసి ఉంటుంది, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొవలసి ఉంటుంది. అప్పుడు ఏదో ఒక చిన్నపాటి సత్కారము, అది కూడ మనస్సుకు అసంతృప్తిని కల్గించేది లభిస్తుంది. " వారికి వారి మనస్సు తృప్తిని కల్గించే ప్రశంసయే తప్పకుండా లభించదు. అయినా కూడ మానవుడు చాలా కష్ట పడుతుంటాడు. " అలాంటప్పుడు మనశ్శాంతిని, మనస్సుతృప్తిని మరియు దేవుని ప్రీతిని వ్యక్తపర్చునట్టి సంకేతముగా పిలువబడే రజియల్లాహు అన్‌హుం అనే బిరుధు ఉచితముగానే, సులువుగానే లభించినదా? ఆలోచించండి. " అనుచరులకు " వాస్తవం ఏమిటనగా, తాత్కాలిక కష్టనష్టాలను భరించనంత వరకు, చిరకాలపు సు:ఖ సంతోషాలకు మూలమైన అల్లాహ్ ప్రీతి అంత సులువుగా లభించదు. దేవున్ని ఎవరు మోసం చేయలేరు. దేవుని ప్రీతి కొరకు కష్టాలను పట్టించుకోనివారు ఎంతో భాగ్యవంతులు. ఎందుకనగా అట్టి తాత్కాలిక కష్టనష్టాల తరువాతనే విశ్వాసులకు చిరకాలపు సంతోషాలు, శాశ్వితమైన సౌకర్యాలు లభిస్తాయి. "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పేజి 75-76, ప్రచురణ 1984)**

సంపదను ఖర్చు చేయు ఈ విధానమునే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశాల మేరకు మనలో అలవర్చాలని చూస్తున్నారు. అహ్మదియ్య జమాఅత్‌పై అల్లాహ్ తాలా యొక్క అధికాధిక ఉపకారములున్నాయి. ప్రతి అహ్మదీయుడిపై అతని ఉపకారములున్నాయి. అందుకే అహ్మదీయులు ఈ సత్యాన్ని గ్రహించి, తమ సంపదను ధర్మమార్గములో ఖర్చుచేయుచున్నారు. పెద్ద మొత్తములో జమాఅత్ సభ్యులు తమ అవసరాలన్నింటిని ప్రక్కన పెట్టి తమ సంపదను జమాఅత్ అవసరాల కోసం అప్పగిస్తున్నారు. తమ అవసరాలను ప్రక్కన పెట్టి ధార్మిక అవసరాల కోసం తమ సంపదను తమ వంతుగా సమర్పించుకునే ఉదాహారణలు వేలాదిగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక స్థితిగతులు కూడ క్షీణించుటను మనం చూస్తునే ఉన్నాము. ఇంకా క్షీణిస్తూనే ఉన్నాయి. ప్రత్యేకించి అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక పరిస్థితి దిగజారిపోతుంది. అభివృద్ధి చెందిన దేశాలలో కూడ ప్రతీ వస్తువు సులువుగా, సమృద్ధిగా లభించు పరిస్థితులు నేడు లేవు. పైగా యుద్ధ వాతవరణం నెలకొన్నది. యూరప్‌లో రష్యా మరియు యూక్రేయిన్‌ల మధ్య యుద్ధ జరుగుతున్నది. ఆ యుద్ధం యూరప్ ఆర్థిక స్థితిని చాలా వరకు దిగజార్చింది. ఏది ఏమైనప్పటికి అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వనరులపైనే చాలా ప్రభావం ఏర్పడింది. అంతేగాకా ఆయా దేశాల రాజకీయ నాయకుల అవినీతి కూడ పరిస్థితులను ఇంకా దిగజార్చినాయి. అయినా కూడ అహ్మదీయులు తమ ఆర్థిక త్యాగాలలో ముందుకు కొనసాగుతూనే వెళ్ళుచున్నారు.

ఒక ప్రాపంచిక వ్యక్తికి ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం. కాని విశ్వాసం పటిష్టముగా ఉన్నవారికి మాత్రం ఈ త్యాగాలు ఫలితముగా వారిపై అల్లాహ్ తాలా అనుగ్రహాలు కురుస్తాయి అనే విషయం వారికి అర్థమవుతుంది.

నవంబర్ నెలకు చెందిన మొదటి జుమా ప్రసంగంలో సాధారణముగా తహ్రీకే జదీద్ యొక్క నూతన ఆర్థిక సంవత్సరాన్ని ప్రకటించడం జరుగుతుంది. కావున తహ్రీకే జదీద్ చందాలను ఆధారం చేసుకొని కొన్ని విశ్వాస ఘట్టాలను ప్రస్తావించుతాను.

లాహోర్ జిల్లాకు చెందిన సదర్ లజ్నా గారు ఇలా వ్రాసారు: ఒక గ్రామానికి చెందిన మహిళలకు తహ్రీకే జదీద్ ప్రాధాన్యతను గూర్చి తెలియజేయండి అని నన్ను పంపించారు. ఆ గ్రామ మహిళలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు. కావున నేను వారికి ఎలా నచ్చజెప్పగలను? అని భయపడుతూ, సిగ్గుపడుతున్నాను. ఎందుకనగా వారు ముందునుండే వారి స్థోమతను మించి త్యాగాలు చేస్తున్నారు. నన్ను పంపించారు కావున మొత్తానికి నేను వారికి ప్రాధాన్యతను గూర్చి వివరించి చెప్పాను. వారు ఇలా తెలిపారు. ఆ తరువాత ఆ మహిళలు తొందర తొందరగా ముందుకువచ్చి వారు చేస్తున్న ఆర్థిక త్యాగాలను చూసి నేను ఆశ్చర్యపోయాను. మరల ఇలా తెలిపారు. ఇప్పుడు నాకు నిజంగా సిగ్గువేసింది. ఇంత తక్కువ ఆదాయం ఉన్నవారే మన ఆలోచనలకు అందకుండా, ధనవంతుల ఆలోచనలకు అందకుండా ఈ విధముగా తన నగదును, ఆభరణాలను త్యాగాలు చేస్తున్నారు. కొన్ని లక్షల రూపాయాలను చెల్లించారు. అదే విధముగా వకీలుల్ మాల్ అవ్వల్ గారు కూడ తమ నివేధికలో తమ ఆభరణాలను అందించిన మహిళల పేర్లను వ్రాసి పంపారు. ఆ పేర్లు కూడ చాల పేజీలకు చేరుకున్నాయి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాఅల అన్హు గారు తహ్రీకే జదీద్‌ను ప్రకటించినప్పుడు, అవసరాన్ని తెలియజేసినప్పుడు సూచించిన సూచనలలో ఒకటి ఆభరణాలను చేయించుకోకండి లేదా తక్కువగా ఆభరణాలను చేయించుకోండి మిగిలిన ధనమును చందాగా చెల్లించండి అని తెలిపారు.

ఆభరణాలను చేయించుకోకుండా ఉన్నవారి కంటే, తయారు చేయించుకున్న ఆభరణాలను చందాగా చెల్లించడం చాలా పెద్ద త్యాగమని నేను భావిస్తున్నాను. ఎందుకనగా కళ్ళముందు ఉన్నటు వంటి వస్తువును ఇవ్వడం చాలా కష్టం.

మొత్తానికి అహ్మదీయ మహళలే ఆ కాలంలో కూడ అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రకటించినప్పుడు మరియు నేడు కూడ త్యాగాలలో ముందుంటున్నారు. కేవలం ఒక దేశంలోనే కాదు. ఈ పాశ్చాత్యా దేశాలలో కూడ తమ ఆభరణాలను సమర్పించు మహిళలు ఉన్నారు. కొంతమంది తమ ఆభరణాలన్నింటిని చందాలుగా చెల్లించువారున్నారు. ఆ తరువాత మరల చేయించుకున్నా కూడ వారికి మనశ్శాంతి లభించదు. అందుకే మరల ఆ ఆభరణాలను చందాగా చెల్లిస్తుంటారు. ఇందుకు కారణం, చిరకాల ఆనందాలను పొందాలనుకున్నచో అది త్యాగాలు చేయకుండా లభించదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపారు.

ఇకపోతే పేదవారి పరిస్థితి. వారు తమ ఆకలిని చంపుకొని చందాలను చెల్లిస్తుంటారు. అలాంటివారికి అల్లాహ్ తాలా వెంటనే అనుగ్రహిస్తాడు. వారికి వారు చెల్లించిన చందాలకు ఎన్నో రెట్లు ఎక్కువగా, వారే ఆశ్చర్యపోయే విధముగా అనుగ్రహిస్తాడు. ఇలాంటి వారికి చెందిన అనేక విశ్వాసభరిత ఘట్టాలున్నాయి. కాని నేను సంపన్నులకు తెలియజేయునదేమనగా మీరు కూడ వీరిని చూసి నేర్చుకోండి. మీ మీ త్యాగాల ప్రామాణికాలను పెంచండి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు తమ ఒక జుమా ప్రసంగంలో ఇలా తెలిపారు. పేదవారిలో తమ నెలసరి ఆధాయంలో 45% వరకు ఆధాయాన్ని చందాలుగా చెల్లించువారు ఉన్నారు. వారు తమ రోజువారి నిత్యవసర ఖర్చులను ఆధారం చేసుకొని తమ చందాను చెల్లిస్తుంటారు. కాని ధనవంతులు మాత్రం కేవలం ఒకటిన్నర శాతాన్నే చందాగా చెల్లిస్తున్నారు. ప్రస్తుత కాలంలో పేదవారిలో తమ నెలసరి ఆధాయం మొత్తాన్ని 100% చెల్లించువారు ఉన్నారు. ధనవంతులు 1% మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ కోణంలో చూసినచో పేదవారు 100% చెల్లించనా కూడ ధనవంతులు చెల్లించిన మొత్తం నగదుకు చాలా తక్కువగా ఉన్నప్పటికి వారి త్యాగస్ఫూర్తి, ప్రామాణికం మాత్రం అత్యున్నత స్థాయికి చెందినది. **(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 15, పేజి 443)**

ఈ కోణంలో సంపన్నులు కూడ తమ చందాల ప్రామాణికాన్ని పరిశీలించు కోవాలి. అల్లాహ్ తాలా ఎవరికి బాకి పడదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలోని ఇతర సూక్తులలో 700 రెట్లు లేదా అంతకన్న ఎక్కువ రెట్టు తిరిగి చెల్లిస్తాను అని తెల్పుచున్నాడు. కావున మొత్తానికి నేను తెల్పినట్లుగా ఇక్కడ త్యాగస్ఫూర్తి కల్గిన వారి కొన్ని ఉదాహరణలను మీ ముందు ప్రస్తావించుతాను. తద్వారా వారి త్యాగాల ప్రామాణికం మరియు వారి విశ్వాస ఉత్సాహంతో పాటు అల్లాహ్ తాలా కూడ వారిపై వెంటనే అనుగ్రహించిన విషయం కూడ మనకు తెలుస్తుంది.

గనీబసావు ఆఫ్రికా ఖండానికి చెందిన ఒక దేశం. అక్కడి మహ్మూద్ గారు మోటర్ మేకానికల్‌గా పనిచేసుకునేవారు. వారికి మిష్నరి ఇంచార్జ్ గారు తహ్రీకే జదీద్ చందాను గూర్చి వివరించగా వారు తమ జేబులో ఉన్న 10వేల ఫ్రాంక్స్ సీఫాలు ఉండగా వాటిని తీసి చందాగా చెల్లించారు. వారి ఇంట్లోనే కూర్చొని ఉండగా వారి కోడలు వచ్చింది. ఆమే ఇంటి సరుకుల కోసం డబ్బులు అడిగింది. మహ్మూద్ గారు తన వద్ద ఉన్న డబ్బు మొత్తాన్ని చందాగా చెల్లించాలని నిశ్చయించుకున్నందున వారు ఆ మొత్తం నగదును చందాగా చెల్లించారు. కావున కోడలిని వేచి ఉండమని అన్నారు. అందుకు ఆమే వెళ్ళిపోయింది. మహ్మూద్ జర్గా గారు ఇలా తెలిపారు. తన కోడలికి డబ్బులు ఎక్కడి నుండి తెచ్చి ఇవ్వాలి అని ఆలోచిస్తుండగానే, ఆందోళన చెందుతుండగానే ఒక ప్రభుత్వ కార్యాలయం నుండి ఫోన్ వచ్చింది. వెంటనే రమ్మని సమాచారం ఇచ్చారు. వీరు అక్కడికి వెళ్ళగానే వారు ఇలా అన్నారు. కొన్ని రోజుల క్రీతం మీరు మా మోటర్ సైకిల్‌ను రిపేర్ చేశారు. కాని అందుకు మేము అప్పుడు డబ్బులు ఇవ్వలేదు. కావున ఇప్పుడు తీసుకోండి అని ఒక లక్ష తొంబై వేల ఫ్రాంక్ సీఫాకు చెందిన చెక్కును ఇచ్చారు. చెక్‌ను తీసుకొని మహ్మూద్ గారు వెంటనే తమ ఇంటికి వెళ్ళారు. తమ కోడలిని , మిగిలిన కుటుంబ సభ్యులను పిలిచారు. చూడండి! అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయడం వలన ఎంతటి శుభములు కల్గుతున్నాయో చూడండి!. ఎవరి నుండి అయితే డబ్బులు రావని అనుకున్నాయో వారి నుండి డబ్బులను మన అల్లాహ్ ఇప్పించాడు అని తెలిపారు.

ఫజీకి చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు: నాందికి చెందిన మిత్రుని పేరు అశ్ఫాక్. వారు ప్రయాణంలో ఉండగా గత సంవత్సరం నేను తహ్రీకే జదీద్‌ను గూర్చి చేసిన ప్రసంగాన్ని విన్నారు. అందులో నేను వినిపించిన విశ్వాస ఘట్టాలను కూడ శ్రద్ధతో విన్నారు. వారు ఇలా తెలిపారు. ఆ విశ్వాస ఘట్టాలు నాపై చాలా ప్రభావాన్ని చూపాయి. ప్రయాణంలోనే తహ్రీకే జదీద్ సెక్రటరీకి ఫోన్ చేశాను . ఆపై నా తహ్రీకే చందాను రెట్టింపు చేయమని చెప్పాను. ఇతడు వ్యాపారస్థుడు. అతని వ్యాపార లావాదేవీల వార్షిక నివేధిక సిద్ధమైనది. పరిశీలించి చూడగా అతని లాభం రెండింతలు వచ్చింది. అందుకు వారు ఇలా తెలిపారు. ఈ రెండింతల లాభం మా ప్రయత్నం మరియు కృషి వలన రాలేదు అనేది నా ఖచ్చితమైన నమ్మకం. ఇది కేవలం అల్లాహ్ తాలాఅ అనుగ్రహం వలనే మరియు చందాను రెట్టింపు చేయడం వలనే లభించింది.

మాస్కోకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. రస్లాన్‌కికియుయూ గారు ఖర్గజిస్తాన్‌కు చెందినవారు. గత 14 సంవత్సరాల నుండి వీరు మాస్కోలోనే ఉంటున్నారు. గతంలో కూడ మీరు ఆర్థిక త్యాగాల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. గత సంవత్సరం నేను ఆర్థిక త్యాగాల అంశంపై ప్రసంగించుతున్నప్పుడు వీరు ఆ ప్రసంగాన్ని విన్నారు. విన్నందున నాకు ఒక క్రొత్త అనుభూతి కల్గింది. ఆ తరువాత వారు ఇలా తెలిపారు. ఆర్థిక త్యాగాలు చేయువారి పరిదిలోకి నేను కూడ చేరాలని నిశ్చయించుకున్నాను. ఈ క్రమంలో రోజువారిగా వచ్చిన ఆధాయంలో 10% వేరు చేసి చందాగా చెల్లించేవాడిని. కొంత సద్కాలో ఇచ్చేవాడిని. మిగిలిన డబ్బును ఇతర చందాలలో చెల్లించేవాడిని. మరల ఇలా తెలిపారు. ఒక సంవత్సరం నుండి వారు ఇదే విధానాన్ని కోనసాగిస్తున్నారు. ఈ తరుణంలో ముబల్లిఘ్ గారి నియామకం మరొక ప్రాంతంలో జరిగింది. వీరు రష్యాకు చెందినవారు. ఖర్గజిస్తాన్‌కు చెందినవారు. ఆ సమయంలో వారు, అడిగిన మొదటి ప్రశ్నఏమిటనగా, నేను ఏ విధముగానైతే గతంలో చందా చెల్లించానో ఇప్పుడు కూడ అదే విధముగా చందా చెల్లించవచ్చునా? అని. ఈ మార్పును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను అనుసరించు వారిలో ఏర్పర్చినారు. చందాను చెల్లించాలనే ఒక తపన అందరిలో ఉంటుంది.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు. వారి ప్రాంతంలోని ఒక గ్రామంలో ముహమ్మద్ సాని అనే ఒకరు ఉన్నారు. అక్కడే వారు ఉద్యోగం చేసుకుంటున్నారు. వారు పనిచేస్తున్న కంపెనిలో ఆర్థిక మాంధ్యం ఏర్పడింది. అందువలన కంపెని యజమాని కార్మికులందరి జీతాలలో తగ్గింపు ఉంటుంది అని ప్రకటించారు. అందువలన వారికి చాలా బాధ కల్గింది. తహ్రీకే జదీద్ చందా యొక్క చివరి నెల నడుస్తుంది. ముఅల్లిమ్ గారు వారిని సంప్రదించగా వారు తమ కష్టాలను గూర్చి ఏ మాత్రం తెలియనీయకుండా అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని కల్గియుండి తాను చేసిన వాగ్దానాన్ని పూర్తి చేశాడు. వారు ఇలా తెలిపారు. మరుసటి రోజే వారి యజమాని నుండి ఫోన్ వచ్చింది. వారి జీతంలో ఎలాంటి తగ్గింపు చేయడం లేదని చెప్పారు. మొత్తానికి ఇతరుల జీతంలో తగ్గింపు చేశారు. కాని వీరి జీతంలో ఎలాంటి తగ్గింపు చేయలేదు. వారు కూడ ఇదంతయు తహ్రీకే జదీద్ చందా చెల్లించడం వలన సాధ్యమైనది అని తెల్పుతుంటారు.

మలావి అనే మరొక దేశంలో మంగోచి జిల్లాకు చెందిన ఒక మహిళ సభ్యురాలు ఉన్నారు. ఆమే వ్యవసాయం చేసుకుంటుంది. దానిపైనే ఆమే జీవనాధారం. ఆమే తహ్రీకే జదీద్ వాగ్దానంను వ్రాయించారు కాని , చెల్లించలేక పోయారు. సంవత్సరం ముగుస్తున్నందున ఎవరైన చందా చెల్లించవలసి ఉన్నచో త్వరగా చెల్లించండి అని మరొకసారి అందరికి గుర్తుచేయడం జరిగింది. ఆమే ఇలా తెలిపారు. ఆమే పనికోసం చాలా ప్రయత్నించింది. పనులు దొరకడం కోసం దుఆలు కూడ చేసింది. ఎంత ప్రయత్నించినా కూడ ఆమేకు పని దొరకలేదు. ఒకరోజు ఆమే మస్జిద్‌లో అసర్ నమాజ్ చదివి ఇంటికి తిరిగి వెళ్ళిపోయింది. అప్పుడు ఆమేకు ఆమే మనుమడు వారి కరెన్సి ప్రకారం 45వేల కవాచేలను పంపించాడని తెలిసింది. ఆమే ఆనంధానికి అవదులు లేవు. ఆమే వెంటనే ముఅల్లిమ్ గారి వద్దకు వెళ్ళి తమ

వాగ్దానంను చెల్లించారు. తమ వాగ్దానంను చెల్లించు భాగ్యం లభించినందుకు వారు పదే పదే అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నేడు పేదవారు కూడ ఎంతో చింతనతొ చందాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు.

తంజానియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు. షియాంగోకు చెందిన ఒక జమాఅత్ ఉన్నది. అక్కడ మరియం అనే ఒక మహిళ ఉన్నారు. వారు ఇలా తెలిపారు. నాకు ముఅల్లిమ్ గారి నుండి ఫోన్ వచ్చింది. వారు తహ్‌రీకే జదీద్ చందాకు చెందిన బకాయిని చెల్లించగలరని శ్రద్ధ చూపారు. మరల వారు ఇలా తెలిపారు. ఇంటి అవసరాల కోసం నా వద్ద కేవలం 10వేల షిలాంగ్‌లు మాత్రమే ఉన్నాయి. కావున నేను వాటిని చందాగా చెల్లించాను. ఆ తరువాత అల్లాహ్ చేసిన మహత్యమును చూడండి. అదే రోజు అల్లాహ్ తాలా ఒక లక్ష షిలాంగ్‌లను నాకు తిరిగి ఇచ్చాడు. ఇదంతయు చందా శుభముల వలనే ఆ మహిళ కూడ తెలిపారు.

గనిబసావు నుండి ఉస్మాన్ గారు అనబడే ఒక నూతన అహ్మదీయుడు ఉండేవారు. వారి జీవితంలో చాలా రకాలుగా ఆర్థిక ఇబ్బంధులు కొనసాగుతున్నాయి. వారు ఏ వ్యాపారం చేసిన కొనసాగేది కాదు. ఆ ఆందోళనతోనే వారు పడుకునేవారు. మరల ఇలా తెలిపారు. ఒక రాత్రి నేను పడుకున్నప్పుడు ఉస్మాన్ క్రమం తప్పకుండా చందాలను చెల్లించుము అని వినికిడి వినిపించింది. ఉదయం కాగానే నేను మిష్నరీ వద్దకు వెళ్ళాను. నా కలను వినిపించాను. అందుకు ఆ మిష్నరి గారు తహ్‌రీకే జదీద్ మరియు ఇతర చందాలను గూర్చి వివరముగా తెలిపారు. ఉస్మాన్ గారు వెంటనే తహ్‌రీకే జదీద్ చందాను చెల్లించారు. ఆ తరువాత వారు తమ చందా వాగ్దానాల లీస్టును తయారు చేశారు. క్రమం తప్పకుండా చందాలు చెల్లించడం ప్రారంభించారు. అప్పుడు అల్లాహ్ తాలా వారి వ్యాపారంలో శుభములను కల్గించాడు. కుటుంబ సమస్యలన్నియు దూరమైపోయాయి. ఈ శుభములన్నియు తహ్‌రీకే జదీద్ మరియు ఇతర చందాల ఫలితముగానే అని వారికి ఒక ఖచ్చితమైన నమ్మకం కల్గింది. ఇది అల్లాహ్ తాలా యొక్క వ్యవహార శైలి. నూతన అహ్మదీయులకు ఏ విధముగా గుర్తు చేస్తున్నాడో చూడండి. అల్లాహ్ తాలా చందా అవసరం లేదు. కాని అతడు అనుగ్రహించుటకే ఇలా చేస్తున్నాడు.

ఆస్ట్రేలియాకు చెందిన మురబ్బి కామ్రాన్ గారు ఇలా వ్రాసారు. ఒక యువకుడు సుమారు 10 సంవత్సరాల నుండి చందా చెల్లించడం లేదు. నేను అతని ప్రక్కన కూర్చొని అతనికి చందా యొక్క శుభములను గూర్చి తెలియజేశాను. ఆ తరువాత నుండి అతడు తన చందాను చెల్లించడం ప్రారంభించాడు. ఇతర చందాలతో పాటు తహ్‌రీకే జదీద్ మరియు వక్ఫే జదీద్ చందాలను కూడ చెల్లించారు. మరల ఇలా తెలిపారు. కొన్ని రోజుల తరువాత ఆ యువకుడి నుండి ఫోన్ వచ్చింది. అతడు ఇలా తెలిపాడు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన తనకు ప్రమోషన్ వచ్చింది. ఇలా వస్తుందని అతనికి ఏ మాత్రం నమ్మకమే లేకుండెను. మరల ఇలా తెలిపాడు. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క మార్గంలో ఖర్చు చేయడం వలన లభించిన అనుగ్రహమే. 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తూనే వచ్చాను కాని ఇకపై ఎన్నడు నిర్లక్ష్యం చేయను అని కూడ తెలిపాడు.

గేంబియా దేశంలో నయామీనా అనే ఒక గ్రామం ఉన్నది. అక్కడ కూడ ఉస్మాన్ అనే అహ్మదియ్య మిత్రులు ఉన్నారు. తహ్‌రీకే జదీద్ సెక్రటరి వారి గ్రామానికి వెళ్ళి తహ్‌రీకే జదీద్‌ను గూర్చి తెలుపుచూ ఇది కేవలం ఒక ఆర్థిక పరమైన త్యాగమే కాదు. ఈ చందాతో విద్యను నేర్పించు మరియు ప్రచార కార్యక్రమాలను నిర్వహించు పనులు కూడ చేయడం జరుగుతుంది. మీరు తహ్‌రీకే జదీద్ లో సభ్యులు కావున మీరు కేవలం చందాను చెల్లించి మా పని అయిపోయింది అని ఆలోచించకూడదు. చందాను చెల్లించడంతో సరిపోదు. దీనితో పాటు మీరు మీ ధార్మిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి, ప్రచార కార్యక్రమాలలో పాల్గొనాలి అని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఖుద్దామ్ మరియు అన్సారుల్లాహ్‌ల నుండి నేను ప్రతిజ్ఞ చేయించాను. కావున వారు ఆ ప్రతిజ్ఞను కూడ తమ దృష్టియందుంచుకొని ప్రచార కార్యక్రమాలలో పాల్గొనుటకు ముందుకు రావాలి. అంతేగాని చందాలు చెల్లించి మా పని అయిపోయింది అని భావించకూడదు.

తహ్‌రీకే జదీద్ యొక్క ఉద్దేశంలో ప్రచారం కూడ ఉన్నది. అన్నికంటే ముఖ్యమైన లక్ష్యమే ఇది. ఈ లక్ష్యము కోసమే దీనిని ప్రారంభించడం జరిగింది.

మరల ఇలా తెలిపారు. నేను ఆ మాటలతో చాలా ప్రభావితుడిని అయ్యాను. కావున నేను బైఅత్ చేసి జమాఅత్‌లో చేరాలని నిశ్చయించుకున్నాను. అప్పటి వరకు అతడు బైఅత్ చేయలేదు. తహ్‌రీకే జదీద్ ఉద్దేశం తెలిసిన తరువాత అతడు బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాడు. ఆ తరువాత 150 డాలసిలను తహ్‌రీకే జదీద్ చందాగా చెల్లిస్తానని వాగ్దానం చేశాడు. చెల్లించాడు కూడ. మరల ఇలా తెలిపాడు. చందాను చెల్లించిన తరువాత అతడు తనలో ఒక మార్పును అనుభూతి చెందాను. ఇప్పుడు నేను అహ్మదీయులకు, అహ్మదీయేతరులకు ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేస్తున్నాను. ఇప్పుడు క్రమం తప్పకుండా చందాలు కూడ చెల్లిస్తున్నాను.

గేంబియా నుండే మరొక మహిళ ఇలా వ్రాసారు. నేను చెల్లిస్తున్న నాటి నుండి నాలో మరియు నా పిల్లలలో ఒక మార్పును గ్రహిస్తున్నాను. అల్లాహ్ తాలా మా అవసరాలన్నింటిని తీరుస్తున్నాడు. అల్లాహ్ తాలా కొరకు అతని మార్గంలో చేయు ఖర్చులు మరియు త్యాగాలు అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులను చేస్తుంది.

గనికనాకరీ ఆఫ్రికా ఖండానికి చెందిన ఒక దేశం. అక్కడి ప్రాంతీయ మిష్నరీ కుమారా గారు ఇలా తెలిపారు. చందాను వసూలు చేయు క్రమంలో నేను ఒక గ్రామాన్ని సందర్శించాను. ఒక నూతన అహ్మదీయ కుటుంబానికి చెందిన ఇమామ్ సాహెబ్ గారి శ్రీమతిని చందాను చెల్లించమని అడిగాను. వారు తమ వద్ద ఉన్నటు వంటి 5 వేల గనీలను ( అక్కడి రూపాయలను) తీసుకొని ఆకాశం వైపు చేతులు చాపుతూ ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నా వద్ద ఇంతే నగదు ఉన్నది. దీనిని నేను నీ మార్గంలో చెల్లిస్తున్నాను. నీవే దీనిని స్వీకరించుము. ఆ తరువాత ఆ నగదును చెల్లించారు. నూతన అహ్మదీయురాలు. ఆఫ్రికా ఖండంలో సుదూర ప్రాంతంలో ఉంటున్నారు. ప్రాంతీయ మిష్నరీ ఇలా తెలిపారు. నేను ఆ గ్రామాన్ని సభ్యులందరిని కలిసి వచ్చిన తరువాత ఆ 5 వేల గనీలను చందాగా చెల్లించిన మహిళ ఎంతో ఆనందంగా ఇలా తెల్పింది. ఈ రోజు నేను అల్లాహ్ తాలాతో చేసిన వ్యాపారంలో చాలా లాభదాయకంగా ఉన్నది. మరల ఇలా తెలిపారు. మీరు వెళ్ళిపోయినా తరువాత అల్లాహ్ తాలా నా బంధువులో ఒకరి నుండి 80వేల ఫ్రాంక్ గనీలను పంపించాడు. నేను చెల్లించిన చందా కంటే చాలా ఎక్కువ నగదు అది.

గనీ కనాకరీకి చెందిన లోకల్ మిష్నరీ జాలూ గారు ఇలా వ్రాసారు. తహ్‌రీకే జదీద్ వారోత్సవాల కార్యక్రమములో భాగంగా కొంతాయా గ్రామానికి మన ముఅల్లిమ్ గారు చందాను వసూలు చేయడానికి వెళ్ళారు. ఒక నూతన అహ్మదీయుడు షేకూ గారు 30వేల ఫ్రాంక్ గనీలను తహ్‌రీకే జదీద్ చందాగా చెల్లిస్తానని వాగ్దానం చేశాడు. కావున వారిని చందా చెల్లించమని కోరగా, వారు ఇలా అన్నారు. ఈ రోజు మా ఇంట్లో ఇంటి ఖర్చుల కోసం 30వేలు మాత్రమే ఉన్నాయి. కాని నేను వాటిని అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేస్తాను. అల్లాహ్ తాలా ఆ చందాను స్వీకరించుగాకా! అని దుఆ చేశాడు. మరుసటి రోజే షేకూ గారి నుండి ఎంతో ఉత్సాహభరితమైన రీతిలో ఫోన్ వచ్చింది. వారు ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నా చందాను స్వీకరించాడు. నేను చందా చెల్లించిన కొన్ని గంటల వ్యవధిలోనే నా కుమారుడు నా ఇంటి ఖర్చుల కోసం 3 లక్షల ఫ్రాంగ్‌లను పంపించాడు. మరల వారు ఇలా తెలిపారు. ఈ ఘటన తరువాత అల్లాహ్ తాలా నా విశ్వాసాన్ని చాలా పటిష్టం చేశాడు. మన నుండి జమాఅత్ వసూలు చేసే చందాను వారు అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తుంటారు. కావున నేను ఇకపై నుండి ఇలాగే చందాలను చెల్లిస్తుంటాను. అల్లాహ్ తాలా అనుగ్రహించిన దాని వలన వారి చందా సరైన మార్గంలోఖర్చు చేయబడింది, ఇచ్చిన నగదు వృధా కాలేదు అని వారికి మనస్సుతృప్తి కూడ లభించింది.

ఖజకిస్తాన్ నుండి ఒక మిత్రుడు బాయిగా మీతూఫ్ గారు ఉన్నారు. వారు క్రమం తప్పకుండా చందాలను చెల్లించేవారు. ఇలా వ్రాసారు. జూన్ నెలలో నాకు ఉద్యోగ విరమణ లభించింది. నాకు రావలసిన నగదు మొత్తాన్ని యజమాని చెల్లించాడు. ఇప్పుడు నేను పెంచనుపై జీవిస్తున్నాను. ఉద్యోగ విరమణ తరువాత కొన్ని నెలలకు నాకు జబ్బు చేయడం వలన ఖరీదైన మందులను మరియు ఇతర సామాగ్రిని కొనుగోలు చేయవలసి వచ్చింది. కాని ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున చాలా ఆందోళనలో ఉన్నాను. మరుసటి రోజు నేను ఒక వీధిలో నుండి వెళుచుండగా నా క్రెడిట్ కార్డును ఒకసారి పరీక్షించి చూసుకోవాలనే ఆలోచన వచ్చింది. నా క్రెడిట్ కార్డు ఖాళీగా ఉన్న విషయం నాకు తెలుసు. ఆ కార్డులో డబ్బులేదు. అయినా కూడ పరీక్షించాలనే ఆలోచన వచ్చింది. నేను ఆ కార్డును చూడగా నా ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. ఎందుకనగా కార్డులో ఒక లక్ష తొంభై వేల ప్రాంతీయ కరెన్సీ ఉన్నది. నేను ఆశ్చర్యపోయాను . అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు చెల్లించాను. ఏ విషయం చెప్పకుండానే నేను పని చేసిన కంపెని వారు నా అకౌంట్‌లోకి ఈ నగదును పంపించారు. మరల ఇలా తెలిపారు. నేను కంపెని వారికి ఫోన్ చేశాను. కారణం తెలుసుకున్నాను. కంపెనీ యజమాని ఆ నగదును వారి విశ్వాసం మరియు నిజాయితి కారణంగా బహుమానంగా ఇచ్చినట్లు తెలిసింది. ఇవన్నియు తహ్‌రీకే జదీద్ మరియు వక్ఫే జదీద్ చందాలను క్రమం తప్పకుండా చెల్లించిన ప్రతిఫలం.

మలేషియాలో భాక్రా గారు అనే ఒక మిత్రుడు ఉన్నాడు. వారు ఇలా తెలిపారు. నా వ్యక్తి గత అనుభవమేమనగా, 2016-2017 వ సంవత్సరంలో తహ్‌రీకే జదీద్ చందాలో 1 వెయ్యి రంగెట్ల వాగ్దానంను చేశాను. కాని నా ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున నేను ఆ మొత్తాన్ని చందాగా చెల్లించలేక పోయాను. ఆ సమయంలో నిజంగా నేను చాలా కష్టాలలో ఉన్నాను. నా వ్యాపారం కూడ చాలా ప్రభావితమైనది. నేను చాలా ఆందోళనలో ఉన్నాను. చేసిన వాగ్దానంను చెల్లిస్తాను అనే ఒక నమ్మకం ఉండేది. కాని నేను నగదును జమా చేయలేక పోయాను. చేసిన వాగ్దానం ప్రకారం చందా చెల్లించు అవకాశాన్ని కల్పించమని నేను అల్లాహ్ తాలాతో దుఆ చేస్తుండేవాడిని. ఒకవేళ నా సంకల్పం నిజమైనదే అయినచో ఈ జమాఅత్ సత్యమైనదే అయినచో తప్పకుండా అల్లాహ్ తాలా మార్గలను

సులువు చేస్తాడు అని భావించాను. వాగ్దానం చేసిన చందాను చెల్లించు చివరి రోజు కు ముందు రోజు దైవికముగా వ్యాపార విషయంలో డబ్బు వచ్చింది. ఆ డబ్బు కూడ 1 వెయ్యి రంగెట్‌లే. నేను వెనుకా ముందు ఆలోచించకుండా సెక్రటరి గారి ఇంటికి వెళ్ళాను. వారికి ఆ వెయ్యి రంగిట్‌లను చెల్లించాను. ఆ ఘటన తరువాత నుండి నాకు జమాఅత్ పై పూర్తి నమ్మకం ఏర్పడింది. ఒకవేళ మన సంకల్పాలు ఇస్లాం మరియు జమాఅత్ కొరకు స్వచ్ఛమై ఉన్నచో అల్లాహ్ తాలాయే అసాధారణమైన పద్ధతిలో సౌకర్యాలను కల్పిస్తాడు. ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి అహ్మదీయుడికి ఒక్కొక్కరకమైన ఆలోచన ఉంటుంది. వాస్తవానికి మధ్యలో వేలాది మైళ్ళ దూరం ఉన్నది. కాని అల్లాహ్ తాలా ఈ విధముగా వారి విశ్వాసాలను పటిష్టం చేస్తాడు. జమాఅత్ సత్యత వారిపై బహిర్గతం చేస్తాడు. విశ్వాసాన్ని పటిష్ఠ పరుస్తాడు.

జర్మనికి చెందిన ఒక మిత్రుడు ఇలా తెలిపాడు. నేను పనిచేస్తున్న ఫరం యొక్క ఆర్థిక పరిస్థితులు సరిగా లెకుండెను కావున పని సమయం తగ్గింది. ఆధాయం కూడ తగ్గింది. ఒకరోజు తహ్‌రీకే జదీద్ తరుపున సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో విశ్వాస భరిత ఘట్టాలను వినిపించడం జరిగింది. నేను మనస్సులోనే అల్లాహ్ తాలా తో 500 యూరోలను మిక్కిలి చెల్లిస్తాను అని వాగ్దానం చేశాను. ఈ క్రమంలో మరల ఇలా తెలిపారు. ఈ క్రమంలో వారు దుఆ కోసం నాకు కూడ లేఖ వ్రాసారు. స్వయముగా కూడ దుఆలు చేశారు. అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. తహ్‌రీకే జదీద్ మొదటి వాగ్దానం చెల్లించిన తరువాత 600 యూరోలను మరల చెల్లించు భాగ్యము లభించింది. కొన్ని రోజుల తరువాత మరొక ఫరం నుండి ఫోన్ వచ్చింది. ఒకవేళ మీరు మీ మొదటి ఫరంను వదిలి పెట్టి మా ఫరంలో పనిచేసినచో మీ గత జీతం కంటే 1000 యూరోలు అధికముగా చెల్లిస్తామని అన్నారు. నేను బాగా ఆలోచించిన తరువాత ఆ క్రొత్త ఫరంలోనే పని చేయాలని నిశ్చయించుకున్నాను. ఈ నూతన ఫరం యజమాని నాతో ఇలా అన్నాడు. నీవు నీ పాత ఫరంను వదిలి పెట్టి వచ్చావు. కావున మూడు నెలల వరకు నీకు నెలకు 2000 యూరోలను బోనస్‌గా కూడ మూడు సార్లు చెల్లిస్తాను అని అన్నాడు. అంతేగాకా శుక్రవారం, శనివారం, ఆదివారం ఈ మూడు రోజులు సెలువులు ఉంటాయి అని కూడ చెప్పారు. ఈ విధముగా అల్లాహ్ తాలా తహ్‌రీకే జదీద్ చందాను అధికముగా చెల్లించడం వలన తన అనుగ్రహంతో కేవలం నా జీతాన్ని పెంచడమే కాకుండా జుమా నమాజ్ చేసుకోవడానికి వెసలుబాటు కూడ కల్పించాడు.


అయివరి కోస్ట్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. తహ్‌రీకే జదీద్ చందా వసూలు చేయడం కోసం యావోల్లేసో అనే గ్రామానికి వెళ్ళి చందా ప్రాముఖ్యతను గూర్చి వివరించాము. ఈ క్రమంలో ఒక గృహనిర్మాణ కార్మికుడు కలిసాడు. అతని ఆర్థిక పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి. మా అంచనా ప్రకారం అతడు 200 నుండి 300 ల ఫ్రాంక్‌లు చెల్లించినచో అధికమని భావించాము. అతను అక్కడి నుండి తన ఇంటికి వెళ్ళాడు. కేవలం చందా డబ్బులే కాకుండా తోడుగా తన కుమారుడిని కూడ తీసుకవచ్చాడు. నీవు కూడ చందా చెల్లించమని తన కుమారుడికి చెప్పాడు. ఆపై అతడు 2000ల ఫ్రాంక్‌లను చందాగా చెల్లించాడు. వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇది చాలా పెద్ద నగదు. ఆ తరువాత అతని కుమారుడు కూడ 500ల ఫ్రాంక్‌లను చందాగా చెల్లించాడు. ఇది సంపద మీద ఉన్నటు వంటి ప్రేమను అల్లాహ్ తాలా ధర్మము కొరకు త్యాగం చేయడం అంటే.

ఆఫ్రికా ఖండానికి చెందిన మరొక దేశం సెనిగాల్‌కు చెందిన ఘటన ఇది. ముఅల్లిమ్ గారు ఇలా తెలిపారు. ముహమ్మద్ అంజాయే గారు ఒక పేదవ్యక్తి. కాని స్వచ్ఛమైన అహ్మదీయుడు. వారి భార్య అనారోగ్యముతో ఉన్నది. డాక్టర్లు వ్రాసి ఇచ్చే మందులకు ఖర్చు 15000ల ఫ్రాంక్ సీఫాలు అవుతుంది. నిజానికి అంత డబ్బు వారి వద్ద లేకుండెను. వారు తన మిత్రుని వద్ద అప్పు తీసుకోవడానికి వెళ్ళాడు. అతని నుండి అప్పు తీసుకవచ్చాడు. ఆ సమయంలో నమాజ్ సమయమైనది. నమాజ్ కోసం మిషన్ హౌజ్‌కు వచ్చారు. తన భార్య అనారోగ్యంను గూర్చి ముఅల్లిమ్ గారితో ప్రస్తావించారు. ఇంకా అనారోగ్యం గూర్చి పూర్తిగా తెలియజేయక ముందే ముఅల్లిమ్ గారు తమ మాటను వినిపించారు. తహ్‌రీకే జదీద్ వారోత్సవాలను గూర్చి ప్రస్తావించారు. ఆపై దేవుని మార్గంలో ఖర్చు చేయండి, అల్లాహ్ తాలా సౌకర్యాలను కల్పిస్తాడు అని తెలిపారు. మొత్తానికి వారు తమ ఇబ్బందులను గూర్చి తెలియజేశారు. రెండు మూడు రోజుల తరువాత చెల్లిస్తానని తెలిపారు. ప్రస్తుతం ఇబ్బందులలో ఉన్నాను అని తెలిపారు. ఆ సమయంలో భార్యకు మందులు కొనాలని అప్పు తీసుకున్నాడు. కావున మందులను కొనుగోలు చేయడానికి వెళ్ళాడు. మొత్తానికి వారు మిషన్ హౌజ్ నుండి వెళ్ళిపోయారు. కొన్ని నిమిషాలు తరువాత మరల తిరిగి వచ్చారు. మిషన్ హౌజ్ నుండి వెళ్ళుతున్నప్పుడు ముఅల్లిమ్ గారు తహ్‌రీకే జదీద్ గూర్చి ప్రస్తావించారు. కాని నేను అందులో చందా చెల్లించకుండా వెళ్ళాను. అందుకు నా మనస్సు చాలా బాధించింది. కావున మీరుముందుగా ఈ 5000ల ఫ్రాంక్ సీఫాలను తహ్‌రీకే జదీద్ చందాగా స్వీకరించండి, నేను ముఖ్యమైన మందులను కొనుగోలు చేస్తాను అని అన్నారు. ఆ తరువాత వారు రసీద్ తీసుకొని అక్కడి నుండి వెళ్ళిపోయారు. మిషన్ హౌజ్ నుండి బయలుదేరి ఇంకా మెడికల్ షాపుకు చేరుకోక ముందే మరల ఫోన్ చేసి ఇలా తెలిపారు. ఒక వ్యక్తి నేను ఒక మంచాన్ని చేయించుకోవాలని అనుకుంటున్నాను. ప్రస్తుతం నేను మీకు 50,000 ఫ్రాంక్ సీఫాలను టెలిఫోన్ ద్వారా క్రెడిట్ బ్యాంక్ నుండి మీ అకౌంట్‌లోకి పంపిస్తున్నాను. మీ భార్య ఆరోగ్యం కుదుట పడిన తరువాత నాకు మంచం చేసి పెట్టండి, మిగిలిన నగదును ఇచ్చి తీసుకవెళుతాను అని తెలిపాడు. మరల ఇలా తెలిపారు. ఆ వ్యక్తి మెడికల్ షాపుకు వెళ్ళకుండా మరల మిషన్ హౌజ్‌కు తిరిగి వచ్చి ముఅల్లిమ్ గారికి మరల వివరంగా తెలియజేసి, చందా శుభముల వలనే అల్లాహ్ తాలా నా అవసరాలకు కావలసిన దాని కంటే ఎక్కువ నగదును ఏర్పాటు చేశాడు, అనుగ్రహించాడు అని తెలిపాడు.

సెనిగాల్ నుండి మరల ముఅల్లిమ్ గారు ఇలా తెలిపారు. వాగాన్ గారు ఒక స్వచ్ఛమైన అహ్మదీయులు. తహ్‌రీకే జదీద్‌లో 10వేల ఫ్రాంక్ సీఫాల వాగ్దానం చేశారు. కావున సంవత్సరం ముగుస్తున్నందున వారికి మిగులు చందాను గూర్చి గుర్తుచేయడం జరిగింది. అందుకు వారు ప్రస్తుతం తన వద్ద డబ్బులు లేవు, మీరు చింతించకండి, ఇన్షా అల్లాహ్ నా దుస్తువులను విక్రయించి అయినా వ్యవధిలోపలే చెల్లించుటకు ప్రయత్నిస్తానని తెలిపాడు. ఇది వారి ఉత్సాహం. ముఅల్లిమ్ గారు మరల ఇలా తెలిపారు. కొన్ని రోజుల తరువాత వారే స్వయముగా మా ఇంటికి వచ్చారు. ఆపై తన తహ్‌రీకే జదీద్ చందాను చెల్లించారు. ఆపై ఇలా అన్నారు. చాలా ఆందోళన చెందాను. కాని ఈ రోజే నా కుమార్తె నా కోసం ఊహించని విధముగా డబ్బులు పంపించింది. కావున నేను ముందుగా చందా చెల్లించాలని వచ్చాను అని తెలిపారు. ఇలాంటి స్వచ్ఛమైన వ్యక్తులు కూడ జమాఅత్‌లో ఉన్నారు. దేని గురించి వారు చింతించరు.

నైజీరియాకు చెందిన అమీర్ గారు ఇలా తెలిపారు. ఒక ముఅల్లిమ్ గారు ఉన్నారు. వారి శ్రీమతి ఇంట్లోనే ఉంటుంది. ఎలాంటి ఆధాయం లేదు. ముఅల్లిమ్ గారే వారి పేరుమీద తహ్‌రీకే జదీద్ చందాను చెల్లిస్తుంటారు. ఈ విషయం వారి శ్రీమతికి తెలిసినప్పుడు ఇక ఈ సంవత్సరం నుండి తానే చందాను చెల్లిస్తానని తెలిపారు. ఆపై 8వేల సీఫాలను చందాగా వాగ్దానం వ్రాయించారు. ముఅల్లిమ్ గారు వారితో నీవు ఇంత మొత్తాన్ని ఎలా చెల్లించగలవు అని అడిగారు. అందుకు వారు నాకు నమ్మకం ఉన్నది. అల్లాహ్ తాలా నా త్యాగాన్ని స్వీకరిస్తాడు అని సమాధానం ఇచ్చింది. చివరికి అలాగే జరిగింది. కొన్ని రోజులు గడిచిన తరువాత వారి పొరుగున ఉన్నటు వంటి ఒక మహిళ వారి వద్దకు వచ్చి ఇలా అన్నారు. ఒకవేళ మీకు బట్టలు కుట్టడం వచ్చినచో మీరు నా బట్టలు కుట్టండి అని చెప్పి 3వేల సీఫాలను అడ్వాన్సుగా చెల్లించారు. అందుకు ఆ ముఅల్లిమ్ శ్రీమతి గారు ఆ మొత్తాన్ని వెంటనే తహ్‌రీకే జదీద్ చందాగా చెల్లించారు. ఆ తరువాత నుండి వారి వద్దకు ఎంతగా పని వచ్చేదనగా వారు చాలా సులువుగా తమ వాగ్దానపు చందాను పూర్తిగా చెల్లించారు. ఈ తహ్‌రీక్‌ను ప్రారంభించినప్పుడు మహిళలు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారికి ఈ విధముగా లేఖలు వ్రాసారు. మీరు 5 రూపాయలను, 10 రూపాయలను చందాగా చెల్లించమని సూచించారు. మేము ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించలేము. ఒక్కొక్క రూపాయి, రెండు రెండు రూపాయలను చెల్లిస్తాము. నెల నెల చెల్లించుటకు మాకు అనుమతిని ఇవ్వండి. వారు ఆ కాలంలో చూపించిన ఉత్సాహం నేటికి కూడ కొనసాగుతుంది. అది కూడ కొన్ని వేల మైళ్ళ దూరంలో ఉన్న వారిలో కొనసాగుతుంది. వర్తమాన ఖలీఫాగారి పిలుపును ప్రత్యక్షముగా వింటారు కాని వారికి అర్థం కాదు. కొందరికి ఉర్దూ అంటే తెలియదు. కాని స్వచ్ఛతలో ఉన్నత స్థాయిలో ఉన్నారు.

సెనిగాల్ నుండి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు: తంబాకోండా అనే ఒక గ్రామము ఉన్నది. ఆ గ్రామంలో సయాద్ గారి వద్ద ఆవులు, మేకలతో కూడిన ఒక మంద ఉన్నది. వారు స్వయముగా ఫోన్ చేసి తహ్‌రీకే జదీద్ అంటే ఏమిటి? అని అడిగారు. అహ్మదీయులు తహ్‌రీకే జదీద్ చందాను చెల్లించాలి అని వారు ఇతరులతో విన్నారు. కావున ముఅల్లిమ్ గారు తహ్‌రీకే జదీద్ చందాను గూర్చి


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

వివరముగా తెలియజేశారు. ఆపై ప్రస్తుతం తహ్‌రీకే జదీద్ వారోత్సవాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అప్పుడు సయీద్ గారు ఇలా తెలిపారు. వారి తండ్రి చాలా ధనవంతుడు. కాని జకాత్ మరియు అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయు విషయంలో చాలా పిసినారి. కాని మౌల్వీల కోసం ఖర్చులు చేసేవాడు. వారి తండి మరణించిన తరువాత చాలా జంతువులు వారి భాగంలో వచ్చాయి. కాని వారికి కూడ దైవమార్గంలో ఖర్చు చేసే స్థోమత లోపించింది. ముఅల్లిమ్ గారు వారికి జకాత్ మరియు ఇతర చందాలను గూర్చి వివరించారు. అందుకు వారు ఒక ఆవును మరియు రెండు గొర్రెలను చందాగా చెల్లించారు. అందులో ఒక గొర్రె ప్రత్యేకించి తహ్‌రీకే జదీద్ కోసం అని తెలిపారు. ఆ తరువాత 7 రోజులకు వారికి ఒక కల వచ్చింది. పశువులలో ఒక విచిత్రమైన జబ్బు వ్యాపించబోతున్నది. అందువలన పశువుల శరీరంలో నుండి నీరు కారిపోయి అవి చనిపోతున్నాయి. అతనికి కూడ ఒక పెద్ద పశువుల మంద ఉన్నది కావున వారు ఆ కలలోనే ఆందోళనకు గురైనారు. వారి పశువులు కూడ ఉన్నాయి. కావున వారు ఆ కలలోనే దుఆ చేశారు. ఓ అల్లాహ్! నా పశువులను నీవే కాపాడుము. అప్పుడు తహ్‌రీకే జదీద్ వలన నీ పశువులు కాపాడబడుతాయి అని ఆ కలలోనే ఒక పెద్ద శబ్దం వినిపించింది. ఆ సమయంలో వారు ఒక కాగితాన్ని చూశారు. అందులో మొదటి వరుసలో బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం అని వ్రాసి ఉన్నది. ఆపై అతని పేరు కూడ ఉన్నది. ఆ తరువాత అతనికి మేలుకువ వచ్చింది. ముఅల్లిమ్ గారికి ఫోన్ చేసి కలను గూర్చి చెప్పారు. అప్పుడు ముఅల్లిమ్ గారు మీకు ఇచ్చిన రసీద్‌లోని మొదటి వరుసను చదవండి. అక్కడ బిస్మిల్లా హిర్రమ్మా నిర్రహీం అని ఉంటుంది. ఆ తరువాత మీ పేరు ఉంటుంది, ఆ తరువాత తహ్‌రీకే జదీద్ చందా వ్రాసి ఉంటుంది అని తెలిపారు. అంతకు మించి వారు చదువలేరు. మొత్తానికి వారు ఇలా తెలిపారు. నేను కలలో ఆ రసీద్‌ను చూసినందున ఆ తరువాత నిజంగా పరిశీలించిన చూసినందున నా విశ్వాసం బలపడుతూ పోయింది. చిత్రవిచిత్రమైన విధానాలలో అల్లాహ్ తాలా మార్గదర్శకాలు చేస్తుంటాడు.

షియాంగా, తాంజానియాకు చెందిన ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. జమాఅత్‌కు చెందిన ఒక నూతన అహ్మదీయ వ్యక్తి రమజాన్ గారు తహ్‌రీకే జదీద్ కోసం ఒక మంచి ప్రామాణికంగా చందాను వ్రాయించారు. వారి జీవనాధారము వ్యవసాయమే. వర్షాలు సరిగ్గా కురువక పోవడం వలన చాలా మంది రైతుల పంటలు దిగుబడిని ఇవ్వలేదు. రమజాన్ గారు ఇలా తెలిపారు. నేను మాత్రం తహ్‌రీకే జదీద్ వాగ్దానంను ఎలా చెల్లించాలి అని చింతించేవాడిని. మరల వారు ఇలా తెలిపారు. నేను ఇలాగే ఆలోచిస్తున్న సమయంలో నా మిత్రుని నుండి ఒకరోజు ఫోన్ వచ్చింది. నిజానికి చాలా కాలం నుండి మా ఇద్దరి మధ్య అంతగా సంప్రదింపులు లేవు. అతను ఫోన్ చేసి నేను నీకు కొంత నగదును పంపిస్తున్నాను. డబ్బులు పంపిస్తున్నాను. వాటితో మీరు మీ ఇంటి ఖర్చులు తీర్చుకోండి అని అన్నారు. ఆ వ్యక్తికి ఆ నగదు అందగానే వారు నేరుగా సెక్రటరి వద్దకు వెళ్ళి తన వాగ్దానంను మించి చందాను చెల్లించారు. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలాయే నాకు ఈ విధముగా సహాయాన్ని అందించాడు. తద్వార నేను నా చందాను చెల్లించాను.

ఇది అక్కడి ప్రజలు త్యాగాల ప్రామాణికాలు. అది కూడ నూతన అహ్మదీయుల విశ్వాసం. ఒకవైపు జమాఅత్ వ్యతిరేకులు జమాఅత్‌ను అంతం చేస్తామని బల ప్రయోగాలు చేస్తున్నారు. మరోవైపు అల్లాహ్ తాలా నూతన అహ్మదీయుల మనస్సులలో జమాఅత్ కోసం త్యాగం చేయాలనే స్ఫూర్తిని ఎలా కల్గిస్తున్నాడో, ఎలా అనుగ్రహిస్తున్నాడో చూడండి!.

అల్లాహ్ తాలా వెలిగించిన ఈ దీపం, ఆ వ్యతిరేకుల నోటి ఊదులతో ఆరిపోతుందా?. వారు ఎంతటి ప్రయత్నం చేసినా వారి భాగ్యంలో అపజయం, అవరోధములే ఉంటాయి. జమాఅత్ ప్రపంచంలోని నలువైపుల త్యాగాల స్ఫూర్తిని సుస్థిర పర్చుతూ అభివృద్ధి పథంలో దూసుకపోతుంది.

తహ్‌రీకే జదీద్‌ను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రారంభించారు. అందుకు కారణం కూడ వ్యతిరేకులు నలువైపుల నుండి జమాఅత్‌ను అంతం చేయాలని చూడడం, అంతేగాకా ప్రభుత్వ అధికారులు కూడ ఆయా వ్యతిరేకులకు తెరవెనుక నుండి సహాయం అందించేవారు.

తహ్‌రీకే జదీద్ ఉద్దేశమే ప్రచారం చేసి జమాఅత్‌ను అభివృద్ధి చేయడం. ప్రపంచపు అన్ని దేశాలలో అహ్మదియ్యా జమాఅత్ ద్వారా ఇస్లాం యొక్క పతాకమును ఎగరవేయడం. కావున ఈ అహ్మదియ్యా జమాఅత్ ద్వారా ఇస్లాం ఒడిలో చేరిన ఈ నూతన అహ్మదీయులు విశ్వాసం పరంగా, నమ్మకం పరంగా మరియు త్యాగాల పరంగా ఉదాహరణలను నెలకొల్పుటకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు.

విశ్వాస ఘట్టాలు అసంఖ్యాముగా ఉన్నాయి. కాని వాటి అన్నింటిని ఇక్కడ ప్రస్తావించలేము. తహ్‌రీకే జదీద్‌ను గూర్చి మరికొంత వివరముగా, చారిత్రాత్మక ఆధారంగా ప్రస్తావించుతాను. నేను ముందుగా తెల్పినట్లుగా జమాఅత్‌కు వ్యతిరేకముగా నలువైపుల నుండి అల్లరులు, అలజడలను సృష్టించసాగారు. ప్రత్యేకించి ఎహ్‌రార్ తెగకు చెందిన ప్రజలు అల్లరులు సృష్టించుటకు పూర్తి ప్రణాళికలను రచించుకున్నారు. అహ్మదియ్యత్‌ను నామరూపాలు లేకుండా చేయడం, ఖాదియాన్ ఆనావళ్ళను చెరిపివేయడం, ఖాదియాన్ పూర్తిగా కనుమరుగు చేయడం వంటి వాటిని తమ నినాదంగా ఎంచుకున్నారు. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మిజార్ (సమాధి)ను మరియు పవిత్ర స్థలాలను అవమాన పర్చాలని కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు. ఆంగ్లేయ ప్రభుత్వం కొనసాగుతున్నా కూడ ప్రభుత్వ అధికారులు కూడ ఈ వ్యతిరేకులకు సహకరిస్తున్నట్లుగా కనిపించేది. అధికారులు ఈ అల్లరులను అడుకోవడానికి బదులుగా ప్రోత్సహించేవారు. ఆయా పరిస్థితులలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు జమాఅత్ సభ్యుల ముందు ఒక కార్యాచరణను ప్రకటించారు. ఇందుకై ఆర్థిక త్యాగాలు చేయమని సూచించారు. ఇది 1934వ సం॥ నాటి విషయం. నవంబర్ నెలలో వారు (రజి ) కొన్ని జుమా ప్రసంగాలను చేశారు. వాటిలో కొంత మేరకు ఉద్దేశాలను, లక్ష్యాలను గూర్చి తొలివలుకుగా ఈ కార్యాచరణను ఎందుకు ప్రారంభిస్తున్నారో తెలియజేశారు. ప్రారంభంలో కొద్దిగానే తెలియపరిచారు. ఇంకా పూర్తిగా తెలియజేయలేదు. అప్పటికే స్వచ్ఛతగల సభ్యులు హుజూర్ (రజి) గారికి అన్ని రకాల త్యాగాలకు తాము సిద్ధముగా ఉన్నామని లేఖలు వ్రాయడం మెదలు పెట్టారు. అందుకు హుజూర్ (రజి) సంతోషాన్ని వ్యక్త పరిచారు. మరల ఇలా తెలిపారు. నేను ఈ వివరణలను ఎందుకు తెల్పుచున్నాను అనగా జమాఅత్ సభ్యులు త్యాగాల కోసం సిద్ధం కావాలి. ఎందుకనగా కొన్ని సార్లు చాలా సుదీర్ఘకాలం వరకు త్యాగాల పరంపరను కొనసాగించవలసి ఉంటుంది. ఇందుకోసం మహిళలు , పిల్లలు కూడ సిద్ధముగా ఉండాలి. ఇది కేవలం పురుషుల పని మాత్రమే కాదు. ఇందులో మహిళలు కూడ తమ వంతు బాధ్యతలను నెరవేర్చవలసి ఉంటుంది. ఆ సమయంలో ఈ కార్యాచరణ ప్రతి అహ్మదీయుడికి తప్పనిసరిగా చేయబడలేదు. అయినా కూడ జమాఅత్ సభ్యులు తమ స్వచ్ఛతను, అభిమానాన్ని అసాధారణమైన రీతిలో చూపించారు.

**(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 15, పుట 411)**

మొత్తానికి 1934లో వారు (రజి) క్రమబద్ధమైన ఒక ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆపై ఇలా తెలిపారు. మనం శత్రువుల దుష్టకార్య కలాపాలకు సమాధానం వారి వలే అల్లరులతో కాకుండా ఇస్లాం ప్రచారంతో ఇవ్వాలి. ఎందుకనగా మనం పూర్తి స్థాయిలో ప్రచార హక్కును నెరవేర్చక పోవడం వలనే శత్రవులకు ఇందుకు అవకాశం లభించింది. ఈ విషయంలో ఎంతో బాధ్యతగా మనం ఆలోచించి ఒక ప్రణాళికను రూపొందించి ఆచరించవలసింది. కాని అలా జరుగలేదు. అహ్మదియ్య సందేశాన్ని ప్రపంచ నలుమూలల వైపు అందించుటకు మనం చేయవలసిన ప్రయత్నాలను మనం సరిగ్గా చేయలేదు. ఏ విధముగా ప్రచార హక్కులను చెల్లించవలెనో ఆ విధముగా మనం ప్రచార హక్కులను చెల్లించలేదు. హుజూర్ (రజి) ఆ కాలంలో జమాఅత్ సభ్యులకు ఒక కార్యాచరణను ఏర్పాటు చేసి, దాని ఆధారముగా తమను తాము సంస్కరించుకుంటూ, త్యాగాల ప్రామాణికాన్ని ఉన్నత స్థాయికి చేర్చుకోవాలని ప్రత్యేక శ్రద్ధను కల్పించారు. అదే విధముగా 3 సంవత్సరాల కాలంలో 27,000 రూపాయల ఆర్థిక సహాయంను అందించాలని కోరారు. కాని స్వచ్ఛత, స్వాభిమానంతో నిండియున్న జమాఅత్ సభ్యులు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వర్తమాన ఖలీఫా గారి పిలుపుకు స్పందిస్తూ ఒకే సంవత్సరంలో ఒక లక్ష రూపాయాలను అందించే భాగ్యాన్ని పొందారు. ఆ కాలంలో జమాఅత్ సభ్యుల ఆర్థిక స్థితిగతులను చూసినచో దీనిని చాలా పెద్ద ఆర్థిక త్యాగముగా చెప్పుకోవచ్చును. కొన్ని అణాలను చందాలుగా చెల్లించేవారు. అలాంటిది వారు ఆ సమయంలో తమ మరియు తమ పిల్లల ఆకలి దప్పికల కోరికలను చంపుకొని జమాఅత్ కోసం ఆర్థిక త్యాగపు స్ఫూర్తిని నిలబెట్టినారు. ఆ త్యాగాలను అల్లాహ్ తాలా ఎంతగా స్వీకరించాడు అనగా ప్రపంచంలో ప్రచారం కోసం అసాధారణమైన మార్గాలు తెరుచుకున్నాయి. పైగా ఆ త్యాగాల స్ఫూర్తి కేవలం ఆ కాలం వరకే పరిమితం కాకుండా నేను మీ ముందు ప్రస్తావించిన విశ్వాస ఘట్టాల మాదిరిగానే నేటికి ఆ పరంపర కొనసాగుతూనే ఉన్నది. మొత్తానికి వారు ఆర్థిక పరమైన త్యాగాలనే చేయకుండా జమఅత్ కొరకు తమ జీవితాలను అంకితం చేశారు. సుదూర ప్రాంతాలకు ప్రచారం కోసం వెళ్ళారు. కొందరు ఖైదీ చేయబడ్డారు, మరికొందరు బంధించబడ్డారు. మొత్తానికి అన్నింటిని భరించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రారంభములో ఈ ఆర్థిక కార్యాచరణను 10 సంవత్సరాల కోసం పెంచారు. మూడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు పెంచారు. ఆ పది సంవత్సరాలు పూర్తి అయిన తరువాత ఉత్తమ ఫలితాలు వెలువడినందున, ఇంకా ఆర్థిక పరమైన సేవలు అందించాలనే తపన వ్యక్తపర్చిన వారి కోరిక మేరకు మరల ఆ వ్యవధిని పొడిగించారు. అలా ఆ ఆర్థిక కార్యాచరణ ఒక చిరకాల కార్యాచరణ ప్రణాళికగా మారిపోయింది. **(ఖుత్బాతే మహ్‌మూద్ (రజి) సంపుటి 25, పేజి 699-700) ( ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 18, పేజి 591)**

నేడు మనం చూస్తున్న అల్లాహ్ తాలా యొక్క ఈ సహాయ సహకారాలు కూడ ఆ ప్రారంభ కాలం నాటి జమాఅత్ సభ్యులు చేసిన త్యాగాల ఫలితమే. వాటిని అల్లాహ్ తాలా స్వీకరించాడు. నేడు కూడ నూతన అహ్మదీయులలో కొందరికి కలల ద్వారా ఈ కార్యాచరణలో ఆర్థిక సహాయాన్ని అందించాలని తెల్పుచున్నాడు. ఉదాహరణగా నేను ఇంతకు ముందే ఆయా ఘట్టాలను మీ ముందు వినిపించాను.

ఆ ప్రారంభ కాలంలో త్యాగాలు చేసిన వారి వారసులు నేడు తమ పూర్వీకులు చేసిన త్యాగాలను దృష్టియందుంచుకొని స్వయముగా తాము కూడ త్యాగాలు చేస్తూ తమ పిల్లలు, వారసులు కూడ ఈ త్యాగాలను ఇక ముందు కూడ కొనసాగించేలా ప్రయత్నించాలి. అదే విధముగా అల్లాహ్ తాలా తమపై అనుగ్రహించిన అనుగ్రహాలకు కృతజ్ఞతగా ఎక్కువ త్యాగ స్ఫూర్తిని నెలకొలపాలి.

మొత్తానికి ఈ తహ్రీకే జదీద్ రికార్డుల ప్రకారం ప్రారంభ సభ్యుల సంఖ్య 5000గా నమోదు చేయబడింది. వీరు మొదటి విడత తహ్రీకే జదీద్ త్యాగమూర్తులు. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మ గారు వారి పిల్లలకు, వారసులకు వారి త్యాగాలను చిరస్మరణీయముగా కొనసాగించమని, ప్రళయ దినము వరకు ఆ మహాత్ముల పేరున చందాలను చెల్లించాలని ప్రత్యేకమైన పిలుపు నిచ్చారు.

**(ఖుత్బాతే తాహిర్, సంపుటి 4, పేజి 865)**

ఆ తరువాత నేను కూడ 5వ విడతను ప్రారంభించినప్పుడు ఆ అంశం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాను. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రథమ త్యాగ మూర్తుల చందాల పరంపర మొత్తం పునరుద్ధరించుకున్నది. మొదటి 10 సంవత్సరాల కాలం పూర్తి గావించబడిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి రెండవ విడత ప్రకటన చేశారు. ఆ విడతలో తరువాత తరాల వారు పాల్గొన్నారు. వారి కాల పరిమితిని 19 సంవత్సరాలుగా ప్రకటించారు. ఆపై ఈ 19 సంవత్సరాల వ్యవధి పూర్తి గావించిన తరువాత మరొక విడత ప్రారంభమవుతుందని మరల తెల్పినారు. అలా ప్రతి 19 సంవత్సరాలకు ఒక్కొక్క విడత చొప్పున ప్రారంభమవును.

**(ఖుత్బాతే మహ్మూద్ రజి సంపుటి 25, పేజి 731-732)**

ఆ ప్రకారంగా 3వ విడతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు ప్రారంభించారు. ఈ విడత 19 సంవత్సరాల తరువాత 1964లో ప్రారంభం కావలసి యుండెను. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఆ సమయంలో అనారోగ్యంతో ఉండడం వలన మూడవ విడతను ప్రకటించలేక పోయారు. అందుకే 3వ విడతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు ప్రకటిస్తూ ఇలా తెలిపారు. ఈ విడతను నేను ప్రారంభిస్తున్నా కూడ ఇది హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికే ఆపాదించబడును. ఇందుకు అల్లాహ్ తాలా నాకు పుణ్యమును అనుగ్రహించును. ఈ ప్రకటన1966లో జరిగింది. కాని హుజూర్ రహ్మగారు 1965 నవంబర్ నుండి ఈ విడత లెక్కించబడును అని తెలిపారు. **(ఖుత్బాతే నాసిర్ సంపుటి 1, పేజి 228)**

మరల1985లో 4వ విడత కార్యక్రమాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహ రాబేహ్ రహ్మ గారు ప్రారంభించారు. **(ఖుత్బాతే తాహిర్ సంపుటి 4, పేజి 870)**

ఆ తరువాత 19 సంవత్సరాల వ్యవధిని కొనసాగిస్తూ అనగా 4వ విడత కార్యక్రమం కూడ 19 సంవత్సరాల వరకు కొనసాగింది. 2004లో ఈ 19 సంవత్సరాల కాలం పూర్తి అయినందున నేను మరల 5వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించాను. ఈ రోజు ఆ 19 సంవత్సరాలు పూర్తి అయినందున ఈ రోజు 6వ విడత కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నాను. ఇకపై ఈ విడతలో పాల్గొనే నూతన అహ్మదీయులు మరియు ఈ కాలంలో జన్మించే బాలబాలికలు లేదా గతంలో ఏ విడతలో పాల్గొనని వారందరు పాల్గొన్నచో ఈ 6వ విడత కార్యక్రమంలో పరిగణించ బడుతారు.

కావున జమాఅత్ పదవి దారులు తమ తమ ప్రాంతాలలో ఈ కార్యక్రమం ప్రకారముగా ఆచరణలు కొనసాగించవలెను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు నూతనంగా మరొక విడతను ప్రకటిస్తున్న సమయంలో ఇలా తెలిపారు. దీని తరువాత అనగా రెండవ విడత కార్యక్రమము తరువాత తహ్రీకే జదీద్‌కు చెందిన 3వ, 4వ, 5వ, విడతల కార్యక్రమాలు కూడ నిర్వహించబడుతాయి. మనం ధర్మం కోసం త్యాగాలు చేస్తూనే పోతుంటాము. ఏ రోజునైతే మనం ధర్మం కోసం మన ప్రయత్నాలను, కృషిని వదిలివేస్తామో, ఏ రోజున మనలో జన్మించిన కొంత మంది 1వ విడత, మూడవ విడత, 4వ విడత, 5వ విడత, 6వ విడత కార్యక్రమాలు గడిచిపోయాయి, ఇప్పుడు 9వ విడత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇంకా మనం ఎన్ని రోజులు ఇలా త్యాగాలు చేసుకుంటూ వెళ్దాము, ఎక్కడో ఒక చోట ఈ త్యాగాల కార్యక్రమాలకు ముగింపు ఉండాలి కదా అని పలికుతారో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు. ఆ రోజు వారు ఇక మా ఆధ్యాత్మికత చల్లబడిపోయిందని, మా విశ్వాసాలు బలహీనమైపోయాయని అంగీకరించిన వారు అవుతారు. తహ్రీకే జదీద్ యొక్క ఈ కాలపు అపరిమితమైన కాలమని నేను విశ్వసించుతున్నాను. ఏ విధముగానైతే ఆకాశపు నక్షత్రాలు లెక్కించలేనన్ని ఉన్నాయో అదే విధముగా తహ్రీకే జదీద్ విడతల కార్యక్రమాలు లెక్కించలేనివి ఉంటాయి. అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం అలైహిముస్సలాంతో నీ సంతానం లెక్కించలేనంతగా అభివృద్ధి చెందును అని తెలిపాడు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం సంతానం ధర్మము కొరకు చాలా గొప్ప గొప్ప పనులు చేసింది. తహ్రీకే జదీద్ పరిస్థితి కూడ ఇదే. తహ్రీకే జదీద్ కాలం మానవులపై ఆధారపడి లేదు. ధర్మం కోసం త్యాగాలు చేయు సామాగ్రిని సమకూర్చుటకు ఉన్నది. అందుకే దీని కాలమును లెక్కించలేరు. ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను పటిష్టం చేయుటకు ఇదొక అద్భుతమైన, మహత్తరమైన పునాది.

(ఖుత్బాతే మహ్మూద్, రజి సంపుటి 27, పుట 65)

కావున ఈ ఆలోచనలతో ప్రతి అహ్మదీయుడు తన త్యాగాల ప్రామాణికాలను దృష్టి యందుంచుకోవాలి. అల్లాహ్ తాలా ఇలా త్యాగాలు చేయువారికి ఏ విధముగా అనుగ్రహిస్తాడు అనే విశ్వాస భరిత సంఘటనలను ఇప్పుడే నేను ప్రస్తావించాను.

ఇది దైవ ఆకాంక్ష మేరకు ప్రారంభించబడినది అనుటకు అల్లాహ్ తాలా సహాయ సహకారాలే గొప్ప సాక్ష్యం.

అదే విధముగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి తహ్రీకే జదీద్‌ను గూర్చి ప్రస్తావించు క్రమంలో దీనిని వసియ్యత్‌తో జోడిస్తూ ఇలా తెలిపారు. తహ్రీకే జదీద్ యొక్క వ్యవస్థ, కార్యాచరణ నేను నా పదాలలో తెల్పుచున్నాను. ఇది వసియ్యత్ కోసం తొలిమెట్టు వంటిది. అనగా దీని ద్వారా వసియ్యత్ వ్యవస్థ కూడ పటిష్టమవుతుంది. ఆర్థిక త్యాగాలు చేయు అలవాటును నేర్పించుటకు ఇదొక తొలిఅడుగు. ముందుకు నడిపించునది. అనగా కొనసాగునది అని అర్థం. సమాచారం సేకరించి అందించు బృంధం వంటిది. దీని వెనకాల ఒక గొప్ప వ్యవస్థ వస్తుంది, అదే వసియ్యత్ వ్యవస్థ అని ప్రజలకు సమాచారంను అందిస్తు పోతుంది.

(నిజామే నౌ, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 16, పుట 600)

మొత్తానికి వసియ్యత్ వ్యవస్థలో పాల్గొనాలని సూచిస్తూ నేను 2005లో ప్రత్యేక శ్రద్ధను కనబర్చినాను. వసియ్యత్ వ్యవస్థతో పాటు ఖిలాఫత్ వ్యవస్థకు ఎంతో విడదీయరాని అనుబంధం ఉన్నది. వసియ్యత్ వ్యవస్థ ద్వారనే త్యాగాల ప్రామాణికాలు పెరుగుతుంటాయి. త్యాగాలను అలవాటు చేసుకొనుటకు తహ్రీకే జదీద్ వ్యవస్థ ఉన్నది. కావున ఇటువైపు కూడ ప్రత్యేక శ్రద్ధను చూపించాలి. కావున శ్రద్ధను చూపండి.

జమాఅత్ యొక్క సంపన్న వర్గాల ప్రజలకు కూడ ఇటు వైపు శ్రద్ధను కనబర్చు భాగ్యాన్ని కల్పించుగాకా!. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సంపాదించే వారిలో అధికులు ఇటువైపు ఆసక్తి చూపుతున్నారు. కాని ఇంకా కొంత మందిని పాల్గొనే విధముగా చేయడానికి, వారి సౌకర్యాలకు అనుగుణంగా చందా చెల్లించు విధముగా చేయడానికి ఇంకా అవకాశం ఉన్నది. పేదలు నేను ముందే చెప్పినట్లుగా వారు త్యాగాలలో అధిక స్థాయి ప్రామాణికానికి చేరుకుంటున్నారు. కాని సంపన్నులు కూడ ఇటువైపు శ్రద్ధను కనబర్చాలి.

ఇప్పుడు నేను గత సంవత్సరపు సంఖ్యలను మీ ముందు ప్రస్తావించుతాను. తహ్రీకే జదీద్ ఫలమును గూర్చి నేను ముందుగా ప్రస్తావించుతాను. అవి మన ముందు ఉన్నాయి. ప్రారంభములో మనం ఖాదియాన్ నుండి బయటికి వెళ్ళలేక పోయేవారము. లేదా భారతదేశంలోనే కొంత వరకు విస్తరించి ఉండేవారము. ఇప్పుడు ప్రపంచపు 220 దేశాలలో ఉన్నటు వంటి మస్జిద్‌ల సంఖ్య 9300లకు పైబడి ఉన్నాయి.

మిషన్ హౌజ్‌లను చూసినచో 3400లకు పైబడి ఉన్నాయి. ఇంకా డజన్ల కొద్ది మస్జిద్‌లను నిర్మిస్తున్నారు. మిషన్ హౌజ్‌లను నిర్మిస్తున్నారు. ముబల్లిఘీన్ మరియు ముఅల్లిమీన్‌ల సంఖ్య ప్రపంచ వ్యాప్తముగా 5000లకు ఇంచుమించు ఉన్నది. ఈ సంఖ్య కూడ పెరిగిపోతున్నది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఖుర్ఆన్ కరీంను అనువాదించడం జరిగింది. 77 భాషలలో అనువాదించారు. లిటరేచర్ ముద్రిస్తున్నారు. వివిధ భాషలలో కూడ లిటరేచర్‌ను అనువాదిస్తున్నారు. తహ్రీకే జదీద్ ద్వారా అసంఖ్యాకమైన పనులు జరుగుతున్నాయి. తహ్రీకే జదీద్ ద్వారా పనులను ప్రారంభించడం ద్వారా ఆయా పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఇతర చందాల నగదును కూడ ఖర్చు చేయడం జరుగుతుంది. కాని అధిక భాగం మాత్రము తహ్రీకే జదీద్ నుండే ఖర్చు చేయడం జరుగుతుంది.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇప్పుడు నూతన సంవత్సరపు ప్రకటిస్తున్నాను. తహ్రీకే జదీద్ యొక్క 89 వ ఆర్థిక సంవత్సరం 31 అక్టోబర్‌కు ముగిసింది. ఇప్పుడు 90వ సంవత్సరంలోకి మనం ప్రవేశిస్తున్నాము.

ఈ సంవత్సరం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్‌కు 17.20 మిలియన్ ఫౌండ్‌ల త్యాగం చేయు భాగ్యం లభించింది. అల్ హందులిల్లాహ్. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు క్షీణించిపోయినా కూడ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 7లోల 49 వేల ఫౌండ్‌లను అధికముగా సమర్పించారు.

జర్మని జమాఅత్ ఈ సంవత్సరం కూడ ప్రపంచ జమాఅత్‌లన్నింటిలో మొదటి స్థానంలో నిలిచింది. అల్లాహ్ తాలా ఈ గౌరవాన్ని వారికి శుభప్రదము చేయుగాకా!.

ప్రపంచంలో నెలకొన్న ఆర్థిక మాంధ్యం వలన కరెన్సీ విలువలపై చాలా ప్రభావం పడింది. పాకిస్తాన్ పరిస్థితి కూడ ఇలాగే ఉన్నది. కాని అయినా కూడ ప్రతి ఒక్కరు తమ త్యాగపు ప్రామాణికాన్ని ప్రాంతీయ పరంగా పెంచుకుంటూ పోయారు. పాకిస్తాన్‌ను మినహాయించి చూసినచో మొదటి 10 స్థానపు దేశాలు ఈ విధముగా గలవు. నేను ముందుగా తెల్పినట్లుగా జర్మని మొదటి స్థానంలో, అన్నింటి కన్న ముందున్నది. మొదట జర్మనీ, ఇంగ్లాండ్, కెనడా, ఈ దేశం 3వ స్థానానికి వచ్చింది. అమెరికా 4వ స్థానంలో, మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక జమాఅత్ 5వ స్థానంలో, భారత్ 6వ స్థానంలో, ఆస్ట్రేలియా 7వ స్థానంలో, ఇండోనేషియా 8వ స్థానంలో, మిడిల్ ఈస్ట్‌కు చెందిన మరొక జమాఅత్ 9వ స్థానంలో, 10వ స్థానంలో

ఘానాలు గలవు. ఈ దేశపు కరెన్సీ కూడ చాలా పడిపోయింది. అయినా కూడ ఘానా వారు తమ 10వ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

చిన్న దేశాలలో ఎక్కువగా కృషి చేసిన దేశాలు ఈ విధముగా గలవు. ఆయిర్లాండ్, మారిషేస్, హాలెండ్, మలేషియా, సింగాపూర్, న్యూజిలాండ్, ఖజకిస్తాన్, జార్జియా మొ॥నవి.

ఆఫ్రికా ఖండపు దేశాలలో ప్రత్యేకముగా నిలిచిన దేశాలను చూసినచో ఘానా, మారిషేస్, నైజీరియా, బుకీనాఫాసూ, తంజానీయా, గేంబియా, యూగొండా, లైబీరియా, సేరలేవన్, బెనీన్ లు ఉన్నాయి.

పాల్గొన్నవారి సభ్యుల సంఖ్య మొత్తం 16లక్షల37వేలపైబడి గలదు. ఇందులో ఎక్కువగా కృషి చేసిన దేశాలు ఈ విధముగా గలవు. గనికనాకరి, జమీకా, ఖర్గజిస్తాన్, జేమ్బియా, నేపాల్, ఘానా, కెన్యా, తంజానియా, కోంగో కొన్షాసా, కోంగో బ్రజావెల్, నైజీరియా, సేనిగాల్, ఆయివరికోస్ట్, మిడిల్ ఈస్ట్‌కు చెందిన ఒక దేశం.

జర్మనికి చెందిన మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. రోడర్ మార్కు, రోడ్‌గావ్, కీల్, ఓస్నాబర్గ్, పిన్నే బర్గ్, నౌఇస్, నిడ్డా, కోలోన్, మహ్ది ఆబాద్, ఫ్లోర్స్ హాయిమ్.

అమారత్ పరంగా చూసినచో హెమ్‌బర్గ్, ఫ్రాంక్‌ఫార్ట్, గ్రోస్ గేరావ్, వేజ్‌బాన్, డిసెన్ బాఖ్, రేడ్‌స్టేడెట్, రజ్‌లజ్ హాయిమ్, మోర్‌ఫ్లోడన్, వాల్ డ్రాఫ్, డ్రమ్‌స్టాడెట్, మన్‌హాయిమ్.

ఇంగ్లాండ్‌కు చెందిన మొదటి 5 ప్రాంతాలు ఇలా గలవు. బైతుల్ ఫుతూహ్, ఇస్లామాబాద్, మిడ్‌లాన్డ్స్, మస్జిద్ ఫజల్, బైతుల్ అహ్సాన్.

ఇంగ్లాండ్‌కు చెందిన పెద్ద జమాఅత్‌ల పరంగా చూసినచో హార్న్‌హామ్, వేస్ట్రోక్ పార్క్, సౌత్‌చీమ్, ఇస్లామాబాద్, వస్సలా, ఏయిష్, జిలింగమ్, ఆల్డర్‌షాట్ సౌత్, యూల్, బ్రెడ్ ఫోర్డ్ నార్త్.

చిన్న జమాఅత్‌ల పరంగా చూసినచో స్పేన్ వెల్లి, స్వాన్‌సీ, నార్త్ హెమ్‌టోన్, నార్త్‌వెలెస్, న్యూపోర్ట్.

కెనడాకు చెందిన అమారత్‌లను చూసినచో వాన్ మొదటి స్థానంలో గలు. కాల్‌గ్రే, పీస్ విలేజ్, వెన్‌కోర్, మిసస్ సాగా, ట్యూరంటో.

కెనడాలోని చిన్న జమాఅత్‌లను చూసినచో హామీల్టన్ మౌంటెన్, అట్టావా ఈస్ట్, బ్రాడ్ ఫోర్డ్ ఈస్ట్, హమీల్టన్ వెస్ట్, మోంట్రియాల్ వెస్ట్ వినిపెగ్, రెజాయినా, లాయిడ్ మినిష్టర్, అబ్బోట్స్‌ఫోర్డ్.

అమెరికాకు చెందిన జమాఅత్‌లను చూసినచో మేరిలాండ్, నార్త్ వర్జీనియా, లాస్ ఎంజీల్, సేట్టల్, షికాగో, సిలికాన్ వేల్లి, డెట్రాయిట్, హౌస్టన్, ఓష్‌కోష్, నార్త్ జర్సి, సౌత్ వర్జీనియా, సెంట్రల్ జెర్సీ, డిలీస్.

పాకిస్తాన్‌లో వసూలు పరంగా చూసినచో మొదటి స్థానంలో లాహౌర్, రెండవ స్థానంలో రబ్వా, మూడవ స్థానంలో కరాచీ.

జిల్లాల పరంగా చూసినచో ఫైసలాబాద్ మొదటి స్థానంలో, గుజ్రాన్ వాలా, గుజరాత్, ఉమర్ కోట్, హైదరాబాద్, మీర్‌పూర్ ఖాస్, లోద్రా, బహాల్‌పూర్, కోట్లీ కశ్మీర్, జీహలమ్.

వసూలు పరంగా పాకిస్తాన్ నగరాల జమాఅత్‌ల అమారత్ పరంగా చూసినచో అమారత్ టౌన్‌షిప్ లాహౌర్, అమారత్ అల్లామా ఎక్బాల్ టౌన్ లాహౌర్, అమారత్ దారుజ్జికర్ లాహౌర్, అమారత్ అజీజ్ ఆబాద్ కరాచీ, అమారత్ ముఘల్ పూరా లాహౌర్, ముల్తాన్, అమారత్ బైతుల్ ఫజల్ ఫైసలాబాద్, గోజ్రాన్‌వాలా, కోయిటా, పేషావర్.

చిన్న చిన్న జమాఅత్ పరంగా చూసినచో ఖోఖర్ ఘర్బి, చూండా, కోట్ షరీఫా బాద్, బషీరాబాద్ సింద్, ఖారియాc , హయాత్ ఆబాద్, పండిభాగో, దారుల్ ఫజల్ కన్రీ, నవాజ్ ఆబాద్ ఫారమ్, ఖైర్‌పూర్.

భారతదేశానికి చెందిన 10 రాష్ట్రాలు ఈ విధముగా గలవు. కెరళా, తామిళనాడు., కర్నాటక, తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిసా, బెంగాల్, దిల్లి, మహారాష్ట్ర.

వసూలు పరంగా జమాఅత్‌లను చూసినచో కోయంబత్తూరు, ఖాదియాన్, హైదరాబాద్, కాలికట్, ముంజేరీ, మేలాపాలం, బెంగుళూరు, కలకత్తా, కేరళోయి, కేరంగ్.

ఆస్ట్రేలియాకు చెందిన మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా ఉన్నాయి. మెల్బర్న్ లాంగ్ వార్రిన్, మెల్బర్న్ బేర్విక్, మర్సడన్ పార్క్ పెన్‌రీత్, పర్త్, ఎడ్‌లాండ్ వెస్ట్, కాస్టల్ హిల్, బ్రిజెన్ బన్ లాగన్ ఈస్ట్, పేరామాటా, మెల్బర్న్ క్లైయిడ్.

అల్లాహ్ తాలా త్యాగం చేయువారందరి సంపదలో మరియు సంతానంలో శుభములను కల్గించుగాకా!. వీరు గతంలో కన్న ఎక్కువ త్యాగాలు చేయుదురు గాకా!.

ఫలస్తీనీయులను ఎల్లప్పుడు దుఆలలో గుర్తుంచుకోండి. వారిని మర్చిపోకండి. మహిళలు, పిల్లలు పీడించబడుతున్నారు. అల్లాహ్ తాలా త్వరగా వారి స్వతంత్రమునకు సామాగ్రిని ఏర్పాటు చేయుగాకా!.

సమాప్తం.

ఓ అధికారులారా! ఓ అధినేతలారా! ఓ ధనికులారా! అల్లాహ్‌కు భయపడువారు, అతని సర్వ మార్గముల యందు నిజాయితిగ వ్యవహరించువారు మీలో కొందరే ఉన్నారు. మీలో అనేకులు ప్రాపంచిక అధికారముల కోసం, ప్రపంచ భోగభాగ్యాల కోసం ఎదురుచూస్తున్నారు. వాటి సాధనకై జీవిస్తున్నారు గాని, మరణంను ఏ మాత్రం గుర్తుంచుకోవడం లేదు. నమాజ్‌లు చేయకుండా, అల్లాహ్‌తో సంబంధము లేకుండా వ్యవహరించు ప్రతి శ్రీమంతుడిపై అతని సేవకుల, పరిచారకుల పాపభారము మోపబడును. మద్యపానము సేవించు ప్రతి సంపన్నుడి మెడకు అతనితో కలసి మద్యం సేవించు అనుచరుల పాపభారము మోపబడును. ఓ బుద్ధిమంతులారా! ఈ ప్రపంచము శాశ్వత స్థానము కాదు. మీరు నిలకడగా ఉంటూ, అన్ని రకాల అపసవ్య వ్యవహారములను వదిలి వేయుము. అన్ని రకాల మత్తు పదార్థములను వదిలి వేయుము. మద్యపానం, నల్లమందు, మత్తుమందు, గంజాయి, కల్లు మొదలైనవన్ని మానవున్ని నాశనం చేయును. అవి మెదడును చెరపి, చివరికి అంత మొందించును. కనుక మీరు వాటి నుండి దూరముండ గలరు. ప్రతి సంవత్సరము మత్తుకు బానిసలై మీ వంటి వారు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోవడంను చూస్తూ కూడ మీరు ఆ పదార్థాలను ఎందుకు ఉపయోగిస్తున్నారో నాకు అర్థమవడం లేదు. ప్రళయ దినపు శిక్షలు అధికము. నిష్పాపరులుగా మారుము. మీ ఆయుష్షు పెరుగవలెను. ఇందుకు అల్లాహ్ నుండి శుభములను పొందుము. అవసరాన్ని మించి విచ్చలవిడిగా జీవించడం కూడ శాపగ్రస్త జీవితమే అనబడుతుంది. హద్దులు మీరిన చెడు లక్షణాలతో, విచక్షణ రహితముగా జీవించడం కూడ శాపగ్రస్త జీవితమే అనబడుతుంది. ఒక యాచకుడిని అంతకంటే హీనుడిని ప్రశ్నించినట్లే ధనవంతులను కూడ దేవుని హక్కులు, అతని దాసుల హక్కుల విషయంలో ప్రశ్నించడం జరుగుతుంది. తాత్కాలిక జీవితమును నమ్మి అల్లాహ్‌కు పూర్తిగా దూరమైన వారెంతో దురదృష్టవంతులు. అల్లాహ్ నిషేదించిన వాటిని కూడ అవి నిషేదితాలు గాక అనుమతించబడిన వాటి వలే ఎంతో నిర్భయముగా తన కొరకు బాహాటముగా ఉపయోగించుకొనును. పైగా ఆగ్రహంతో ఒకరిని దూషించడం, మరొకరిని గాయపర్చడం, ఒకరిని హత్య చేయు వంటి వాటికి కూడ సిద్ధ పడును. కామోద్రేకములతో అతి నీచాతినీచముగా ప్రవర్తించెదరు. అయినా కూడ మృతి చెందు వరకు స్వచ్ఛమైన ఆనందమును పొందలేరు. ఓ మిత్రులారా! మీరు కొన్ని రోజుల కొరకే ఈ ప్రపంచానికి వచ్చారు. వాటిలో చాలా రోజులు గడిచిపోయాయి కూడ. కావున మీ దేవునికి ఆగ్రహాన్ని కల్గించకుము. మీచేత నిర్మించబడిన మీ మానవ ప్రభుత్వానికి మీపై కోపం వచ్చినచో అది మిమ్ములను నాశనము చేయవచ్చును. అలాంటప్పుడు మరి మీరు అల్లాహ్ ఆగ్రహం నుండి ఎలా తప్పించుకోగలవు? అని ఆలోచించరా!. ఒకవేళ మీరు అల్లాహ్ దృష్టిలో నిష్పాపరులైనచో మిమ్ములను ఎవ్వరు నాశనం చేయలేరు. స్వయముగా అతడే మిమ్ములను కాపాడును. మీ ప్రాణములు తీయాలని ఎదురు చూసే శత్రువులు కూడ మిమ్ము లోబర్చుకోలేరు. అలా కానిచో మీ ప్రాణాలను కాపాడువాడు మరెవ్వరు ఉండరు. అదే జరిగినచో మీరు శత్రువులకు భయపడుచు, కష్టనష్టాలలో చిక్కుకొని నిరాశజనకంగా జీవించవలసి వస్తుంది. అంతేగాకా మీ జీవితపు చివరి రోజులను కూడ ఎంతో చిరాకు పరాకుగా జీవించవలసి వస్తుంది. అల్లాహ్ సాన్నిహిత్యంను అవలంభించిన వారికే అల్లాహ్ అభయమును ఇచ్చును. కావున అల్లాహ్ వైపు పరుగెత్తుము. అతని పట్ల గల వైరుధ్య ధోరణిని వీడుము. అతని హక్కులను చెల్లించు విషయంలో అశ్రద్ధ చూపించకుము. అతని దాసులకు నోటితో గాని, చేతులతో గాని అన్యాయము చేయకుము.కావున దేవుని ఆగ్రహావేశపు శిక్షలకు భయపడుము. ఇదే ముక్తి మార్గము. (మానవజాతిపై బల ప్రయోగం చేయువారు చివరికి బల ప్రయోగంతోనే నాశనమగును. అందుకోసమే అల్లాహ్ తాలా ఫాతిహా అధ్యాయములో యూదులకు మఘ్‌జూబ్ అలైహిం అని నామకరణం చేశాడు. ప్రళయ దినమున ప్రతి దోషి దేవుని ఆగ్రహానికి బలి అవుతాడని, కాని అన్యాయముగా ఈ ప్రపంచములో ఇతరులపై బల ప్రయోగం చేయువారు ఈ ప్రపంచంలోనే దైవాగ్రహానికి బలి అవుతారని పై విషయం సూచిస్తుంది. యూదులు ఈ ప్రపంచంలో దైవాగ్రహానికి గురినైట్లుగా క్రైస్తవులు గురి కాలేదు. అందుకే ఫాతిహా అధ్యాయములో వారికి జ్వాల్లీన్ అని నామకరణం చేయడం జరిగింది. జ్వాల్లీన్ అనే పదానికి రెండు అర్థాలు గలవు. ఒక మార్గభ్రష్టులు కావడం, రెండవది తప్పిపోవడం. నా దృష్టిలో ఇదొక భవిష్యవాణి. ఒక సమయంలో వీరు ఈ అసత్య ధర్మాన్ని వీడి, ఇస్లాంలో మమేకైపోతారు. అలా నెమ్మది నెమ్మదిగా వారి అన్యారాధన సిద్ధాంతాలను, నిరాధారమైన, సిగ్గుమాలిన ఆచారాలను వీడి నిష్పాపరులైన ముస్లిం యోగ్యులుగా పరివర్తనం చెందుతారు. మొత్తానికి ఫాతిహా అధ్యాయపు చివరలో ఉన్నటు వంటి జ్వాల్లీన్ పదానికి ఉన్నటు వంటి రెండవ అర్థం ప్రకారం అనగా ఒక వస్తువు మరొక వస్తువులో కలిసిపోవడంను చూసినచో రాబోవు కాలంలో క్రైస్తవుల ధార్మిక స్థితిని తెలియజేయు భవిష్యవాణి అని అర్థమవుతుంది.)

# ముస్లేహ్ మౌవూద్ (రజి)కు ఫజ్‌లే ఉమర్ అని పేరు ఎందుకు పెట్టారు?.

(హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ రజియల్లాహ్ అన్‌హు గారు)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) గారి ఒక గుర్తింపును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా తెలిపారు. దైవవాణి ద్వారా అతని పేరు ఫజ్‌లే ఉమర్ అని నాకు తెలియజేయడం జరిగింది. అనగా హజ్రత్ ఉమర్ రజి (బిన్ ఖత్తాబ్) లో ఉన్నటు వంటి విశిష్టతలను కల్గియున్నందున అతడు వాటి ద్వారనే గుర్తించబడుతాడు. ఆయా విశిష్టతలలో ఒక విశిష్టత కేవలం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహులో మాత్రమే కనిపిస్తుంది. ప్రపంచంలోని మరే మానవునిలో కూడ అది మనకు కనిపించదు.

(1)

ఏ విధముగానైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి అవతరణ కాలంలో హజ్రత్ ఉమర్ రజి(బిన్ ఖత్తాబ్) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి 2వ ఖలీఫాగా కొనసాగినట్లుగా అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి 2వ అవతరణ కాలంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి కూడ 2వ ఖలీఫాగా కొనసాగుతున్నారు. ఈ విశిష్టత ఎంతటి బలమైనది మరియు తటస్థమైనదనగా హజ్రత్ ఫజ్‌లే ఉమర్ కంటే ముందు మరెవ్వరికి కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి 2వ ఖలీఫాగా కొనసాగు గర్వము దక్కలేదు. రాబోవు కాలంలో కూడ ఈ స్థాయికి చేరుకొను మానవుడు కూడ జన్మించడు. 3వ, 4వ, 5వ, 20వ మొత్తానికి ప్రతి సంఖ్యకు చెందిన ఖలీఫా ఈ జమాఅత్‌లో వచ్చును కాని రాలేనిది 2వ ఖలీఫా మాత్రమే. ఇకపోతే ఘైర్ ముబాయీన్‌లను చూసుకున్నచో వారు ఖిలాఫత్ వ్యవస్థనే విశ్వసించరు. కొందరు తామే ముస్లేహ్ మౌవూద్ అని ప్రకటనలు చేసుకొను వారు కూడ ఉన్నారు. వారందరిలో ఏ ఒక్కరికి కూడ అహ్మదియ్య జమాఅత్ యొక్క ఖిలాఫత్ వ్యవస్థలో మసీహ్ మౌవూద్ గారి 2వ ఖలీఫాగా కొనసాగు అవకాశం లేదు. నిజానికి వారు ఎన్నడు కూడ ఇలాంటి వాగ్దానాలు చేయలేదు. కావున ముస్లేహ్ మౌవూద్ కొరకు ప్రస్తావించబడిన ఈ సంకేతం ఎంతటి బలమైనదనగా ఇందులో ఎలాంటి అనుమానంనకు చోటు లేదు. కేవలం ఒకే ఒక్క మానవుడు తప్ప మరెవరు కూడ ఈ స్థాయిని గూర్చిన ప్రకటన చేయలేదు. ఈ విశిష్ట లక్షణం ద్వారనే ముస్లేహ్ మౌవూద్ ఎవరు? అనేవిషయం తెలుస్తుంది. ఒకవేళ పరిశీలన దృష్టితో చూసినచో ఇందుకు 4 బలమైన సంకేతాలు గలవు. (1) ఆ ముస్లేహ్ మౌవూద్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సంతానం మరియు వారసులలో నుండి ఒకరై ఉండాలి. (2) 9 సంవత్సరాల వ్యవధిలో జన్మించినవాడై ఉండాలి. (3) మొదటి బషీర్ మృతి చెందిన వెంటనే అతను జన్మించి ఉండాలి. (4) మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌కు 2వ ఖలీఫాగా కొనసాగాలి.

(2)

ఈ ప్రత్యేక విశిష్టతయే గాకుండా మరికొన్ని విశిష్టతలు కూడ హజ్రత్ ఉమర్ రజి (బిన్ ఖత్తాబ్) లో ఉన్నాయి. ఆ విశిష్టతలు కూడ హజ్రత్ ఫజ్‌లే ఉమర్‌లో మనకు కనిపిస్తాయి. ఈ క్రమంలో చూసినచో హజ్రత్ ఉమర్ రజి గారి కాలంలో విజయాల పరంపర చాలా అధిక స్థాయిలో విస్తరించింది. ఇస్లాం చాలా అభివృద్ధిని సాధించింది. సంయుక్తా దేశాలలోని అధిక దేశాలకు ఇస్లామీయ సైన్యం మరియు ఇస్లామీయ ముబల్లిఘ్‌లు చేరుకున్నారు. అదే విధముగా హజ్రత్ ఫజ్‌లే ఉమర్ గారి కాలంలో కూడ అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం యొక్క ముబల్లిఘ్‌లు ప్రపంచంలోని అనేక దేశాలకు, భూమండలపు నలుదిక్కులకు మరియు ప్రపంచపు అంచుల వరకు చేరుకున్నారు. అంతేగాకా జమాఅత్‌కు సంబంధించి పుస్తకాలు, సమాచా సంచికలు, వార్తపత్రికల ప్రచురణ పరంపర ఎక్కువగా పరదేశాలలో కూడ ప్రారంభించడం జరిగింది. ఈ క్రమంలో అహ్మదియ్యత్ విజయాలు, ప్రభావాలు, వ్యాప్తి మరియు సంపదలను గూర్చి చర్చించవలసిన అవసరమే లేదు. అన్నింటి కంటే ముఖ్యమైనది హుజూర్ (రజి) గారి విజ్ఞానం ఎంతో మంది ప్రజలను విజ్ఞావంతులను చేసింది. అదే విధముగా హజ్రత్ ఉమర్ రజిను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక కలను చూశారు. దానిని ఇలా వివరించారు. నేను ఒక బావిని చూశాను. దానిపై ఒక బొక్కెన ఉన్నది. అబూబకర్ రజి తన పైబడిన వయస్సు దృష్ట్యా ఒకటి రెండు బొక్కెనల నీటిని మాత్రమే ఆ బావి నుండి తీయగలిగారు. ఆ తరువాత ఆ బొక్కెన పనికిరాకుండా పోయింది. ఆ తరువాత ఉమర్ రజి ఆ బావి నుండి ఎంత నీటిని తీయగలిగారంటే ఆ నీటితో మానవులు దాహాన్ని తీర్చుకున్నారు. మరియు ఒంటెలు తమ దాహాన్ని తీర్చుకోగలిగాయి.కావున హజ్రత్ ఫజ్‌లే ఉమర్ మరియు హజ్రత్ ఉమర్ రజి ల మధ్య ఇది రెండవ పోలిక.

(3)

అదే విధముగా ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నాకు ఒక దైవస్వప్నంలో ఇలా చూపించారు. నేను పాలు త్రాగుచున్నాను. ఎంతగా అనగా నా గోర్ల వరకు కూడ ఆ పాల ప్రభావం చేరుకున్నది. ఆ తరువాత నేను మిగిలిన పాలను ఉమర్ బిన్ ఖత్తాబ్‌కు ఇచ్చాను. దీని అర్థం ఏమిటి? అని అనుచరులు అడిగారు. దాని అర్థం " విజ్ఞానం " అని హుజూర్ (స) సమాధానం ఇచ్చారు. కావున ఏ విధముగానైతే హజ్రత్ ఉమర్ రజి ప్రవక్తుత్వ విజ్ఞానం నుండి పరిజ్ఞానం లభించిందో అదే విధముగా హజ్రత్ ఫజ్‌లే ఉమర్ రజి కు కూడ పరిజ్ఞానం లభించింది. మిత్రువులు, శత్రువులు కూడ ఈ మహత్యంతో ప్రయోజనాన్ని పొందారు. ఇక్కడ వీపులీకరించవలసిన అవసరం లేదు. కేవలం ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మేము 2,3లో ప్రస్తావించినట్లుగా హజ్రత్ ఉమర్ రజికు ఉన్నటువంటి సామర్థ్యములు మరియు పరిజ్ఞానం హజ్రత్ ఫజ్‌లే ఉమర్ లో కూడ ఉన్నాయి. వారి శారీరక శక్తి సామర్థ్యములు మరియు విజ్ఞాన స్థాయిలను సుమారుగా ఖాదియాన్‌లో ఉన్న ప్రతి అహ్మదీయుడికి తెలుసు. ఈ విషయాన్ని సూచిస్తూనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి భవిష్యవాణిలో " ఒక కుమారుడిని నీకు అనుగ్రహించడం జరుగుతుంది. అతడు రెండు రకాల శక్తిసామర్థ్యములను కల్గియుండును. అనగా అతడు ఆధ్యాత్మిక మరియు ప్రాపంచిక విజ్ఞానంతో నిండియుండును" అని పేర్కొనడం జరిగింది.

(4)

హజ్రత్ ఉమర్ రజి గర్వించదగిన స్థాయిలో చెప్పుకునే విషయం ఏమిటనగా, నేను కొన్ని విషయాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలహాలు ఇచ్చేవాడిని. అప్పుడు నేను నా అభిప్రాయాలను విన్నవించుకున్న తరువాత నా అభిప్రాయాలకు అనుకూలంగా ఖుర్ఆన్ సూక్తులు అవతరించేవి. వాటిలో ఒక దానిని ఉదాహరణగా చెప్పదలచినచో ముసుగుకు సంబంధించిన సూక్తి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో హజ్రత్ ఫజ్‌లే ఉమర్ రజి హుజూర్ (అ)కు సలహాలు ఇచ్చేంత పెద్ద వయస్సులో లేకుండిరి. కాని దైవవాణుల అవతరణలో పోలికలు ఉండేవి. ఇందుకు ఉదాహరణగా "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఇన్ని మఅల్ అఫ్‌వాజ ఆతీక బఘ్తతన్ అనే దైవవాణి అవతరించినట్లు హజ్రత్ ఫజ్‌లే ఉమర్ రజి ఒక దైవస్వప్నాన్ని చూశారు." ను చెప్పుకోవచ్చును. కావున తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అడిగి తెలుసుకోగా హుజూర్ (అ) " అవును . ఈ రోజు రాత్రి నిజంగా నాపై ఆ దైవవాణి అవతరించింది." అని తెలిపారు. మొత్తానికి హజ్రత్ ఉమర్ (రజి)లో కల్గిన దైవాఆకాంక్షకు అనుగుణముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించేదో అదే విధముగా హజ్రత్ ఫజ్‌లే ఉమర్ రజి చూసిన దైవస్వప్నం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై దైవవాణి రూపంలో అవతరించేది. ఇది నాలుగవ పోలిక.

(5)

ఐదవ పోలిక ఏమిటనగా, హజ్రత్ ఉమర్ (రజి)కు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఇహలోక జీవితంలోనే స్వర్గజీవితపు శుభవార్తను అందించారు. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ కుమారుడు అయినందున హజ్రత్ ఫజ్‌లే ఉమర్ (రజి)కు కూడ స్వర్గజీవితపు శుభవార్తను అందించారు. ఈ క్రమంలోనే హుజూర్ (అ) ఇలా తెలిపారు. బెహిష్తి మఖ్బరాలో ప్రవేశించుటకు అల్లాహ్ తాలా నాకు మరియు నా కుటుంబసభ్యులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పించాడు. .... ఈ విషయంలో ఆరోపణలు చేయువాడు దాంబికుడు అనబడును. అనగా నా భార్యకు మరియు నా పిల్లలకు అల్లాహ్ తాలాస్వర్గమును ప్రసాదించును. వారికి స్వర్గప్రాప్తి లభిస్తుందనే విషయాన్ని కూడ అల్లాహ్ తాలాయే నాకు అందించాడు. అంతేగాకుండా ప్రత్యేకించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వర్గస్థుడనే శుభవార్తతో పాటు హజ్రత్ ఫజ్‌లే ఉమర్ హుజూర్ (అ) కుమారుడిగా జన్మించడానికి ముందే అల్లాహ్ తాలా తన దైవవాణిలో స్వర్గస్థుడని పేర్కొన్నాడు. ఆ విషయాన్నే ఈ విధముగా తెలిపాడు. "అప్పుడు అతని ఆత్మ బింధువు ఆకాశం వైపు తీసుకోబడును. " అనగా మౌల్వీ మిస్రీ గారు తెల్పినదానికి భిన్నముగా వాగ్దాత ముస్లేహ్ మౌవూద్‌కు మంచియే జరుగును. అతని ఆత్మ ఆకాశం వైపు తీసుకోబడుతుంది.

(ఈ సంధర్భములో ఒక విషయాన్ని కూడ ఇక్కడ ప్రస్తావించడం సబబుగానే అనిపిస్తుంది. పైఘామీలు చేయు దుష్ప్రాచారము ఏమిటనగా, ఇతరులకు ఈ సమాధి గావించబడిన ప్రాంతాలు స్వర్గమయమే అవుతాయి. కాని మసీహ్ మౌవూద్ గారి కుటుంబసభ్యుల కోసం ఈ ప్రాంతం వారి పూర్వికుల సమాధుల ప్రాంతంగానే మిగిలిపోవును. ఎందుకనగా వారి వైపు నుండి ఎలాంటి వసియ్యత్ నగదు జమా చేయబడలేదు.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన సమాధానము ఏమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఈ సమాధుల పరంపరను ప్రారంభించు నాడే తమ ఆస్థిలోని సుమారు 1000 రూపాయాల విలువచేయునట్టి భూమిని చందాగా చెల్లించారు. అనగా వసియ్యత్ పరంపరలో ఇచ్చారు. హుజూర్ (అ)కు స్వయముగా వసియ్యత్ చయవలసిన అవసరమే లేదు. ఎందుకనగా హుజూర్ (అ)ను ఇరువర్గాల వారు స్వర్గస్థులని ఏకాభిప్రాయాన్ని కల్గియున్నారు. కావున హుజూర్ (అ) నిజానికి తమ కుటుంబసభ్యుల తరుపునే 1000 రూపాయల విలువ చేయునట్టి భూమిని చందాగా చెల్లించడం జరిగింది.)

(6)

ఆరవ పోలిక హజ్రత్c ఉమర్ రజి మరియు హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి స్వభావంలో ఉన్నదేమనగా, హజ్రత్ ఉమర్ రజి గారికి ఉన్నటు వంటి ధార్మిక పౌరుషాన్ని, ఉత్సాహాన్ని గూర్చి ఎవరికి తెలియదు. ఇక్కడ హజ్రత్ ఫజ్లే ఉమర్ (రజి)ను గూర్చి దైవవాణిలో కూడ ఇలా గలదు. " అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును." మరియు "దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. "

హజ్రత్ ఉమర్ రజికు ఉన్నట్లుగానే ధార్మిక వ్యవహారంలో పౌరుషం, ఉత్సాహం కల్గియుండడం హజ్రత్ ఫజ్లే ఉమర్ గారి ఒక ప్రత్యేక విశిష్టత అని జమాఅత్ సభ్యులందరికి బాగా తెలుసు.

(7)

హజ్రత్ ఉమర్ (రజి)తో హజ్రత్ ఫజ్లే ఉమర్ రజికు ఉన్నటువంటి ఏడవ పోలిక ఏమిటనగా, వారు (రజి) కూడ మొహదిస్. అనగా వారిపై కూడ దైవవాణులు అవతరిస్తాయి. హుజూర్ (రజి) పక్షంలో అల్లాహ్ తాలాయే స్వయముగా "మేము అతనిలో మా ఆత్మను నింపుతాము" అని పేర్కొన్నాడు. అనగా వాక్కులు.

ఈ క్రమంలోనే హజ్రత్ ఉమర్ రజిను గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. గత సమాజంలలో ముహద్దిస్‌లు కొనసాగినట్లుగానే ఉమర్ (రజి) కూడ ఈ సమాజంలో ఒక ముహద్దిస్ మరియు ముల్‌హిమ్. అనగా (దైవజ్ఞానం వారికి అందించబడుతుంది మరియు దైవవాణులు వారిపై అవతరిస్తాయి.) ఈ కోణంలో చూసినచో ఎన్నో సూక్తుల ఆంతర్య విజ్ఞానం ముందుగా హజ్రత్ ఉమర్ రజి మనస్సులో వెలుగొందేది. ఆ తరువాత ఖుర్‌ఆన్‌లో బలపర్చు లేదా విశ్లేషణసూక్తులుగా అవతరించేవి. వారి (రజి) గారి కొన్ని స్వప్నాలు మరియు దైవిక దృశ్యాలు కూడ ఇందుకు సాక్ష్యము. ఈ కారణం చేతనే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవేళ నా తరువాత వెనువెంటనే ఎవరైన ప్రవక్తగా ప్రకటితం కావలసి వచ్చినచో అట్టి ప్రవక్తగా ఉమర్ ప్రకటితమయ్యేదరు. లేదా ఒకవేళ నేను అవతారుడిగా రానిచో నాకు బదులుగా ఉమర్ అవతారుడిగా వచ్చేవాడు. ఇవన్నియు ప్రవక్తుత్వ తేజస్సు, దైవవాణిని పొందు స్వభావం, దైవసంభాషణల పరంపరను భరించు శక్తిని గర్భి తెలియజేస్తున్నాయి. ఈ విషయాలనే అహ్మదియ్య జమాఅత్ ప్రజలు హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి లో కూడ బాల్యం నుండే గ్రహిస్తూ వస్తున్నారు. ఒకసారి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకవ్యక్తి ఆవును తీసుకొని ప్రయాణం చేస్తున్నాడు. మార్గమధ్యలో అలసిపోవడం వలన ఆవుపై కూర్చున్నాడు. అప్పుడు ఆవు అతనితో "మేము సాగుకు సంబంధించన పనుల కోసం పుట్టించబడ్డాము కాని, సవారి కోసం కాదు" అని అన్నది. (సంభాషణల మధ్యలోనే )వెంటనే అనుచరులు ఇలా విన్నవించుకున్నారు. సుబ్‌హానల్లాహ్! ఆవులు , ఎద్దులు కూడ మాట్లాడుతాయా?. అందుకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం " నేను ఈ విషయాన్ని అంగీకరిస్తున్నాను. అంతేకాదు అబూబకర్ రజి మరియు ఉమర్ రజి లు కూడ ఈ విషయాన్ని అంగీకరిస్తారు. " అని అన్నారు. నిజానికి ఆ సమయంలో ఆ సమావేశంలో వారిద్దరు లేకుండెను. ఈ హదీస్ ద్వారా తెలియునదేమనగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి ఇరువురు దైవస్వప్నాలను తిలకించు వారని అర్థమవుతున్నది. ఎందుకనగా ఈ ఆవుకు సంబంధించిన కథనము మొత్తాము దైవస్వప్నం ఆధారముగానే తెలియజేయడం జరుగుతుంది. ఇందుకు కావలసిన ఆధారమును కూడ ప్రస్తావించడం జరుగుతుంది. వినండి. హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో ఒకసారి శుక్రవారం రోజున జుమా ప్రసంగాన్ని ఇస్తున్నారు. ఆ క్రమంలోనే " యా సారియ అల్ జబల్, యా సారియ అల్ జబల్ " అని అరిచారు. జుమా ప్రసంగం వింటున్న ప్రజలు ఆశ్చర్యపోయారు. జుమా నమాజ్ తరువాత ఈ విషయాన్ని గూర్చి ప్రజలు హజ్రత్ ఉమర్ రజిను అడిగారు. అందుకు హజ్రత్ఉమర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు. యుద్ధమైదానంలో ఇస్లామీయ సైన్యం చాలా కష్టంలో ఉన్నట్లుగా కనిపించింది. దానికి తోడుగా ఆ సైన్యం వారి ప్రక్కన ఉన్నటు వంటి పర్వతంను ఆధారం చేసుకొని యుద్ధం చేసినచో సులువుగా జయించెదరు అన్నట్లుగా నాకు చూపించడం జరిగింది. అందుకే నేను ఆ సైన్యాధికారి అయినా సారియాకు ఆ పర్వతపు అంచుకు వెళ్ళండి అని ఆ పర్వతపు అంచుకు వెళ్ళండి అని తెలిపాను అని అన్నారు. కొంత కాలం తరువాత ఆ సైన్యం మదీనాకు తిరిగి వచ్చింది. వారు ఆ దుర్ఘటనను గూర్చి తెలుపసాగారు. ఒకసారి మేము శత్రువుల పన్నాగంలో చిక్కుకున్నాము. కాని అంతలోనే ఓ సారియా పర్వతపు అంచుకు వెళ్ళండి అని ఒక పిలుపు వినిపించింది. కావున మేము అటువైపు వెళ్ళాము. అలా మేము వినాశనం నుండి రక్షించబడ్డాము. ఇది చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్న దైవస్వప్నదృశ్యం. కావున హజ్రత్ ఉమర్ రజి కూడ దైవస్వప్నంలను చూసేవారనడానికి ఇదే అతి పెద్ద నిదర్శనం. అదే విధముగా అజాన్ పదాలను కూడ హజ్రత్ ఉమర్ రజి మాధ్యమం ద్వారనే ముసల్మానులకు అందినాయి. మొత్తానికి వారు (రజి ) దైవసంభాషణల, దైవవాణుల, దైవస్వప్నాల శక్తిసామర్థ్యములను కల్గియున్నారు కావున ఆవులు, ఎద్దులు, తోడేళ్ళు మాట్లాడుతాయి అనే విషయాన్ని వారు అంగీకరించడం కష్టమేమికాదు. కాని సాధారణ మానవులు అంగీకరించడం కష్టం మరియు వారి విజ్ఞతకు పైబడిన అంశం.

అదే విధముగా మన ఫజ్లే ఉమర్ కూడ బాల్యం నుండే దైవస్వప్నాలను చూసేవారు, దైవవాణులు కూడ వారిపై అవతరించేవి. వారిపై 1914లో అవతరించిన యమ్‌జఖ్‌నహుం అనే దైవ వాణియే నేటి వరకు పెద్ద గుది బండ వలే పైఘామీయులను ముక్కలు ముక్కలుగా, చెల్లాచెదురు చేసి వారిపై చిరకాల నిదర్శనముగా నిలిచిపోయింది. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైననాటి నుండి ఈ జమాఅత్ చాలా ప్రత్యేకతను సంతరించుకున్నది మరియు సభ్యుల పరంగా కూడ పెరిగిపోయింది. ఇది ఏడవ పోలిక.

(8)

హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి మధ్య ఉన్నటు వంటి ఎనమిదవ పోలిక ఏమిటనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇన్నల్లాహ్ వజఅల్ హఖ్ఖి అలా లిసాని ఉమర్ అనగా అల్లాహ్ తాలా సత్యాన్ని ఉమర్ రజి నాలుకకు అనుగ్రహించాడు. మరొకచోట ఒక కథనము ఇలా పేర్కొనబడింది. అల్లాహ్ తాలా ఉమర్ రజి మనస్సు మరియు నాలుకలకు సత్యాన్ని అనుగ్రహించాడు. కావున ఇలాంటి పదాలనే హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి పక్షములో దైవవాణిలో పేర్కొనడం జరిగింది. అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిను గూర్చి మజ్‌హరుల్ హఖ్ఖి వల్ ఆలాఇ అని పేర్కొనడం జరిగింది. పైగా వారి ఆగమనాన్ని జాఅల్ హఖ్ఖు వ జహఖల్ బాతిల్ అని కూడ పేర్కొన్నాడు. ఫమాజ బఅదల్ హఖ్ఖి ఇల్లా జ్జలాల్ ఇది 8వ పోలిక.

(9)

హజ్రత్ ఉమర్ రజి మరియు హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి ఉన్నటు వంటి తొమ్మిదవ పోలిక ధార్మికత. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక దైవస్వప్నంలో ఈ విధముగా చూశారు. కొంత మంది ప్రజలను నా ముందు నిలబెట్టడం జరిగింది. వారందరు చొక్కాలను ధరించిఉన్నారు. కొందరి చొక్కాలు వారి చాతి వరకే ఉన్నాయి. మరికొందరి చొక్కాలు అంతకన్న తక్కువగా ఉన్నాయి. అంతలోనే ఉమర్ ను హుజూర్ (స)కు ఎదురుగా నిలబెట్టడం జరిగింది. ఆ సమయంలో వారి చొక్కా పై నుండి పాదాల క్రింది వరకు ఉన్నది. అంతేగాకా నేలను ఊడ్చుతున్నట్లుగా నేలపై పడి ఉన్నది. వారు ఆ చొక్కాను లాగుతూ వచ్చారు. ఈ కలకు అర్థమేమిటి? అని అనుచరులు హుజూర్ (స) అడిగారు. హుజూర్ (స) దాని అర్థం " ధార్మికత" అని తెలిపారు. ఇక హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి పరిస్థితి కూడ ఇలాగే ఉన్నది. వారికి ఉన్నంత ధార్మిక పరిజ్ఞానం మరియు ఖుర్‌ఆన్ బోధనల వాస్తవికత, అధునాతనమైన అంశాల పరిజ్ఞానం వంటివి అన్ని హజ్రత్ ఫజ్లే ఉమర్‌కు అనుగ్రహించడం జరిగింది. ప్రతి జల్సాలో పాల్గొన్న వారు, ప్రతి సమావేశంలో పాల్గొన్నవారు, ప్రతి జుమా ప్రసంగాన్ని వినేవారు, వారి పుస్తకాలను, విశ్లేషణలను పఠించు ప్రతి వ్యక్తి, నిజానికి వారు ఒక తెల్లపేపర్‌ను నీటిలో వేసినచో అది ఎలా నీటిని పీల్చుకొని తడిచి మొత్తగా మారుతుందో అలాగే వారు రజి కూడ తల నుండి పాదాల వరకు ధార్మికత మరియు దైవవాక్యముల పరిజ్ఞానంతో నిండియున్నారని, వారి నుండి జాలువారే ప్రతి అక్షరం నుండి విశ్వసించవచ్చును. ప్రవక్తుత్వం వంటి వైభవోపేతమైన ధార్మిక సమస్య కూడ హుజూర్ (రజి ) వలనే పరిష్కరించబడి నేడు జమాఅత్‌లో సుస్థిరముగా ఉన్నది. ఇదే మనకు చాలును.

(10)

హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి మధ్య ఉన్నటు వంటి పదవ పోలిక ఏమిటనగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో ఈ విధముగా " ఓ అల్లాహ్! ఇస్లాంకు కీర్తి ప్రతిష్ఠలను అనుగ్రహించుము. మరియు నీవు అబూజహల్‌నైన ఇస్లాంను స్వీకరించునట్లు చేయము లేదా ఉమర్ బిన్ ఖత్తాబ్ నైన ముసల్మానుడిగా మార్చుము" అని దుఆ చేశారు. కావున హజ్రత్ ఉమర్‌ను అల్లాహ్ తాలా ఇస్లాంను స్వీకరించేలా చేశాడు. మరియు వారి వలన ఇస్లాంకు సహాయ సహకారాలను, విజయాలను అందించాడు. వీటిలో కొన్ని చాలా త్వరగా బహిర్గతమైనాయి. మరికొన్ని తరువాత కాలంలో స్వముగా వారి ఖిలాఫత్ సమయంలో బహిర్గతమైనాయి. వారి కాలంలో వర్ణించలేనన్ని, అవదులు లేనన్ని విజయాలు, సహాయ సహకారాలు, గౌరవ మర్యాదలు ఇస్లాంకు దక్కినాయి. పూర్తిగా అదే విధముగా హజ్రత్ ఫజ్లే ఉమర్ కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి 40 రోజుల రాత్రింభవళ్ళ దుఆల ఫలితముగా జన్మించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందుగా తెల్పినట్లుగా నా సంతానం ద్వారా అల్లాహ్ తాలా ఇస్లాంకు సహాయ సహకారాలను అందిస్తానని, అభివృద్ధికి పునాధులను వేస్తానని వాగ్దానం చేశాడు. మనం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి కాలంలో ఆ వాగ్దానం పూర్తికావడాన్ని చూశాము, ఫల్ హందులిల్లాహ్ అలా జాలిక్.

(11)

పైన పేర్కొనబడిన అంశాలే కాకుండా జమాఅత్ వ్యవస్థల స్థాపన మరియు ప్రతి శాఖకు చెందిన ప్రత్యేక విభాగంను, సలహాల సమితి స్థాపన, సూర్యమానం ప్రకారం హిజ్రి క్యాలెండర్ ఏర్పాటు, వివిధ ఉపశాఖల స్థాపనల ద్వారా జమాఅత్ సభ్యులను లెక్కించు ప్రక్రియ ప్రారంభం, కవితల పట్ల ఉత్సాహం, ఉపన్యాసాల సామర్థ్యం, అమీరుల్ మోమినీన్ అనే బిరుదును ఆపాదించడం, రాజకీయ పరమైన సమస్యలను అధిగమించడం, మహిళల హక్కులను కల్పించడం మరియు విద్యాభ్యాసం కోసం పాటుపడడం, ధార్మిక సేవకై వారిలో అంకిత భావాన్ని నింపండం వంటి కార్యక్రమాలను కొనసాగించడం వంటి మరేన్నో కార్యక్రమాలన్నియు హజ్రత్ ఉమర్ రజి వలే నేటి కాలంలో హజ్రత్ ఫజ్లే ఉమర్ రజి గారు నిర్వహించడం చాలా ప్రత్యేకమైన అంశంగా చెప్పుకోవచ్చును.

**(ప్రచురణ అల్ ఫజల్ 20 ఫిబ్రవరి 1944)**

## హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారి వైభవం.

**(హజ్రత్ మౌల్వీ షేర్ అలీ రజియల్లాహు అన్హు)**

ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి స్వీకరించబడిన దుఆకు ఒక గొప్ప వైభవంతమైన నిదర్శనం. హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం గారి దుఆల వలన బహిర్గతమైన హుజూర్ (అ) గారి మరికొన్ని సంకేతాలు కూడ ఉన్నాయి. ఉదా॥ లేఖ్రామ్ సంకేతం, నిస్సందేహముగా ఈ సంకేతము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనం నకు ఒక బలమైన ఆధారము. కాని ముస్లేహ్ మౌవూద్ సంకేత బహిర్గతంనకు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇతర దుఆల ఆమోదిత సంకేతాలకు చాలా పెద్ద వ్యత్యాసం ఉన్నది. ఈ సంకేతం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 40 రోజుల వరకు తమ నగరం నుండి దూరంగా ఉన్నటువంటి మరొక ప్రాంతంలోని ఇంట్లో ఒంటరిగా, ప్రపంచంతో సంబంధాలను వీడి హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆస్థానంలో విలపిస్తూ దుఆలు చేశారు. మరియు దైవ స్మరణలో లీనమైపోయారు. వాటి ఫలితముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఈ కరుణాప్రదమైన సంకేతాన్ని అనుగ్రహించాడు. దుఆలు ఆమోదించబడిన ఫలితముగా బహిర్గతమైన ఇతర సంకేతాలు కూడ నిస్సందేహముగా ఆయాస్థానాల దృష్ట్యా గొప్పవే అయినను ఈ సంకేత పరిణామాలు మాత్రం చాలా విశృత స్థాయిలో వ్యాపించి ఉన్నాయి. వాటిని అంచన వేయడం చాలా కష్టం.

దుఆల ఫలితముగా ఇలాంటి సంకేతాలు ప్రపంచ చరిత్రలోనే మూడు సార్లు బహిర్గతమైనట్లుగా మనకు తెలుస్తుంది. (1) మొదటి సంకేతం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ. ఈ అవతరణ హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారి దుఆల ఫలితముగా జరిగింది. ఈ సంకేతం ఈ క్రింద పేర్కొనబడే సంకేతాలన్నింటిలో అత్యంత వైభవమైనది, ఉన్నత స్థాయికి చెందినది.

(2) రెండవ సంకేతం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ సంకేతం. ఈ సంకేతం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజం కోసం చేసిన దుఆల ఫలితముగా వెలుగులోకి వచ్చింది. ఈ సంకేతం ఇలాంటి ప్రత్యేక సంకేతాలు మరియు స్థాయి దృష్ట్యా రెండవ స్థాయికి చెందనది.

(3) ఈ ప్రపంచంలో ఆమోదించబడిన దుఆల ఫలితముగా బహిర్గతమైన మూడవ వైభవోపేతమైన సంకేతము ముస్లేహ్ మౌవూద్ రజి జనన సంకేతం. ఈ సంకేతం తన స్థాయి పరంగా మూడవ స్థానంలో ఉన్నది. ఈ దుఆ ఫలితముగా జన్మించిన ఆ మహోన్నతుడు ఎంతటి గొప్పవాడో. ఆ గొప్పదనాన్ని 40 రోజుల దుఆల తరువాత హుజూర్ అలైహిస్సలాం పై హోషియార్ పూర్‌లో అవతరించిన ఆ దైవవాణి యొక్క ఈ పదాల ద్వారా మనం అర్థం చేసుకోవచ్చును. ఆ దైవవాణిని ఫిబ్రవరి 20వ తేదినాటి పత్రికా ప్రకటనలో ప్రచురించడం జరిగింది. దేవుని వాక్యములో విపరీతములు ఉండవు. కావున మనం ముస్లేహ్ మౌవూద్ రజి ఘనతను సరైన విధముగా అంచనా వేయదలచినచో మనం ముందుగా ఆ భవిష్యవాణి పదాలను చదవవలసి ఉంటుంది. ఆ మహోన్నతుని విశిష్టతలను, మహత్యములను, లక్ష్యములను ఆ భవిష్యవాణిలో పేర్కొనడం జరిగింది. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత దుఆల ఫలితముగా ఈ ప్రపంచంలో అవతరించిన మహోన్నతుడు ముస్లేహ్ మౌవూద్ యే. వారిని గూర్చిన ప్రస్తావనయే ఈ భవిష్యవాణి పదాలలో గలదు. ఈ భవిష్యవాణిలో పేర్కొనబడిన వ్యక్తి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారే అని సంకేతాలు, ఆధారాలతో నిరూపించడమే కాకుండా అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు కూడ పెద్ద ఎత్తున హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియే ఈ భవిష్యవాణికి అర్హులు అని సాక్ష్యాన్నిస్తున్నాయి. ఎందుకనగా ఈ భవిష్యవాణిలో పేర్కొనబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి పక్షంలోనే ఎంతో స్పష్టముగా పూర్తి గావించబడుతున్నాయి, పూర్తి గావించబడ్డాయి. వాటిని పరిశీలించిన ఏ న్యాయబద్ధుడు కూడ వాటిని ఈ విషయాన్ని తిరస్కరించలేడు. అంతేగాకా ఈ భవిష్యవాణిలో ప్రస్తావించబడిన అంశాలన్నింటిని పూర్తిచేయడం ఏ మానవునికి సాధ్యం కాదు. కేవలం అల్లాహ్ తాలాయే పూర్తి చేయగలడు. కావున అల్లాహ్ తాలాయే ఈ అంశాలన్నింటిని పూర్తి చేసి, భవిష్యవాణిలో పేర్కొనబడిన వ్యక్తి ఈ మహ్మూద్‌యే (నా తల్లిదండ్రులు అంకితం అవుదురు గాకా!) అని ఆకాశం నుండి సాక్ష్యాన్ని ఇచ్చాడు. మొత్తానికి ఒక వ్యక్తి యొక్క సత్యతకు అన్నిటికంటే గొప్ప సాక్ష్యం దేవుని సహాయ సహకారాలు. ఈ సహాయ సహకారాలు ఎంతో స్పష్టముగా హుజూర్ (రజి)కు అందించబడ్డాయి.

హజ్రత్ మహ్మూద్ అయ్యదహుల్లాహ్ తాలాయే ముస్లేహ్ మౌవూద్ అని సాక్ష్యమునిచ్చు మరొక అంశమేమనగా దేవుని వ్యవహార శైలి. దేవుడు తన వాగ్దాతలతో గతంలో వ్యవహరించినట్లుగానే హుజూర్ (రజి)తో కూడ వ్యవహరించాడు. ప్రపంచ సంస్కరణ కోసం దేవుని నుండి అవతరించునట్టి వాగ్దాతల పట్ల దేవుని సాంప్రదాయమేమనగా వారి జాతికి చెందిన ప్రముఖ నాయకులు వారికి వ్యతిరేకముగా నిలబడడం. పైగా వారందరు కలిసి అట్టి వాగ్దాతను అపజేయుడిగా మార్చుటకు తమసాయశక్తుల ప్రయత్నించడం. హజ్రత్ ముసా అలైహిస్సలాం కాలంలో అందరి కంటే గొప్ప వ్యక్తిగా ఫిర్ఔన్ భావించబడేవాడు. కావున అతడే హజ్రత్ మూసా (అ)ను వ్యతిరేకించుటకు ముందు నిలబడ్డాడు. అంతేగాకా అతడు హజ్రత్ మూసా (అ) మరియు వారి జాతి ప్రజలను నాశనం చేయుటకు తన సాయశక్తుల ప్రయత్నించాడు. అదే విధముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలంలో యూద మతస్థుల మతగురువు, ప్రముఖ నాయకుడి పేరు కాయిఫా. అతడు హజ్రత్ ఈసా (అ)ను హింసించుటకు చాలా ప్రయత్నించాడు. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మక్కాకు చెందిన ఖురైషల నాయకుడిగా అబూజహల్ ఉండేవాడు. అతడు కూడ హుజూర్ (స) ను వ్యతిరేకించే బాధ్యతను తన నెత్తిన వేసుకున్నాడు. మరల చూసుకున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలంలో ముసల్మానులకు నాయకత్వంను మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు నజీర్ హుస్సేన్ దెహల్వీలు వ్యతిరేకించు బాధ్యతలను తమ నెత్తిన వేసుకున్నారు. కావున దేవుని దైవవాణిలో వారి పేర్లు ఫిర్ఔన్ మరియు హామాన్ అని పేర్కొనబడ్డాయి. మరల చూసినచో ఏ విధముగానైతే గతంలో ఆయా కాలానికి చెందిన అవతారులకు భిన్నముగా ఆ కాలపు నాయకులు, ప్రముఖ వ్యక్తులు ఎలా నిలబడ్డారో అదే విధముగా ఆం పూర్తిగా అదే విధముగా దేవుని సాంప్రదాయానికి అనుగుణంగా మహ్మూద్ కాలం రావడంతో అహ్మదియ్య జమాఅత్‌కు చెందిన చాలా సుప్రసిద్ధమైన వ్యక్తిహుజూర్ (రజి)కు వ్యతిరేకముగా నిలబడ్డాడు. ఈ విధముగా ఆ వ్యతిరేకుడు కూడ తన వ్యవహారశైలితో " ఇప్పుడు నిలబడు వ్యక్తియే అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు (అలైహిస్సలాతు వస్సలాం) తెల్పిన వాగ్దాత " అని ప్రకటన చేశాడు.

హజ్రత్ ఫజ్‌లే ఉమర్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలాఅ బినస్రిహిల్ అజీజ్ గారి నిజమైన వైభవాన్ని బహిర్గతం చేయు మరొక అంశం ఏమిటనగా, వారు జన్మించిన తరువాతయే అహ్మదియ్య జమాఅత్‌ను స్థాపించడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను గూర్చి సదుద్దేశమును కల్గియున్న ప్రజలు, మరియు హుజూర్ అలైంహిస్సలాతు వస్సలాం గారి రచనలు, భవిష్యవాణులు, సంకేతాలతో ప్రభావితులైనవారు అల్లాహ్ తాలా హుజూర్‌ను మానవ సంస్కరణార్థం పంపించాడని భావించేవారు. అందుకే తమ మీ బైఅత్‌లోకి తీసుకొమ్మని వారు పదే పదే హుజూర్ (అ)ను అభ్యర్థించేవారు. కాని హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రం " బైఅత్ తీసుకొనుము అని ఇంకా నాకు ఆదేశం రాలేదు. దేవుని వైపు నుండి బైఅత్ తీసుకోమ్మనే ఆదేశం రానప్పుడు నేను ఎలా బైఅత్ తీసుకోగలను " అని సమాధానం ఇచ్చేవారు. కాని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జన్మించిన తరువాత దైవవాణి ద్వారా హుజూర్ (అ)కు బైఅత్ తీసుకొమ్మని అల్లాహ్ తాలా నుండి ఆదేశం అందినది. ఈ క్రమంలో ఈ దైవవాణి అవతరించింది. ఇస్‌నిల్ ఫుల్‌క బి అయునినా వవహ్‌యినా . అప్పుడు హుజూర్ (అ) ఒక ప్రకటనలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా జన్మించిన విషయాన్ని ప్రచురించారు. అంతేగాకా బైఅత్ చేయమని ఆహ్వానిస్తూ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు పునాధి వేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని జన్మించనంత వరకు అల్లాహ్ తాలా బైఅత్ పరంపరను దాటవేస్తూ వచ్చాడు. కాని వారు జన్మించిన వెంటనే బైఅత్ తీసుకొమ్మని ఆదేశించాడు. ఫలితముగా అహ్మదియ్య జమాఅత్‌కు పునాధి వేయడం జరిగింది. అలా వారి జననంతో అహ్మదియ్య జమాఅత్ ప్రారంభమైనది. ఇందులో ఒక విషయాన్ని గూర్చి కూడ సూచించడం జరిగింది. అదేమనగా జన్మించిన నూతన బాలుడికి అహ్మదియ్య జమాఅత్‌కు చాలా లోతైన అనుబంధం ఉన్నది. ఎందుకనగా ఇరువురి ప్రవేశం ఒకేసారి జరిగాయి. కావున తెలుసుకోవలసిన విషయమేమనగా, వారి ఉనికితో అహ్మదియ్య జమాఅత్ విడదీయరాని సత్సంబంధం ఉన్నది. కావున ఇరువురిని ఒకరి నుండి మరొకరిని వేరుగా భావించలేము. చివరిలోనేను ఒక విషయాన్ని ఇక్కడ తెలుపదలుచుకున్నాను. మనం అహ్మదీయేతరులతో " మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను స్వీకరించడం ఎంత తప్పనిసరి అనగా వారి (అ) వలనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు పూర్తిగావించబడ్డాయి. పైగా వారి (అ) ఉనికియే హుజూర్ (స) సత్యతకు నిదర్శనం. దీని ద్వారానే మనం ఇస్లాం వ్యతిరేకులకు సత్యనిదర్శనాన్ని చూపిస్తాము. " అని ఏ విధముగా చెబుతుంటామో,

**(23వ పేజిలో చదువుము)**

## సమాధులపై పూలు చల్లడం - హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) గారి ఒక ఆదేశం మరియు ఆ ఆదేశంలోని ఆంతర్యం.

**(హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))**

కొన్ని రోజుల క్రితం నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ రబ్వా వారు అల్ ఫజల్ 12 తేది, ఆగష్టు నెలలో సమాధులపై పూలు వేసే అంశంపై హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్హు గారి ఒక ఫత్వాను ప్రచురించారు. ఇది చాలా ప్రాధ్యానత సంతరించుకున్న ఫత్వా. కాని ఈ ఫత్వాను కేవలం ఒకే ఒక కోణంను దృష్టియందుంచుకొని ఇవ్వడమైనది. ఎందుకనగా ఫత్వా అడిగిన వారు " ఒకే కోణంలో అనగా మృతుని ఆత్మకు సంతృప్తి కల్గించు ఉద్దేశంతో మృతిని సమాధిపై పూలను వేయడం సమంజసమేనా? అని ప్రశ్నించడం జరిగింది. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ అన్హు ఆ పద్ధతిని దురాచారముగా పేర్కొంటూ అసమంజసం మరియు ధర్మశాస్త్రమునకు భిన్నమైన చర్యగా తెలిపారు. కాని ఈ ఫత్వా తరువాత కూడ మరొక కోణం మిగిలి యున్నది. అదేమనగా ఆత్మకు సంతృప్తిని కల్గించుటకు కాకపోయినా, ఆ ప్రాంతాన్ని అలంకరణగా తీర్చి దిద్దడం కోసమైన సమాధులపై పూలు వేయవచ్చునా?. ఈ ప్రశ్నకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నుండి సమాధానం వచ్చింది. ఆ సమాధానంతో ఈ కోణ వాస్తవం కూడ తెలుస్తుంది. వివరాలు ఇలా ఉన్నాయి.

1938లో (సుమారు నేను 38 సంవత్సరాల వయస్సులో ఉన్నాను.) లండన్ నుండి మిర్జా అజీజ్ అహ్మద్ ఎం. ఏ గారి కుమారుడైన అజీజ్ సయీద్ అహ్మద్ గారి శవపేటిక వచ్చింది. ఆ శవపేటికను పిల్లల ఖబ్రస్తాన్‌లో సమాధి చేశారు. ఆ సమయంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా కూడ జనాజతో పాటు ఖబ్రస్తాన్‌కు వెళ్ళారు. సమాధి పూర్తి అయినా తరువాత అక్కడ ఉన్నవారిలో ఒకరు ఆ సమాధి సౌందర్యం కోసం, గౌరవార్థం అట్టి సమాధిపై కొన్ని పూలను చల్లాలని చూశాడు. కాని హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అట్టి చర్యను అడ్డుకున్నారు. ఆపై ఇలా అన్నారు. (సుమారుగా ఇలాంటి పదాలనే పలికారు.)

" ఇది ధర్మబద్ధం కాదు. ఇలాంటి వాటి వలన దురాచారాల మార్గాలు తెరుచు కుంటాయి"

హజ్రత్ ఖలీఫ అవ్వల్ రజియల్లాహ్ అన్హు గారి పైన పేర్కొనబడిన ఫత్వాతో పాటుగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఫత్వాను కలిపి చూసినచో ఒక సంపూర్ణమైన ఫత్వా తయారు అవుతుంది. అందులో ఈ సమస్యకు చెందిన అన్ని కోణాలకు తగిన సమాధానం కనిపిస్తుంది. వాస్తవం కూడ ఇదే. ఏదేని సమాధిపై పూలు వేయడం వంటివి అమాయక చర్యగా మనకు కనిపించవచ్చును. తద్వారా బాహ్యముగా మృతున్ని గౌరవించామనే భ్రమ కూడ కల్గవచ్చును. కాని మానవుడు ఆలోచించి చూసినచో ఇందులో రెండు రకాల భయంకరమైన చెడులు జన్మించే పెద్ద అవకాశం గలదు.

(1) మొదటిది: ఇలా నెమ్మది నెమ్మదిగా విగ్రహారాధనకు మార్గం తెరుచు కుంటుంది. ముందు గౌరవార్థం అనే సంకల్పంతో ప్రారంభించినా కూడ చివరికి సమాధుల గౌరవం, ప్రాధాన్యతల పేరుతో సమాధుల పూజించు స్థితికి దిగ జారవచ్చును. నేటి కాలంలో లక్షలాది ముసల్మానులు సమాధులపై సజ్దాలు చేస్తూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. నిజానికి చూసినచో వీరు ఏ వ్యక్తి సమాధికి సజ్దాలు చేస్తున్నారో ఆ వ్యక్తి ఖచ్చితముగా తన జీవితంలో ఇలా సమాధికి సజ్దా చేసి ఉండడు. అలా చేసినచో ఫలితముగా బాగుండదనే విషయం కూడ ఆ వ్యక్తికి తెలిసి ఉంటుంది. మన ప్రియతమ నాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం గారు మత్తు పదార్థాల విషయంలో ఎంత చక్కటి వివేకవంతమైన ఆదేశాన్ని ఇచ్చారో చూడండి.

**మా అస్కర కసీరుహూ ఫఖలీలుహూ హరామున్**

అనగా ఏ పదార్థామును ఎక్కువ మోతాదులో తీసుకోవడం వలన మత్తు ఆవహిస్తుందో అట్టి పదార్థామును తక్కువ మోతాదులో తీసుకోవడం కూడ నిషేదం.

ఈ మహత్తరమైన ఆదేశంలో ఉన్న విజ్ఞత ఏమిటనగా, పదార్థాల ఉపయోగం ప్రారంభంలో తక్కువగా, చిన్నగానే ఉండవచ్చును. పైగా ఆ చర్యలన్నియు చాలా అమాయకముగానే కనిపిస్తుంటాయి. కాని వారి ధనము మరియు ఫలితము చాలా వినాశనకరంగా ఉంటుంది. పైగా మానవుడు చాలా బలహీన స్వభావాన్ని కల్గియున్నవాడు కావున ఒక విషయంలో నెమ్మది నెమ్మదిగా అడుగులు వేస్తూ అలాగే ముందుకు వెళ్తు ఉంటాడు. అందుకే ధర్మశాస్త్రము ఎంతో విజ్ఞతతో మొదట్లోనే అడ్డుకొని బాహ్యముగా అమాయకముగా కనిపించే చర్యను కూడ నివారించింది. తద్వారా ప్రజలు అన్ని రకాల మోసాల నుండి దూరముగా ఉండవచ్చును. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి సమయంలో ఇలా తెలిపారు.

" నా తరువాత నా సమాధిని మీరు సజ్దా ప్రాంతముగా చేసుకోకుండా జాగ్రత పడుడు." తమ అనుచరులు ఇలాంటి పనులు చేయరని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖచ్చితమైన నమ్మకం ఉన్నది. కాని హుజూర్ (స) తరువాత వచ్చే వారిని దృష్టియందుంచుకొని పై విధముగా ఆదేశించారు.

(2) ఇక రెండవ స్వాభావిక ఆంశంను చూసినచో ఒకవేళ మృతుడు దేవుని దయవలన పుణ్యాత్ముడు, స్వర్గస్తుడైనచో అతని సమాధిపై పూలు చల్లడం వంటివి ఎలాంటి ఫలితాలను ఇవ్వలేవు. ఎందుకనగా అతని ఆత్మ స్వర్గానికి చేరుకొని ఉంటుంది. స్వర్గములోని అసాధారణమైన అనుగ్రహాలనుండి అనుభూతి పొందుతూ ఉండవచ్చును. లేదా ఆ మార్గంలో ప్రయాణిస్తూ ఉండవచ్చును. అలాంటి వారి కోసం ఈ తాత్కాలిక పూలు ఎలాంటి ప్రయోజనాన్ని కల్గించగలవు?. ఆ ఆత్మకు ఈ పూలతో ఎలాంటి ఆనందం కల్గుతుండవచ్చును!. అలాంటి ఆత్మ స్వర్గపు పూల ముందు ఇలాంటి పూలను అవమానకరంగా భావించవచ్చును. ఇకపోతే మృతుడు ఒకవేళ నరకస్థుడు అయినచో అట్టి వ్యక్తి ఆత్మకు ఈ పూలు ఏ మాత్రం లాభాని చేకూర్చలేవు. నిజానికి అతని ఆత్మ (ఒకవేళ తెలిసినచో) నా బంధువులు, నా వారసులు నన్ను నవ్వులపాలు చేస్తున్నారని బాధపడవచ్చును. ఎందుకనగా నేను నరకపు అగ్నిలో దహించిపోతున్నాను. వారు నాపై పూలు చల్లుతున్నారు. కావున ఏ కోణంలో చూసిన కూడ సమాధులపై పూలు చల్లడం ఏ మాత్రం సమంజసం కాదు, అది ఒక దురాచారము అని తెలుస్తుంది. వీటి వలన ఎలాంటి లాభము చేకూరదు. పైగా అది ముమ్మాటికి నష్టాన్నే కల్గించును. ఎందుకనగా అట్టి చర్య ఒకవైపు మృతునికి బాధ కల్గుతుంది. మరోవైపు విగ్రహారాధనకు దారులు తెరుస్తుంది. ఈ కారణం చేతనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో మరియు ఇరువురి మధ్య కాలంలో ఏ విశ్వాసుడు కూడ ఇలాంటి ఆంశాలను లేవనెత్తలేదు.

నిస్సందేహముగా ఇస్లాం సమాధులను గౌరవించండి అని తెల్పుతుంది. పైగా సమాధులపై కూర్చోకూడదని, తొక్కకూడదని, సాధ్యమైనంత వరకు శుభ్రముగా మరియు అందముగా ఉంచుకోవాలని సూచిస్తుంది. కాని ఇవన్నియు కూడ గౌరవ ప్రదమైన హద్దుల వరకే. మృతునికి ఎలాంటి అవమానం, భంగం కలుగకుండ చూడడం మరియు వారి బంధువు మిత్రుల మనోభావాలు దెబ్బతినకుండా చూడడం కోసమే. అంతకు మించి మరేమియు లేదు. ఈ పరిదిని దాటి ముందుకు వెళ్ళినచో అది దురాచారము అనబడుతుంది. వాటి వలన మృతునికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. పైన పేర్కొన్నట్లుగా ఇది కేవలం మృతుని కుటుంబ సభ్యుల ఓదార్పు కోసమే. ఇలాంటి దురాచారాల ఫలితము ఎన్నడు లాభదాయకంగా ఉండదు. సమాధులను సందర్శంచడంలోని ఉద్దేశం కేవలం మృతునికి క్షమాపణ మరియు ఉన్నత స్థాయి లభించుటకు దుఆలు చేయుట అయి మాత్రమే ఉండాలి. మంచి ఉద్దేశ సఫలీకృతం కోసం తమ అల్లాహ్ ముందు చేతులుచాపి యాచించవలెను. మృతుని భార్య పిల్లల రక్షణ కోసం, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అల్లాహ్ సన్నిధిలో దుఆలు చేయాలిల. ఆపై తమ మరణాన్ని కూడ గుర్తుచేసుకొని తమకు కూడ మంచి జరగాలని సుదీర్ఘమైన దుఆలు చేసుకోవాలి.

కొన్నిసార్లు సమాధుల సందర్శన యొక్క ఉద్దేశం రాజకీయ ప్రయోజనమై కూడ ఉంటుంది. వివిధ జాతులకు చెందిన ప్రజలు తమ మతస్థాపకుల మరియు ప్రముఖ నాయకుల సమాధులను ఎంతో గొప్పగా నిర్మించుకుంటారు. తద్వారా ఇతర జాతులకు చెందిన ప్రజలు అక్కడికి చేరుకొని వారి గౌరవార్థం మరియు వారికి తమ అభివందనంను తెలియజేస్తూ పూలను చల్లుతుంటారు. ఆపై ఇలాంటి వాటి వలన ఇరు జాతుల మధ్య పరస్పర సంబంధాలు పటిష్టం చేసుకోవడానికి సహాయం చేకూరుతుందని భావిస్తుంటారు. కాని ఇక్కడ స్పష్టముగా తెలియు విషయమేమనగా, ఇలాంటి సందర్శనల ఉద్దేశం దుఆ కాదు. (సందర్శకులలో అధికులకు దుఆల పట్ల నమ్మకమే ఉండదు) వారు కేవలం జాతిపరమైన, రాజకీయ పరమైన లబ్ధి మరియు గుర్తింపు కోసమే ఇలాంటివి చేస్తుంటారు. ఇలాంటి పరిస్థితులలో ప్రపంచం సాంప్రదాయం ప్రకారం ఒక దేశ ప్రముఖ వ్యక్తులు ఇతర దేశాల పర్యటనకు వెళ్ళినప్పుడు ఆ దేశ జాతిపితా లేదా ప్రముఖ నాయకుడి సమాధి వద్దకు చేరుకొని పూల దుప్పటికి కప్పడం లేదా పూలను చల్లడం వంటివి చేస్తారు. ఇది ఒక రాజకీయ విధానం. అలాంటి వాటికి ఈ ధార్మిక పరమైన ఫత్వాకు ఎలాంటి సంబంధం ఉండదు. అల్లాహ్‌యే సర్వజ్ఞుడు.

**(అల్ ఫజల్ 28 ఆగష్టు 1958)**

**సమాప్తం.**

## సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి స్పెయిన్ పర్యటన. మార్చి ఏప్రిల్ 2013

**31 మార్చి 2013 ఆదివారం:**

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యాలయమునకు వచ్చారు. కార్యక్రమము ప్రకారం వివిధ కుటుంబీకులు మరియు వ్యక్తిగత భేటిల పరంపర ప్రారంభించడం జరిగింది.

ఈ రోజు స్పెయిన్ నుండి వచ్చిన వెలెన్సియా జమాఅత్‌కు చెందిన ఆరు కుటుంబాలకు చెందిన మరియు ఆరుగురు వ్యక్తులు వ్యక్తిగతముగా హుజూర్ అన్వర్ తో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు. ఇలా మొత్తంగా 34 మంది హుజూర్ తో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు. స్పెయిన్ నుండియే గాకుండా నార్వే నుండి వచ్చిన మరొక కుటుంబీకులు అదే విధముగా పోర్చుగాల్‌కు చెందిన ఒక మిత్రుడు కూడ హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యే భాగ్యాన్ని పొందారు.

హుజూర్ అన్వర్‌తో భేటి అయినా కుటుంబీకులందరు, వ్యక్తులు తమ ప్రియమైన ఖలీఫాతో ఫోటో దిగే భాగ్యాన్ని కూడ పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను, చిన్న పిల్లలకు ప్రేమతో చాక్లేట్స్‌ను పంచిపెట్టారు.

ఈ భేటి కార్యక్రమము మధ్యాహ్నం 2గంటల 20 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌కు చేరుకొని జోహర్‌తో పాటు అసర్ నమాజ్‌లను కలిపి చదివించారు. నమాజ్‌లను చదువించిన తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ గృహానికి వెళ్ళారు.

సాయంత్రం 6గంటల 15 నిమిషాలకు హుజూర్ అన్వర్ తమ గృహము నుండి బయటికి వచ్చారు. హుజూర్ అన్వర్ బస చేసిన గృహమునకు చుట్టు ప్రక్కల ప్రాంతాలను కాలినడకన సందర్శించారు. సుమార్ 7 గంటల ప్రాంతమున తిరిగి వచ్చారు.

లజ్నా ఇమాఇల్లాహ్ స్పెయిన్ జాతీయ కార్యవర్గంతో సమావేశం.

కార్యక్రమము ప్రకారం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 8 గంటలకు మస్జిద్ బైతుర్రహ్మాన్ కొరకు బయలుదేరినారు. 8 గంటల 10 నిమిషాలకు నేష్నల్ మజ్లిస్ ఆమిలాతో హుజూర్ అన్వర్ గారి సమావేశం ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్అయ్యహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ముందుగా దుఆ చేయించారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జనరల్ సెక్రటరి గారితో స్పెయిన్ యొక్క లజ్నా సభ్యుల సంఖ్యను, మజాలిస్‌లు, ప్రాంతాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా మల్లోర్కా ప్రాంతానికి చెందిన లజ్నా సభ్యులు ఏ ప్రాంత సభ్యురాల్లలో పరిగణించబడుతున్నారు? అని ప్రశ్నించారు.

అందుకు జనరల్ సెక్రటరి గారు స్పెయిన్‌లోని లజ్నా సభ్యుల మొత్తం సంఖ్య 127 అని, మెడ్రడ్, బార్సలోనా, పేదురాబాద్, వెలెన్సియా అనే నాలుగు పెద్ద పెద్ద ప్రాంతాలున్నాయాని తెలిపారు. ఇతర చిన్న ప్రాంతాల వారిని వారి మజాలిస్‌కు సమీపంలో ఉన్నటు వంటి మజ్లిస్‌లో కలిపినట్లుగా సమాధానం ఇచ్చారు.

నూతన అహ్మదియ్య సభ్యురాల్లను గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మార్గదర్శకాలు ఇస్తూ ఈ విధముగా తెలిపారు. వారి కోసం ఒక పాఠ్యాంశాన్ని సిద్ధం చేయండి. క్రమబద్ధముగా వారికి అట్టి పాఠ్యాంశాలను బోధించాలి. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. నూతన అహ్మదీయ్య సభ్యురాల్ల క్రమశిక్షణ కోసం తప్పకుండా చాలా కృషి చేయాలి. అప్పుడే వారికి ఇస్లాం యొక్క ప్రాథమిక బోధనల పట్ల అవగాహన కల్గుతుంది. వారికి నమాజ్ నేర్పించండి. ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయడం నేర్పించండి. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి రచనలను చదువుట వైపు వారిలో ఆసక్తిని పెంచండి. ప్రవక్తుత్వ పరంపరను గూర్చి స్పష్టత ఉండాలి. వారిని మీ ప్రచార కార్యక్రమాలలో కూడ పాల్గొనేటట్లు చూడండి. మీతో పాటు సేవా కార్యక్రామాలలో వారిని కూడ పాల్గొనేటట్లు చూడండి. అప్పుడే వారికి జమాఅత్ విధి విధానాలను గూర్చి తెలుస్తుంది. ఫలితముగా వారు తమ పురాతన అలవాట్లు, సాంప్రదాయాలను కూడ వదిలివేస్తారు. నూతన విషయాలు, నూతన విధానాలు అలవర్చుకోగలుగుతారు. తద్వారా జమాఅత్ యొక్క పటిష్టమైన మరియు చురుకైన సేవకురాల్లుగా మారుతారు.

అసిస్టెంట్ జనరల్ సెక్రటరిను ఉద్దేశించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు. ప్రతి నెల జమాఅత్ వార్తా విశేషాలను అందించే ప్రక్రియను యధావిధిగా కొనసాగించాలి. ఎక్కువ మంది మహిళల వరకు ఆయా లేటర్‌లు చేరుకునేలా చూడాలి.

జనసంఖ్యా కార్యదర్శి నుండి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మొత్తం మహిళ సభ్యురాల్ల సంఖ్యను అడిగితెలుసుకోగా, సెక్రటరి గారు మా మహిళలు మొత్తం 127 మంది ఉన్నామని, అందరితో పరస్పర సంప్రదింపులు ఉన్నాయని తెలిపారు.

శిక్షణా కార్యదర్శిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మహిళ శిక్షణ కోసం ఏమైనా పాఠ్యాంశ ప్రణాళికను సిద్ధం చేశారా? అని అడిగి తెలుసుకున్న తరువాత హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు. మహిళల అధ్యక్షురాలు క్రమం తప్పకుండా జాతీయ కార్యవర్గానికి చెందిన ప్రతి సభ్యురాలికి కూడ శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ కొనసాగించాలి.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " లజ్నా ఇమాఇల్లాహికి చెందిన ఎంత మంది సభ్యురాల్లు మహిళల శిక్షణా తరగతులలో పాల్గొంటున్నారు?" అని అడిగి తెలుసుకున్నారు. ఆపై హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా మార్గదర్శకం చేశారు. శిక్షణా తరగతులలో సంఖ్యను పెంచుకొనుటకు తప్పకుండా ప్రయత్నించాలి. ఇందు కోసం పదవిదారులు సున్నితత్వంతో నడుచుకోవాలి. మీటింగ్‌లకు, క్లాసులకు పిలిచే సమయంలో ఎలాంటి కఠినత్వంను చూపకూడదు. ప్రజల ఇళ్ళకు వెళ్ళి వారికి అర్థమయ్యేలా చెప్పాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు. తల్లులు వారి పిల్లల విద్యాబోధనలు మరియు శిక్షణ విషయంలో ఎలాంటి విధానాలను అనుసరిస్తున్నారు? వారు తమ పిల్లలకు ఖుర్ఆన్ కరీంను నేర్పిస్తున్నారా? వారు తమ పిల్లలకు ఎంటిఏ కార్యక్రమాలను చూపిస్తున్నారా? అని వారిని అడిగి తెలుసుకోవాలి. హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: పిల్లల విద్యాబోధనలకు మరియు క్రమశిక్షణకు ఇది చాలా అవసరం. ఇటువైపు ప్రత్యేక శ్రద్ధను చూపించాలి.

విద్యాకార్యదర్శిని ఉద్దేశించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు. విద్యాపాఠ్యంశంలో ప్రస్తుతం ఖుర్ఆన్ కరీం యొక్క ఏ అధ్యాయమును నిర్దేశించారు?. మరల హుజూర్ అన్వర్ ఇలా అడిగితెలుసుకున్నారు. ఈ నిర్దేశించిన పాఠ్యంశం ప్రతి మహిళ సభ్యురాలి వరకు చేరుతుందా?. ప్రతి సంవత్సరం ఈ పాఠ్యంశంకు సంబంధించి ఎన్ని సార్లు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది?. కార్యవర్గ సభ్యులలో ఎంతమంది ఈ పరీక్షలలో పాల్గొంటున్నారు?. మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు. జాతీయ స్థాయి కార్యవర్గ ప్రతి సభ్యురాలు ఈ పరీక్షలో పాల్గొనాలి. ఒకవేళ ఏ సభ్యురాలైన పాల్గొనలేక పోయినచో కేంద్రానికి సమాచారం ఇవ్వాలి. సాధ్యమైనంత వరకు ప్రతి సభ్యురాలు ఈ పరీక్షలో పాల్గొనుటకు ప్రయత్నించాలి.

ఆర్థిక కార్యదర్శిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అడిగారు. మహిళ సభ్యురాలందరు చందాను చెల్లిస్తున్నారా?. అందుకు కార్యదర్శిగారు 120 మంది సభ్యురాల్లు చందా చెల్లిస్తున్నారు అని సమాధానం ఇచ్చారు. ఇప్పటి వరకు చందా చెల్లించని వారికి చందాల ప్రాధాన్యతను గూర్చి తెల్పడం జరుగుతుంది.

ప్రచారకార్యదర్శిని ఉద్దేశించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు. మీ బైఅత్‌ల టార్గేట్ చాలా తక్కువగా ఉన్నది. తక్కువలో తక్కువగా జాతీయ స్థాయి కార్యవర్గ సభ్యుల సంఖ్యకు సమానమైన స్థాయిలోనైన మీ టార్గేట్ ఉండాలి. ఆపై ఆ టార్గేట్‌ను పూర్తి చేయడం కోసం ప్రయత్నించాలి.

శ్రమదాన కార్యదర్శికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధమైన సూచనలు ఇచ్చారు. మానవసేవా కార్యక్రమాల కోసం సేకరించిన చందాను ఆఫ్రీకా దేశాలకు పంపించవచ్చును. మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు. రోడ్లమీద యాచించేవారికి ఇచ్చే బదులు మనము జమాఅత్ పరంగా చందా వసూలు చేసి మంచి పనులు చేయుటకు ప్రయత్నించాలి.

చేతివృత్తి మరియు వ్యాపార కార్యదర్శికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధమైన సూచనలు ఇచ్చారు. చేతివృత్తి మరియు వ్యాపార శాఖను ఇంకా మెరుగు పర్చాలి. ప్రత్యేకించి ఆధాయ మార్గాలు లేని మహిళ సభ్యురాలు ఏదేని పనులు చేసుకొని ఆధాయాన్ని సమకూర్చుకోవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు. ఇజ్తెమా సమయాలల హాండ్‌క్రాఫ్ట్ వంటి ప్రదర్శన శాలలను నిర్వహించుటకు ప్రయత్నించాలి.

ఆరోగ్య కార్యదర్శిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా ప్రశ్నించారు. ప్రతి రోజు వ్యాయమం చేసే మహిళలు ఎంత మంది ఉన్నారు?. మరల ఈ శాఖను కూడ ఇంకా తీర్చిదిద్దాలని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సూచించారు.

ప్రచురణ కార్యదర్శిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా ప్రశ్నించారు. లజ్నా ఇమాఇల్లాహ్ వారు ప్రచురిస్తున్న మెగజిన్ " నుస్రత్ " ఎంత వ్యవధిలో ప్రచురించబడుతుంది?. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జుమా ప్రసంగాలలోని కొన్ని ముఖ్యమైన భాగాలను ఎంచుకొని ఆయా మెగజిన్‌లో ప్రచురించండి. అందుకు కార్యదర్శి గారు ఈ మెగజిన్ 3 నెలలకు ఒకసారి ప్రచురించబడుతుందని తెలిపారు.

బాలికల కార్యదర్శిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు స్పేయిన్‌లో మొత్తం ఎంతమంది బాలికలు (నాసిరాతు) ఉన్నారు? వారిలో ఎంతమంది ప్రతి రోజు ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తున్నారు? ఎంత మంది బాలికలు చందాలు చెల్లిస్తున్నారు? అని ప్రశ్నించారు. అందుకు కార్యదర్శి మొత్తం 18 మంది బాలికలు ఉన్నారని, వారు ప్రతిరోజు ఖుర్‌ఆన్ పారయణం చేస్తున్నారని, మరియు వార్షిక చందాగా 280 యూరోలను చెల్లిస్తున్నారని సమాధానం ఇచ్చారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బాలికలకు ప్రతిరోజు ఖుర్‌ఆన్ కరీంను పారాయణం చేయు అలవాటును నేర్పించ వలెనని తెలిపారు.

శిక్షణాశాఖ కార్యదర్శి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని ముఖపు పరదా యొక్క ప్రాధాన్యత ఎంత ఉన్నది? అని అడిగారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా సమాధానం ఇచ్చారు. ఖుర్‌ఆన్ కరీం బోధనల ప్రకారం శరీరాన్ని, తలవెంట్రుకలను కప్పిపుచ్చుకోవడం తప్పనిసరి. ముఖములోని ఒక ప్రత్యేక భాగం ముసుగులో గలదు. నుదిటిపై భాగం, గదమ భాగంలను కప్పి పుచ్చుకోవాలి. ఒకవేళ మేకప్ వేసుకున్నచో అట్టి మహిళలు మొత్తం ముఖమును కప్పిపుచ్చుకోవాలి.

నూతన అహ్మదీయ సభ్యురాల కార్యదర్శి గారు హుజూర్ అన్వర్‌ను అరబ్ ప్రజలకు ఏ విధముగా ప్రచారం చేయగలము? అని ప్రశ్నించారు.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు. అందుకోసం రెండు విషయాలను గుర్తుంచుకోండి. మొదటి అరబ్‌కు చెందిన నూతన అహ్మదీయులకు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వండి. రెండవది ఈ నూతన అహ్మదియ్య సభ్యురాలు పూర్తిగా శిక్షణ తీసుకున్న తరువాత వారు తమ తమ పరిధిలోని తమ బంధువు మిత్రులకు అహ్మదియ్యత్ యొక్క సందేశాన్ని చేరవేస్తారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు. క్రమం తప్పకుండా ఈ ఆంశాలపై సెమినార్‌ను ఏర్పాటు చేయాలి.

శిక్షణా కార్యదర్శి హుజూర్ అన్వర్‌ను కొంతమంది సభ్యురాల్లను జమాఅత్ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనమని ఎంత చెప్పిన వారు పాల్గొనడం లేదు. వారిని ఎలా పాల్గొనేలా చేయాలి?.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా సమాధానం ఇచ్చారు. మీరు క్రమం తప్పకుండా వారికి మీరు నిర్వహించే కార్యక్రమాలను గూర్చి సమాచారం ఇవ్వండి. వారికి పదే పదే నచ్చజెప్పండి. ఖుర్‌ఆన్ కరీం మనకు ఈ విధానమునే నేర్పించింది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: కార్యక్రమాలలో పాల్గొనని వారిలో సుమారు 50% మందికి పదవి దారులపై ఏదో ఒక అలక ఉంటుంది. కావున వారితో ఎల్లప్పుడు సున్నితముగా వ్యవహరించవలెను. పదవిదారులు కూడ సభ్యురాల్లతో సున్నితముగా వ్యవహరించ వలెను. వారిని జమాఅత్ వ్యవస్థతో అనుసంధానం చేయుటకు ప్రయత్నించవలెను.

ఆర్థికశాఖ కార్యదర్శి హుజూర్ అన్వర్‌ను ఇలా ప్రశ్నించారు. చందా చెల్లించని సభ్యురాల్లు ఎన్నికలలో ఓటు వేయవచ్చునా?

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు చందా ఆమ్ మహిళల కోసం తప్పనిసరి కాదు. కాని చందా వసియ్యత్ మరియు సభ్యత్వ చందా తప్పనిసరి. అందువలన ఇలాంటి మహిళల విషయంలో వారు ఓటు వేయవచ్చునా? లేదా? అని ప్రత్యేకముగా కేంద్రం నుండి అనుమతిని తీసుకోవాలి.

## సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ అనుబంధ కార్యాలయాలలో సేవాభ్యర్థుల నియామక ప్రకటన...

### ద్వితియ స్థాయి సేవాభ్యర్థులకై నిబంధనలు:-

(1) అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. (2) అభ్యర్థులు 12వ తరగతి 45% మార్కులతో ఉత్తుర్ణులై ఉండాలి. (3) అభ్యర్థులు ఉర్దూ మరియు ఆంగ్ల భాషలో నిమిషానికి 25 పదాల వేగంతో టైపింగ్ చేయగలగాలి. (4) ఈ ప్రకటన జరిగిన 2 నెలల వ్యవధిలో దారఖాస్తు చేసుకున్న అభ్యర్థులనే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. (5) వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారినే ఇంటర్వ్యూ చేయడం జరుగుతుంది. (6)వ్రాత పరీక్ష మరియు కంప్యూటర్ టెస్ట్ మరియు ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన తరువాత నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో మెడికల్ పరీక్షలు చేయబడును. కావున నూర్ ఆసుపత్రికి చెందిన మెడికల్ బోర్డు ఆరోగ్యవంతులని సిఫారిస్సు చేయబడిన వారికే సేవ అవకాశం లభించును. (7) ఎంపికైన అభ్యర్థులు స్వయముగా ఖాదియాన్‌లో నివాస సదుపాయాలు కల్పించుకోవాలి. ఆ తరువాత కూడ వారి నుండి వచ్చే ఎలాంటి నివాస యెగ్యమైన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవడం జరుగదు. (8) ఖాదియాన్‌కు వచ్చిపోయే ఖర్చులు కూడ అభ్యర్థులు స్వయముగా భరించవలెను. (9) క్రింద ద్వితియ స్థాయి సేవా అభ్యర్థులకు సంబంధించిన పరీక్ష నమూన గలదు. ఈ పరీక్షలోని ప్రతి భాగంలో తప్పకుండా ఉత్తీర్ణత సాధించవలెను. **1వ భాగం:** (1) ఖుర్‌ఆన్ కరీం పూర్తి పారాయణం మరియు మొదటి భాగం (పారా) అనువాదం వచ్చిఉండాలి. (2)చాలిస్ జవాహిర్ పారే (40 హదీస్‌లు), ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతాలు (అర్కానే ఇస్లాం) మరియు పూర్తి నమాజ్ అనువాదంతో వచ్చిఉండాలి. (30 మార్కులు) **2వ భాగం:** (1)కిస్తియే నూహ్, బర్కాతు ద్దుఆ మరియు ధార్మిక పరిజ్ఞానం (దీని మాఅలూమాత్) పట్ల అవగాహన ఉండాలి. (2) అహ్మదియ్య జమాఅత్ యొక్క సిద్ధాంతాలను గూర్చి వ్యాసాలు వచ్చి ఉండాలి. (3) దుర్రే షమీన్‌లోని (షానే ఇస్లాం) నజం కూడ కంఠస్థమై ఉండాలి. (20 మార్కులు) **3వ భాగం** : ఇంటర్మీడియట్‌కు అనుకూలమైన అంగ్ల భాష పరిజ్ఞానం ఉండాలి. (20 మార్కులు) **4వ భాగం:** 10వతరగతికి అనుకూలమైన గణిత అనుభవం కూడ వచ్చి ఉండాలి. (20 మార్కులు) **5వ భాగం:** జనర్నల్ నాలెడ్జ్ (10 మార్కులు). **(నోట్:వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూల తేదిలను తరువాత ప్రకటించడం జరుగుతుంది. )**

## సదర్ అంజుమన్ అహ్మదియ్య, అంజుమన్ తహ్‌రీకే జదీద్, అంజుమన్ వక్ఫే జదీద్ ఖాదియాన్ సంస్థల యందు తోటమాలి/ వంటమనిషి/ రొట్టెలు చేయువ్యక్తి/ వాచ్‌మెన్/ సెక్యూరుటి వంటి సేవా కల్పన ప్రకటన...

### 4వ స్థాయి సేవాఅభ్యర్థుల నిబంధనలు..

(1) అభ్యర్థుల వయస్సు 18 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండాలి. (2) అభ్యర్థలకు ఖచ్చితమైన విద్యా అర్హత ఏమి లేదు. కాని విద్యావంతులకు ప్రాధాన్యత నివ్వబడను.(3) జనన ధృవపత్రం తప్పకుండా జత చేయవలెను. (4)ఈ ప్రకటన తరువాత 2 మాసాలలోపు పంపబడిన అభ్యర్థనలనే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. (5) కేంద్ర సేవాభర్తిల కమిటి ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన వారే ఇట్టి సేవకు అర్హులు. (6) ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులై తరువాత నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో వైద్య పరీక్షలు జరుపబడును. అట్టి పరీక్షలలో ఆరోగ్యవంతులుగా సిఫారిస్సు చేయబడిన వ్యక్తులనే కమిటి ఎంపిక చేస్తుంది.(7) ఎంపిక తరువాత ఖాదియాన్‌లో నివాస ఏర్పాట్లను అభ్యర్థులే స్వయముగా ఏర్పర్చుకోవలెను. (8) ఖాదియాన్‌కు వచ్చిపోయే ప్రయాణ ఖర్చులను కూడ అభ్యర్థులే భరించవలెను. **(నోట్: ఇంటర్వ్యూల తేదిలను తరువాత ప్రకటించడం జరుగుతుంది. )**

**మిక్కిలి సమాచారం కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.**
**నజారత్ దీవాన్ సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ (143516)**
**ఫోన్ నెం॥ 09682627592, 09682587713.**
**ఆఫీస్ : 01872 - 501130**

(2వ పేజీ తరువాత)

మరల వారు రజి ఇలా పేర్కొన్నారు:

“నేను అర్థం చేసుకోలేని వ్యాకరణము గల ఏ విజ్ఞానము కూడ ఈ ప్రపంచంలో లేదు. వ్యాకరణము తెలియకుండానే నేను ఆయ విజ్ఞానపు పుస్తకాలను చదివాను. అల్లాహ్ తాలాయే నాకు వాటిని గూర్చి విజ్ఞానాన్ని అందించాడు. నిజానికి నేను ఆయా బోధనలను ఖుర్‌ఆన్‌కు అనుబంధమైనవిగానే చూస్తున్నాను. అందుకే నేను ఎల్లప్పుడు సరైన ఫలితముకు చేరుకుంటాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఏ ఒక్కసారి కూడ నాకు నా అభిప్రాయాన్ని మార్చుకోవలసిన అవసరమే రాలేదు. ” **(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 13, పుట 502)**

మరల వారు రజి ఇలా తెలిపారు:

“దేవుడు సర్వజ్ఞుడు అనే అతని విశిష్ట లక్షణం నా ద్వారా ఎంత వైభవముగా, ఎంత గొప్పగా బహిర్గతమైనదనగా అందుకు ఉదాహరణ నాకు ఖులఫాల పరంపరలో కాకుండా మరెక్కడ కూడ కనిపించదు. నన్ను నిన్నటి పిల్లవాడు అని అన్నారు, మూర్ఖుడు, అజ్ఞానుడు అని నిర్ధారించారు. కాని ఖిలాఫత్ బాధ్యతలు అప్పగించబడిన తరువాత అల్లాహ్ తాలా నాపై ఖుర్‌ఆన్ పరిజ్ఞానాన్ని ఎంత ఎక్కువగా అనుగ్రహించాడనగా, ఒక ప్రళయదినం వరకు ముస్లిం సమాజం నా పుస్తకాలను చదివి మరియు వాటి నుండి ప్రయోజనంను పొందడం తప్పనిసరిగా చేయబడింది. అల్లాహ్ తాలా నా ద్వారా పరిష్కారంను చూపించని ఇస్లామీయ ఏ సమస్య మిగిలి ఉందో చెప్పండి. ప్రవక్తృత్వ పరంపర, అవిశ్వాసపు సమస్య, ఖిలాఫత్ పరంపర, దైవవిధి అవగాహన, ఖుర్‌ఆన్‌లో అత్యంత ముఖ్యమైన అంశాల అన్వేషణ, ఇస్లామీయ ఆర్థిక వ్యవస్థ, ఇస్లామీయ రాజకీయ వ్యవస్థ, ఇస్లామీయ సామాజిక వ్యవస్థ వంటి వాటిపై 1300ల సంవత్సరాలుగా వివరణాత్మకమైన ఎలాంటి లఘూ వ్యాసమే లేకుండెను. అల్లాహ్ తాలా నాకు ఈ ధర్మసేవ భాగ్యమును కల్పించాడు. నా ద్వారనే అల్లాహ్ తాలా ఆయా అంశాలను గూర్చి ఖుర్‌ఆన్ సూక్తుల ఆంతర్యములను బహిర్గతం చేశాడు. వాటినే నేడు మిత్రువులు, శత్రువులు అందరు ఆధారాలుగా చూపుతున్నారు. ఎవరైన నన్ను లక్షల కొద్దిగా దూషించినను, నన్ను లక్షల కొద్దిగా చెడ్డవాడిగా పేర్కొన్నను ఒకవేళ అతడు ఇస్లామీయ బోధనలను ప్రపంచంలో వ్యాపింప జేయాలని చూసినచో అతనికి తప్పకుండా నా శిష్యరికంను తీసుకోవలసి ఉంటుంది. అతడు నా ఉపకారపు పరిధి నుండి ఎన్నడు కూడ బయటికి వెళ్ళలేడు. పైఘామీ వర్గీయులైనా, మిస్రీ వర్గీయులైనా, వారి సంతానమైనా, వారు ఎప్పుడు ధర్మమునకు సేవా చేయాలని సంకల్పించుకున్నా అప్పుడు తప్పకుండా వారు నా పుస్తకాలను చదవ వలసి వస్తుంది. వాటి నుండి ప్రయోజనాన్ని పొందవలసి వస్తుంది. నిజానికి నేను ఎలాంటి గర్వము లేకుండా తెలుపునట్టి అంశమేమనగా, ఈ విషయంలో మిగిలిన ఖలీఫా కంటే ఎక్కువ పరిజ్ఞానము నా ద్వారానే సమకూరింది, ఇంకా సమకూరుతుంది. కావున వీరు నన్ను ఏమైన అనుకోనివ్వండి. ఎన్నైనా తిట్లు తిట్టనీయండి, వారికి ఖుర్‌ఆన్ పరిజ్ఞానము కావలసి యున్నచో అది నా ద్వారనే సమకూరుతుంది. ప్రపంచం వారిని తప్పకుండా “ ఓ మూర్ఖులారా! మీ మేదడులలో నిండిఉన్నదంతయు మీరు అతని నుండే సమకూర్చుకున్నారు. అయినా కూడ మరల మీరు ఏ ముఖముతో అతనిని వ్యతిరేకిస్తున్నావు?” అని నిలదీస్తుంది.

**(ఖిలాఫతే రాషిదా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 587)**

సయ్యిదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి అన్హు ద్వారా ప్రపంచం మొత్తంలో ఇస్లాం యొక్క ప్రచారం చేయబడింది. జమాఅత్ ప్రపంచం మొత్తం వ్యాపించి ఉన్నది. 1944లో అనగా హుజూర్ (రజి) గారి ఖిలాఫత్ కాలం ఇంకా 20 సంవత్సరాలు మిగిలి ఉన్న కాలంలోనే అహ్మదియ్యత్ ఎంత విస్తరించింది అనే అంశాన్ని ఒక్కసారి పరిశీలించండి. హుజూర్ (రజి ) ఇలా తెలిపారు.

“నేను ప్రపంచపు నలువైపులా ఇస్లాం అహ్మదియ్యత్‌ను విస్తరింప జేయుటకు మిషన్ హౌజ్‌లను ఏర్పాటు చేశాను. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన సమయానికి కేవలం భారతదేశ ఉపఖండము మరియు అఫ్గానిస్తాన్‌లో మాత్రమే జమాఅత్ విస్తరించి ఉన్నది. మిగిలిన ఏ దేశంలో కూడ మిషన్ హౌజ్‌లను ఏర్పాటు చేయలేదు. కాని అల్లాహ్ తాలా భవిష్యవాణిలో “ అతని కీర్తి భూమండలపు అంచుల వరకు చేరుకొనును ” అని పేర్కొన్నట్లుగా నేను అనేక దేశాలలో అహ్మదియ్య మిషన్ హౌజ్‌లను స్థాపించు భాగ్యమును అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించాడు. కావున నేను నా ఖిలాఫత్ ప్రారంభ కాలంలోనే ఇంగ్లాండ్, సెలోవన్, మార్షస్‌లలో అహ్మదియ్య మిషన్‌లను స్థాపించాను. ఆ తరువాత ఈ పరంపరం ముందుకు కొనసాగుతూ వచ్చింది. ఆ క్రమంలోనే ఈరాన్, రష్యా, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, ఫలస్తీన్, లీగోస్, నైజీరియా, గోల్డ్‌కోస్ట్, సేరాలేవన్, పశ్చిమ ఆఫ్రీకా, యూరప్ మరియు ఇంగ్లాండ్‌కు చెందిన దేశాలైన స్పేయిన్, ఇటలీ, జీకోస్లోకియా, హెంగ్రి, పోలాండ్, యూగోస్లేవియా, అల్బానియా, జర్మని, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని అర్జెంటీనా, చైనా, జాపాన్, మలాయ, స్ట్రేయిట్ సెటల్ మెంటస్, స్మాట్రా, జావా, సురాబాయా, కాష్ఘర్ వంటి దేశాలలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మిషన్ హౌజ్‌లను స్థాపించాము. ఆయా మిషన్ హౌజ్‌లకు చెందిన కొంత మంది ముబల్లిఘ్‌లు ప్రస్తుతం శత్రువుల చేతిలో బంధీలుగా ఉన్నారు. మరికొందరు తమ విధులను నిర్వహిస్తున్నారు. మరికొందరు యుద్ధం వలన (అనగా రెండవ ప్రపంచ యుద్ధం ) కారణంగా తాత్కాలికముగా విధుల నుండి వైదొలిగించబడ్డారు. మొత్తానికి నేడు ప్రపంచంలో అహ్మదియ్య జమాఅత్ తెలియని ఏ జాతి కూడ లేదు. అహ్మదియ్యత్ పెరుగుతున్న ఒక వరదఅని, అది వారి దేశాల వైపు ప్రవహిస్తు వస్తుందని భావించని ఏ జాతి కూడ ఈ ప్రపంచంలో లేదు. ప్రభుత్వాలు దాని ప్రభావాన్ని తెలుసుకోగల్గుతున్నాయి. కొన్ని ప్రభుత్వాలు అటి ప్రవాహాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రష్యాకు మన ముబల్లిఘ్ గారు వెళ్ళినప్పుడు వారిని చాలా కఠినముగా చిత్రహింసలకు గురి చేశారు. వారిని కొట్టారు, బాధించారు. చాలా కాలం పాటు ఖైదీగా బంధించారు. కాని ఈ జమాఅత్‌ను వ్యాపింపజేస్తానని, నా ద్వారా ఈ జమాఅత్‌ను ప్రపంచపు అంచుల వరకు కీర్తింపజేస్తానని అల్లాహ్ తాలా వాగ్దానం చేశాడు కావున, అతడు తన దయానుగ్రహాలతో ఈ దేశాలన్నింటి వరకు అహ్మదియ్యత్‌ను చేరవేసినాడు. నిజం చెప్పాలంటే కొన్ని దేశాలలో పెద్ద పెద్ద జమాఅత్‌లను స్థాపింపజేశాడు. ”

**(దావ ముస్లేహ్ మౌవూద్ కే ముతఅల్లిఖ్ పుర్ షౌకత్ ఏలాన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 155)**

ఒక అహ్మదియ్య డాక్టర్ లతీఫ్ అహ్మద్ గారు ఈ విధముగా తెలిపారు.

“ ఒకసారి ఒక కార్మిక నాయకుడు నా వద్దకు వచ్చాడు. అతడు ప్రపంచం మొత్తం పర్యటించి వచ్చాడు. తన పర్యటనను గూర్చి నాకు ఈ విధముగా చెప్పాడు. నేను అమెరికాకు వెళ్ళాను, అధ్యక్షుడైన నెక్సన్‌ను కలిసాను, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనికి వెళ్ళాను, అక్కడి అధ్యక్షులను కలిసాను. చూఎన్‌లాయిని కూడ చూశాను. వారందరిలో మవుజే తింగ్‌కు అసాధారణమైన తెలివి తేటలు ఉన్నాయి. ఈ మాట చెప్పిన తరువాత అనుకోకుండా కొంత సమయం మౌనంగా ఉండిపోయాడు. అతని చూపులు టిక్‌టిక్ అంటూ ఒకవైపు చూస్తున్నాయి. నేను అతని కన్నుల వైపు చూశాను. అతని చూపులు అద్దంలో ఉన్నటు వంటి హ్జ్రత్ ఖలీఫతుల్‌మసీహుస్సాని రజి గారి ఫోటోపై ఉన్నాయి. అతడు మొదటి సారి మా ఇంటికి వచ్చినప్పుడు బహుశా ఆ ఫోటోను చూసి ఉండకపోవచ్చును. నేను అతని నిశబ్దాన్ని దూరం చేయడం కోసం ఏమైంది? అని అడిగాను. అందుకు ఇలా సమాధానం ఇచ్చాడు. మవుజే తంగ్ నిజానికి ఒక గొప్ప వ్యక్తి మాత్రమే. కాని హ్జ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ ను నేను నా జీవితంలో ఒక్కసారి మాత్రమే కలిసాను. ఆ భేటిని నేను నా జీవితాంతం మర్చిపోలేను. అంత మేధస్సుగల మానవుడు ఈ భూమండలంలో ఎక్కడ దొరకడు. చాలా విచారకరం! అంత గొప్ప స్వభావం గల మహోన్నతుడు మన నుండి చాలా త్వరగా వెళ్ళిపోయాడు. ”

**(సవానే ఫజలే ఉమర్, సంపుటి 5, పుట 551)**

సయ్యిదినా హ్జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెలిపారు:

“ నిజానికి నేను చనిపోతాను. కాని నా పేరు ఎన్నడు చెరిగిపోదు. ఇది ఆకాశంపై తీసుకోబడిన దేవుని నిర్ణయం. అతడు నా పేరును, నా సేవను ఈ ప్రపంచంలో స్థిరముగా ఉండునట్లు చేయును.”

**(ఇఖ్తతామి ఖితాబ్, జల్సా సాలాన 1961)**

ఈ ధర్మ త్యాగిపై అల్లాహ్ కరుణను కురిపించుగాకా!.

వ ఆఖీరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

**(మన్సూర్ అహ్మద్ మస్రూర్)**

---

**( 19వ పేజి తరువాత చదువుము)**

అదే విధముగా మనం ఫైర్ ముబాయాన్ వ్యక్తులకు కూడ అల్లాహ్ తాలా హ్జ్రత్ ఫజ్లే ఉమర్ః రజి ద్వారా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణి పూర్తి గావించబడింది. వారి సత్యనిదర్శనం కోసం ఒక గొప్ప సంకేతం బహిర్గతమైనది. అందువలన మీరు కూడ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారిని సత్యవంతులని భావిస్తారు కావున ఈ సంకేతపు సత్యతను విశ్వసించండి, ఆపై ప్రపంచానికి కూడ తెలియజేయండి అని చెబుతాము. చూడండి! ఏ విధముగానైతే అల్లాహ్ తాలా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతు వస్సలాం గారి అత్యంత గొప్పదైన భవిష్యవాణిని తన మహత్యం ద్వారా పూర్తి చేసి వారి సత్యతకు ఒక ఆధారాన్ని ఇచ్చాడు. అతని ముందే ప్రతి దైవభక్తుని, దైవనిష్టాపరుని, పరిశీలనత్మకులైన వారి మెడలు సాష్టాంగ పడుతుంటాయి. కాని ఒకవేళ మీరు మొండితనంతో, ఈర్ష్యతో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ప్రకాశించు సంకేతాలను వ్యతిరేకించినచో మీరు దేవుని దృష్టిలో “ఏ విధముగానైతే అహ్మదీయేతరులు ఆః హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి పూర్తి అయినా కూడ హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను వ్యతిరేకిస్తూ దేవుని సన్నిధిలో సమాధానం చెప్పవలసి ఉంటుందో, అదే విధముగా మీరు కూడ దేవుని దృష్టిలో సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆః హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యనిదర్శనంనకు ఒక వైభవోపంతమైన సాక్ష్యం.

**(అల్ ఫజల్ 20, ఫిబ్రవరి 1944)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 15-22 - FEB - 2024 Issue No - 07-08

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.**

**ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును.**
**ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు.**

فرزند دلبند گرامی ارجمند مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ. مَظْهَرُ الْحَقِّ وَ الْعَلَاءِ- كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَآءِ

**భవిష్యవాణి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహ్.**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఫిబ్రవరి 20, 1886 నాడు ఒక కర పత్రమును ప్రచురింపజేసిరి. అందులో "ముస్లిహ్ మౌవూద్" ను గూర్చి ఒక వైభవోపేతమైన భవిష్యవాణిని ఇట్లు ప్రస్తావించిరి.

" సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ (جَلَّ شَانُهٗ وَعَزَّ اِسْمُهٗ) తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను. నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూచు వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. ముద్దుల కుమారుడు, గౌరవించబడు కుమారుడు. مَظْهَرُ الْاَوَّلِ وَالْاٰخِرِ. مَظْهَرُ الْحَقِّ وَ الْعَلَاءِ- كَاَنَّ اللّٰهَ نَزَلَ مِنَ السَّمَآءِ అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వర త్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. అప్పుడు అతని ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును. (وَكَانَ اَمْرًا مَّقْضِيًّا)

**(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 100. ప్రకటన 20 ఫిబ్రవరి 1886 )**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz